PRGI Reg No -"APTEL/26/A1193

నేటి
# శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి.....
శుభోదయ
ప్రతిక్షణం... ప్రజల కోసం...
www.netishubhodaya.com
96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి 01, సంచిక 101, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, సోమవారం - 01 - జూన్ - 2026 , వెల రూ.5/-

## ఇండియా ఒక 'పవర్ ఫుల్' కంట్రీ

● ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భారత్ ఒక కీలక శక్తి అని కొనియాడిన అమెరికా




● సింగపూర్‌లోని షాంగ్రి-లా సదస్సులో యూఎస్ రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ వ్యాఖ్యలు

● భారత్ తన సైన్యాన్ని వేగంగా ఆధునికీకరిస్తోందని ప్రశంస

● మిత్రదేశాలు రక్షణ వ్యయాన్ని పెంచాలని అమెరికా పిలుపు

ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భారత్ ఒక 'శక్తివంతమైన దేశం' అని, ప్రాంతీయ బలాల సమతుల్యతకు కీలకమైన శక్తిగా నిలుస్తోందని అమెరికా రక్షణ శాఖ మంత్రి మిగతా 2లో

## రాజస్థాన్‌లో ఇసుక తుపాను బీభత్సం..



● రాజస్థాన్ రాష్ట్రంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది.

● శనివారం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఇసుక తుపాను తీవ్ర బీభత్సం సృష్టించింది.

రాజస్థాన్ రాష్ట్రంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. శనివారం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఇసుక తుపాను తీవ్ర బీభత్సం సృష్టించింది. థార్ ఎడారి నుంచి వీచిన బలమైన గాలుల కారణంగా ఆకాశమంతా ఇసుక రేణువులు కమ్ముకొని, మిగతా 2లో

సమసిపోయిన వివాదాన్ని మళ్లీ రెచ్చగొడితే వారికే నష్టం..

### సీఎం రేవంత్ రెడ్డి ఆలోచించుకోవాలి




❄ కూటమిని విడగొట్టేందుకే నీచ రాజకీయాలు..

❄ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెనుక రాజకీయ కుట్ర.. తెలంగాణ నేతల హెచ్చరికలకు భయపడేది లేదు: బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్

❄ ఏపీ ప్రగతిని చూసి ఓర్వలేకే కంటగింపు.. భీమవరం మీడియా సమావేశంలో తెలంగాణ పరిణామాలపై స్పందించిన బీజేపీ అధ్యక్షులు మాధవ్

భీమవరం : జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పైన తెలంగాణలో జరుగుతున్న ఆందోళనల వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందని, పొరుగు రాష్ట్రానికి చెందిన కొందరు చేస్తున్న హెచ్చరికలకు ఇక్కడ ఎవరూ భయపడే ప్రసక్తే లేదని బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ స్పష్టం చేశారు. మిగతా 2లో

★ హైబ్రిడ్ విధానంలో నిర్వహించిన మహానాడు విజయంపై టీడీపీ జనరల్ సెక్రటరీలు, జోనల్ ఇన్‌చార్జ్‌లు, ముఖ్య నేతలతో ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

★ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి నిర్వహించిన ఈ సమావేశంలో మహానాడు కార్యక్రమం నిర్వహణ, పార్టీ భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.

★ తొలిసారిగా హైబ్రిడ్ విధానంలో నిర్వహించిన మహానాడు ఘనవిజయం సాధించిందని పేర్కొన్నారు.

★ మహానాడును సమర్థవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించిన పార్టీ నేతలు, కార్యకర్తలు, నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు.

★ 'తెలంగాణ టీడీపీ సీనియర్ నేత బక్కని నర్సింహులు చేసిన కొన్ని వ్యాఖ్యలు సరికావు. ఎంతో చరిత్ర, నేపథ్యం ఉన్న ప్రాంతాల గురించి మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి.

### వాళ్ల వల్లే కాలేదు..
## వీళ్లతో అవుతుందా?

**మహానాడు విజయవంతం..**

**నేతలు, కార్యకర్తలకు సీఎం చంద్రబాబు అభినందనలు**

**పార్టీ నేతలతో సీఎం చంద్రబాబు నాయుడు భేటీ**

**ఆ దిశగా కఠిన చర్యలు తీసుకోవాలి**



హైబ్రిడ్ విధానంలో నిర్వహించిన మహానాడు విజయంపై టీడీపీ జనరల్ సెక్రటరీలు, జోనల్ ఇన్‌చార్జ్‌లు, ముఖ్య నేతలతో ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి నిర్వహించిన ఈ సమావేశంలో మహానాడు కార్యక్రమం మిగతా 2లో

### మే 31 నుంచి ధవళేశ్వరం
## కాలువలకు నీటి విడుదల

ఖరీఫ్ సాగునీటి సరఫరాపై కీలక నిర్ణయాలు: మంత్రి కందుల దుర్గేష్!
మే 31 నుంచి ధవళేశ్వరం బ్యారేజీ నుంచి
కాలువలకు నీరు విడుదల చేయాలని నిర్ణయం
సాగునీటికి రైతులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకుంటామన్న దుర్గేష్
నాట్లు వేసుకునేందుకు రైతులు సిద్ధం కావాలని సూచన



సోము

తూర్పుగోదావరి జిల్లా: నీటిపారుదల సలహా మండలి సమావేశంలో ఖరీఫ్ సీజన్‌కు సాగునీటి సరఫరాపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మంత్రి కందుల దుర్గేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బలరామకృష్ణ, ఎమ్మెల్సీ వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.సమావేశంలో ఖరీఫ్ సీజన్‌కు సాగునీరు అందించేందుకు కాలువలు తెరిచే తేదీలు, నీటి పంపిణీ ప్రణాళికపై విస్తృతంగా చర్చించారు. మే 31వ తేదీ నుంచి ధవళేశ్వరం బ్యారేజీ నుంచి మిగతా 2లో

మోదీ 'విశ్వగురు' అంటుంటారు కానీ ఒక్క పరీక్షను సరిగ్గా నిర్వహించడం లేదు



⌘ సీయూఈటీ యూజీ 2026 పరీక్షలో సాంకేతిక లోపం

⌘ పలు కేంద్రాల్లో రెండో షిఫ్ట్ పరీక్ష ఆలస్యంగా ప్రారంభం

⌘ సమస్యను పరిష్కరించామని, అదనపు సమయం ఇస్తామని ఎన్టీఏ ప్రకటన

⌘ విద్యా వ్యవస్థను నాశనం చేస్తున్నారంటూ కేంద్రంపై రాహుల్ గాంధీ ఆగ్రహం

దేశవ్యాప్తంగా పలు కేంద్రాల్లో ఇవాళ కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్ మిగతా 2లో

### 'కాంగ్రెస్‌తో చంద్రబాబు
## హాట్ రాజకీయాలు చేస్తున్నారు'

**చంద్రబాబు వైఖరిని బీజేపీ బాగా అబ్జర్వ్ చేస్తుంది.**

● మోసపూరిత రాజకీయాలు చేయడంలో చంద్రబాబు నెంబర్ వన్ అని విమర్శించారు వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు.

● బహిరంగంగా బీజేపీతో ఉంటూ తెరచాటున కాంగ్రెస్‌తో ఉంటున్నారని అంబటి విమర్శించారు



మోసపూరిత రాజకీయాలు చేయడంలో చంద్రబాబు నెంబర్ వన్ అని విమర్శించారు వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు. మిగతా 2లో

### ఆర్టీసీని ప్రైవేటీకరించే
## ఆలోచన ప్రభుత్వానికి లేదు

**ఏపీఎస్ఆర్టీసీని ప్రైవేటీకరించబోతున్నారంటూ ప్రచారం**

● నిరసనలకు దిగిన ఎంప్లాయిస్ యూనియన్

● ఆర్టీసీని ప్రైవేటీకరించే ఆలోచన ప్రభుత్వానికి లేదన్న రాంప్రసాద్ రెడ్డి

● ఆంధ్రప్రదేశ్‌లో ఏపీఎస్ఆర్టీసీ ప్రైవేటీకరణ కాబోతోందంటూ గత కొద్దిరోజులుగా ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే.



ఆంధ్రప్రదేశ్‌లో ఏపీఎస్ఆర్టీసీ ప్రైవేటీకరణ కాబోతోందంటూ గత కొద్దిరోజులుగా ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. మిగతా 2లో

### స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్రలో మంత్రి సంధ్యారాణి ప్రత్యేక కార్యక్రమాలు




❖ స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి సాలూరు మెంటాడ వీధిలోని 1, 2 వార్డుల్లో కాలువలు, వీధుల పరిశుభ్రత కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

❖ ప్రజలతో మమేకమవుతూ వీధుల్లో అరుగులపై కూర్చొని మహిళలతో కలిసి కాఫీ తాగారు.

స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి సాలూరు మెంటాడ వీధిలోని 1, 2 వార్డుల్లో కాలువలు, వీధుల పరిశుభ్రత కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రజలతో మమేకమవుతూ వీధుల్లో అరుగులపై కూర్చొని మహిళలతో మిగతా 2లో

➤ ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నెల్లూరు జిల్లా నాయుడుపేటలోని జిందాల్ 'వేస్ట్ టు ఎనర్జీ' (చెత్త నుంచి విద్యుత్ తయారుచేసే) ప్లాంట్‌ను సందర్శించారు.

➤ ప్లాంట్ నిర్వహణ, విద్యుత్ ఉత్పత్తి ప్రక్రియను ఆయన నిశితంగా పరిశీలించారు

➤ ప్లాంట్ ప్రతినిధులతో మాట్లాడిన పవన్ కల్యాణ్.. చెత్త నుంచి విద్యుత్‌ను ఉత్పత్తి చేయడానికి అవుతున్న వ్యయం, ప్లాంట్ రోజువారీ నిర్వహణ వివరాలను అడిగి తెలుసుకున్నారు.

➤ ప్రస్తుతం ఇక్కడ ఉత్పత్తి అవుతున్న విద్యుత్ ఎంత? అలాగే యూనిట్ విక్రయ ఛార్జీల వివరాలు ఏంటి? అనే అంశాలను ప్లాంట్ ప్రతినిధులు ఉపముఖ్యమంత్రికి వివరంగా వివరించారు.

➤ ఈ పర్యటనలో కాకినాడలో నిర్మిస్తున్న జిందాల్ ప్లాంట్ ఆలస్యంపై పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా ప్రస్తావించారు.

### జిందాల్ 'వేస్ట్ టు ఎనర్జీ' ప్లాంట్‌ను
## సందర్శించిన పవన్ కల్యాణ్

**నాయుడుపేటలోని జిందాల్ ప్లాంట్‌లో చెత్త నుంచి విద్యుత్ తయారీ**

**ఉత్పత్తి, వ్యయం తదితర వివరాలను తెలుసుకున్న పవన్ కల్యాణ్**

**కాకినాడ జిందాల్ ప్లాంట్ పై ఆరా తీసిన డిప్యూటీ సీఎం**



ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నెల్లూరు జిల్లా నాయుడుపేటలోని జిందాల్ 'వేస్ట్ టు ఎనర్జీ' (చెత్త నుంచి విద్యుత్ తయారుచేసే) ప్లాంట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ప్లాంట్ నిర్వహణ, విద్యుత్ ఉత్పత్తి ప్రక్రియను ఆయన నిశితంగా పరిశీలించారు. ప్లాంట్ ప్రతినిధులతో మాట్లాడిన పవన్ కల్యాణ్.. చెత్త నుంచి విద్యుత్‌ను ఉత్పత్తి చేయడానికి అవుతున్న వ్యయం, ప్లాంట్ రోజువారీ నిర్వహణ వివరాలను మిగతా 2లో

### "అందుకే చంద్రబాబు పాత కథనే మళ్లీ తెరమీదకు తెచ్చారు"



▶▶ చంద్రబాబు నాయుడు ఈ రెండేళ్లలో ఏపీని అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి చెప్పారు.

▶▶ సంపద సృష్టించి దాన్ని పేద ప్రజలకు పంచుతానన్న మాట గాలిమాటగా మిగిలిపోయిందని విమర్శించారు.

చంద్రబాబు నాయుడు ఈ రెండేళ్లలో ఏపీని అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి చెప్పారు. సంపద సృష్టించి మిగతా 2లో

## ఇండియా ఒక 'పవర్ ఫుల్' కంట్రీ

పీట్ హెగ్సెత్ ప్రశంసించారు. సింగపూర్‌లో శనివారం జరిగిన 'షాంగ్రి-లా డైలాగ్' సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ఆసియాలోనే అతిపెద్ద రక్షణ, భద్రతా వేదిక అయిన ఈ సదస్సులో హెగ్సెత్ మాట్లాడుతూ, భారత్ తన సైన్యాన్ని వేగంగా ఆధునికీకరించుకుంటోందని అన్నారు. "ఉన్నత స్థాయి సైనిక కార్యకలాపాలను నిర్వహించేందుకు భారత్ భారీ పారిశ్రామిక, లాజిస్టిక్స్ సామర్థ్యాలను నిర్మించుకుంటోంది. దక్షిణాసియాలో, ప్రాంతీయ సమతుల్యతను కాపాడటంలో భారత్ ఒక కీలక శక్తి. శక్తివంతమైన భారత్ తన సొంత ప్రయోజనాల కోసం పనిచేయడంతో పాటు, ఈ ప్రాంతంలో బలాల సమతుల్యతను కాపాడాలనే మా ఉమ్మడి లక్ష్యాన్ని ముందుకు తీసుకెళుతోంది" అని ఆయన స్పష్టం చేశారు.అమెరికా-భారత్ మధ్య పెరుగుతున్న రక్షణ సహకారాన్ని, ముఖ్యంగా సైనిక సామర్థ్యాలను పెంచేందుకు ఉద్దేశించిన సంయుక్త కార్యక్రమాలను ఆయన కొనియాడారు. ఈ ప్రాంతంలో చైనా సైనిక విస్తరణపై ఆందోళన వ్యక్తం చేసిన హెగ్సెత్, మిత్రదేశాలు భద్రతా బాధ్యతల్లో మరింత పాలుపంచుకోవాలని, రక్షణ వ్యయాన్ని పెంచుకోవాలని పిలుపునిచ్చారు. కొన్ని దేశాలు తమ జీడీపీలో 3.5 శాతం రక్షణకు కేటాయించాలని ఆయన సూచించారు.ఇరాన్ వంటి ఇతర అంతర్జాతీయ అంశాలపై దృష్టి సారించినప్పటికీ, ఇండో-పసిఫిక్ ప్రాంతంపై అమెరికాకు ఉన్న ప్రాధాన్యం తగ్గలేదని ఆయన స్పష్టం చేశారు. 2025లో భారత్-అమెరికా దేశాల మధ్య కుదిరిన పదేళ్ల రక్షణ ఒప్పందం పునాదిగా ఈ సహకారం మరింత బలపడుతోందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## రాజస్థాన్‌లో ఇసుక తుపాను బీభత్సం..

పగటిపూటే ఒక్కసారిగా చీకట్లు ముసురుకోవడంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. ముఖ్యంగా పశ్చిమ రాజస్థాన్‌లోని చురు, బీకనీర్, హనుమాన్‌గఢ్, గంగానగర్ జిల్లాలపై ఈ తుపాను ప్రభావం తీవ్రంగా చూపింది. చురూ పరిసర ప్రాంతాల్లో గంటకు 60 నుంచి 70 కిలోమీటర్ల వేగంతో భీకరమైన ఈదురు గాలులు వీచాయి. భారీ ఎత్తున లేచిన ఇసుక మేఘాలు యావత్ ప్రాంతాన్నీ చుట్టేసిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.తీవ్రమైన ఇసుక తుపాను ముగిసిన వెంటనే వాతావరణం చల్లబడింది. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఎండ వేడిమితో అల్లాడుతున్న ప్రజలకు ఈ వర్షం తాత్కాలిక ఉపశమనం కలిగించినప్పటికీ, అంతకుముందు సంభవించిన ఇసుక తుపాను సృష్టించిన బీభత్సం వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది. అంతకుముందు శుక్రవారం కూడా రాజధాని జైపూర్‌లో ఇలాంటి భీకర వాతావరణమే కనిపించింది. నిన్న ధోల్‌పూర్ జిల్లాలో అత్యధికంగా 5.8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. రాష్ట్రంలో మారుతున్న ఈ వాతావరణ పరిస్థితులను భారత వాతావరణ శాఖ నిరంతరం పర్యవేక్షిస్తోంది. జైపూర్‌లోని వాతావరణ కేంద్రం తెలిపిన వివరాల ప్రకారం.. రాజస్థాన్‌లో ఈ తరహా ఇసుక తుఫానులు, ఈదురు గాలులతో కూడిన వాతావరణం మరో నాలుగైదు రోజుల పాటు కొనసాగే అవకాశం ఉంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## సమసిపోయిన వివాదాన్ని మళ్లీ రెచ్చగొడితే వారికే నష్టం.. సీఎం రేవంత్ రెడ్డి ఆలోచించుకోవాలి

పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం విచ్చేసిన ఆయన శనివారం స్థానిక మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా తెలంగాణలో పవన్ కళ్యాణ్‌ను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న తాజా రాజకీయ పరిణామాలపై విలేకరులు ఆయన దృష్టికి తీసుకురావడంతో దానిపై ఆయన స్పందించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. భారతదేశంలో, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో చీణూ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అద్భుతమైన అభివృద్ధి జరుగుతోందని, ఈ ప్రగతిని చూసి ఓర్వలేకే కొందరు కుట్రదారులు కంటగింపుతో వ్యవహరిస్తున్నారని మాధవ్ మండిపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల నేతృత్వంలోని కూటమికి నష్టం కలిగించాలనే పక్కా ప్రణాళికతోనే ఈ నీచ రాజకీయాలకు తెరలేపారని ధ్వజమెత్తారు. ఎలాగైనా సరే ఏపీలో అత్యంత పటిష్టంగా ఉన్న కూటమిని విడగొట్టాలనే దురాలోచనతోనే తెలంగాణ వేదికగా ఈ కుట్రలను ప్రోత్సహిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య దేశంలో ఎవరైనా, ఎక్కడికైనా స్వేచ్ఛగా తిరగొచ్చని.. అలాంటప్పుడు పర్యటనలను అడ్డుకుంటామంటూ హెచ్చరికలు చేయడం తగదన్నారు. ?ఒక రాష్ట్రానికి ఉప ముఖ్యమంత్రిగా ఉన్న ఉన్నత స్థాయి వ్యక్తి చిత్రపటాన్ని అవమానించడం అత్యంత హేయమైన చర్య అని పి.వి.ఎన్. మాధవ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇప్పటికే సమసిపోయిన ఒక వివాదాన్ని మళ్లీ కావాలనే రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని, ఇలాంటి దిగజారుడు సంస్కృతి ప్రజాస్వామ్యానికి ఏమాత్రం శ్రేయస్కరం కాదని హితవు పలికారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు అక్కడి నేతలు కూడా ఈ తరహా పరిణామాలపై పునరాలోచించుకోవాలని, లేనిపక్షంలో ఇవి వారికే తీవ్ర నష్టం కలిగిస్తాయని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ.. రెండు రాష్ట్రాల సమాన ప్రగతిని కాంక్షించేది కేవలం బీజేపీ, కూటమి ప్రభుత్వాలు మాత్రమేనని గుర్తుచేసిన మాధవ్, తెలంగాణ నేతలు అసంబద్ధ ప్రేలాపనలు మానుకోవాలని ఆయన హితవు పలికారు.

## మోదీ 'విశ్వగురు' అంటుంటారు కానీ ఒక్క పరీక్షను సరిగ్గా నిర్వహించడం లేదు

(సీయూఈటీ యూజీ) 2026 పరీక్షలో సాంకేతిక లోపం తలెత్తింది. దీనివల్ల రెండో షిఫ్ట్ పరీక్ష ఆలస్యంగా ప్రారంభమైంది. ఈ సమస్యను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) ధృవీకరించింది. ఇంతకుముందు నీట్ (యూజీ) పరీక్ష లీకైంది. ఈ నేపథ్యంలో లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించారు. దేశాన్ని విశ్వగురువుగా మారుస్తున్నామని ప్రధాని చెబుతుంటారని, కానీ కనీసం ఒక్క పరీక్షను కూడా సజావుగా నిర్వహించడం లేదని విమర్శించారు.సర్వర్ లోపం కారణంగా కొన్ని పరీక్ష కేంద్రాల్లో మధ్యాహ్నం 3 గంటలకు జరగాల్సిన పరీక్షను సాయంత్రం 4 గంటలకు ప్రారంభించారు. విద్యార్థులను మధ్యాహ్నం 2:30 గంటల నుంచి కేంద్రాల్లోకి అనుమతించారు. సాంకేతిక సమస్యను పరిష్కరించామని, పరీక్ష సమయం కోల్పోయిన విద్యార్థులకు నష్టపరిహారంగా అదనపు సమయం ఇస్తామని ఎన్టీఏ ఒక ప్రకటనలో తెలిపింది.ఈ ఘటనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సామాజిక మాధ్యమ వేదికగా కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గతంలో జరిగిన ఇతర పరీక్షల వైఫల్యాలను ప్రస్తావిస్తూ, "నీట్, సీబీఎస్ఈ, ఎస్సెస్సీ, ఈరోజు సీయూఈటీ. నాలుగు పరీక్షలు. కోటి మంది విద్యార్థులు. కానీ ఒక్కదాన్నీ నిజాయితీగా నిర్వహించలేకపోయారు" అని ఆయన ఆరోపించారు.భారత్‌ను 'విశ్వగురువు'గా మారుస్తున్నామని చెబుతూనే, మరోవైపు ప్రభుత్వం విద్యా వ్యవస్థను నాశనం చేస్తోందని రాహుల్ మండిపడ్డారు. దేశంలో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న జాతీయస్థాయి పరీక్షల నిర్వహణలో పదేపదే తలెత్తుతున్న సమస్యలు, పారదర్శకత లోపంపై ఈ ఘటన మరోసారి ఆందోళనలను రేకెత్తించింది.

## స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్రలో మంత్రి సంధ్యారాణి ప్రత్యేక కార్యక్రమాలు

కలిసి కాఫీ తాగారు. ఇంధన పొదుపు కార్యక్రమంలో భాగంగా మంత్రి స్కూటర్‌పై కార్యక్రమ స్థలానికి చేరుకోవడం ఆకర్షణగా నిలిచింది. అనంతరం ఖరీఫ్-2026 సీజన్‌కు రైతులకు భారీ ఎత్తున రాయితీ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.జిల్లాలో ఖరీఫ్ సాగుకు అవసరమైన 22,348 క్వింటాళ్ల వరి విత్తనాలను సిద్ధం చేసినట్లు మంత్రి తెలిపారు. ఇందులో 8,883 క్వింటాళ్ల వరి విత్తనాలను గిరిజన రైతులకు 90 శాతం రాయితీపై అందజేస్తున్నట్లు చెప్పారు. అలాగే పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలను ఎస్టీ రైతులకు 90 శాతం, ఇతర రైతులకు 50 శాతం రాయితీతో పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు.రైతులకు నాణ్యమైన విత్తనాలు, వ్యవసాయ పరికరాలు, పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలు సకాలంలో అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి పేర్కొన్నారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో 802 టార్పాలిన్లు, 14 ఆయిల్ ఇంజన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనే ప్రకృతి వ్యవసాయ కార్యాచరణ పుస్తకాన్ని మంత్రి ఆవిష్కరించారు. సాలూరు నియోజకవర్గ రైతులకు 8,100రాగీణూ కిట్లను కూడా పంపిణీ చేశారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా నేల సారవంతత పెరగడంతో పాటు భూమిలో తేమ నిల్వ ఉండి, రైతుల ఆదాయం పెరగడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు.

## "అందుకే చంద్రబాబు పాత కథనే మళ్లీ తెరమీదకు తెచ్చారు"

దాన్ని పేద ప్రజలకు పంచుతానన్న మాట గాలిమాటగా మిగిలిపోయిందని విమర్శించారు. రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి శనివారం వైఎస్సార్ జిల్లాలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. "ఈ ప్రభుత్వ వైఫల్యాలపై మా అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పెద్ద ఎత్తున జూన్ 4 నుంచి నిరసన కార్యక్రమాలు ప్రకటించారు. ఈ తరుణంలో ప్రజల దృష్టిని మరల్చడానికి చంద్రబాబు మళ్లీ డైవర్షన్ పాలిటిక్స్ తెరమీదకు తెచ్చారు. దీనిలో భాగంగానే పాత కథనే.. మళ్లీ లిక్కర్ స్కాం అంటూ తెరమీదకు తెచ్చారు. వైఎస్ జగన్‌ను నేర చరిత్ర కలిగిన వ్యక్తిగా చూపించే ప్రయత్నం చేస్తున్నారు.అసలే స్కామే లేనిచోట స్కాం అంటారు.. సంబంధం లేని వారినందరినీ అందరినీ ఇబ్బంది పెడుతున్నారు. అసలు ఏ ఆధారం లేకపోయినా చంద్రబాబు నియమించిన సిట్ ఏదో ఒక విధంగా మావాళ్లను ముద్దాయిలుగా చూపించి జైలుకు పంపింది. మిథున్‌రెడ్డి, ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, రాజ్ కసిరెడ్డి అందరికీ బెయిల్ వచ్చింది. చంద్రబాబు నమ్మదగిన మిత్రుడు కాదని, ఇన్‌స్టాంట్ కాఫీ లాంటివాడేనని పవన్ కల్యాణ్‌కు అమిత్ షా స్పష్టంగా చెప్పారు.వైఎస్ జగన్ దీర్ఘకాలికంగా స్నేహం చేయడానికి అర్హత కలిగిన వ్యక్తి అని అమిత్ షా స్పష్టంగా చెప్పారు. చంద్రబాబుకు వ్యతిరేకులందరూ మనకు వ్యతిరేకులు కానవసరం లేదని ఆయన చెప్పి పంపించారు. వైఎస్ జగన్‌తో ఎవరైతే ఆత్మీయంగా ఉంటారో వారందరికీ నోటీసులిచ్చి విచారణ పేరుతో వేధిస్తూనే ఉన్నారు. వ్యాపారంలో రూ.19 కోట్ల బ్యాంక్ అకౌంట్ ద్వారా లావాదేవీలు జరిగితే ఏ రకంగా అది లిక్కర్ స్కాంకు సంబంధం? కేఎన్నార్ 2007 నుంచీ ఇన్‌కం టాక్స్ చెల్లిస్తూ ఉన్నారు. ఆయన ఆర్థిక లావాదేవీలన్నీ లీగల్‌గానే ఉంటాయి. ఎవరైనా చూసుకోవచ్చు. కేఎన్నార్ బాధ్యత ఏంటి..? అతని స్థాయి ఏంటి..? దీనిలో అతనికి ఏం సంబంధం..? చంద్రబాబు కుమారుడు లోకేశ్ లక్షల కోట్లకు ఏ విధంగా అధిపతి కాగలిగారు? రెండెకరాల నుంచి రూ.లక్ష కోట్లకు చంద్రబాబు అధిపతి అయినప్పుడు కేఎన్నార్ లాంటి వారు రూ.20 కోట్లు సంపాదించడం తప్పా..? పచ్చళ్లు అమ్ముకున్న రామోజీరావు...ఇప్పుడు వేల కోట్లకు అధిపతి ఎలా అయ్యారు? రామోజీరావు చిట్‌ఫండ్ పేరుతో ఖాతాదారుల సొమ్ముతో వ్యాపారాలు చేయలేదా? సైకిల్‌పై కిరసనాయిల్ అమ్ముకునే రాధాకృష్ణ ఇవాళ కోట్లకు అధిపతి ఎలా అయ్యారు.

# వాళ్ల వల్లే కాలేదు.. వీళ్లతో అవుతుందా?

నిర్వహణ, పార్టీ భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. తొలిసారిగా హైబ్రిడ్ విధానంలో నిర్వహించిన మహానాడు ఘనవిజయం సాధించిందని పేర్కొన్నారు. మహానాడును సమర్థవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించిన పార్టీ నేతలు, కార్యకర్తలు, నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. 'తెలంగాణ టీడీపీ సీనియర్ నేత బక్కని నర్సింహులు చేసిన కొన్ని వ్యాఖ్యలు సరికావు. ఎంతో చరిత్ర, నేపథ్యం ఉన్న ప్రాంతాల గురించి మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. తెలుగువారు ఎక్కడ ఉన్నా తెలుగుజాతి ఒక్కటే.. ఏ ఒక్కరి మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడకూడదు. టీడీపీ పుట్టిందే తెలంగాణ గడ్డపై, తెలంగాణలో ఇప్పటికీ బలమైన క్యాడర్ ఉంది. టీడీపీ ఆవిర్భావం తర్వాత తెలంగాణలో సామాజిక న్యాయం, అభివృద్ధికి బాటలు పడ్డాయి. తెలంగాణలో ఉత్సాహంగా మహానాడు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉంది. మహానాడులో ఆమోదించిన 33% మహిళా రిజర్వేషన్ల అంశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి' అని అన్నారు.సీఎం చంద్రబాబు నాయుడు పార్టీ నేతలతో టీడీపీ కేంద్ర కార్యాలయమైన ఎన్టీఆర్ భవన్లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలువురు నేతలు తమకు రాజ్యసభ అవకాశం కల్పించాలని కోరారు. వర్ల రామయ్య, కంభంపాటి రామ్మోహన్ రావు, రెడ్డప్పగారి శ్రీనివాస్ రెడ్డి చంద్రబాబును కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. మరోవైపు సీఎం.. ప్రస్తుతం అందుబాటులో ఉన్న నేతలతో సమావేశమై తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు.రాజ్యసభ స్థానాలతో పాటు, ఇటీవల ముగిసిన పార్టీ ప్రతిష్ఠాత్మక కార్యక్రమం 'మహానాడు' తదుపరి కార్యాచరణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, మరియు ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ విమర్శలను తిప్పికొట్టే వ్యూహాలపై అందుబాటులో ఉన్న నేతలతో చంద్రబాబు చర్చించారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందని, కూటమి నేతలతో చర్చించిన తర్వాతే రాజ్యసభ అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తామని చంద్రబాబు ఆశావహులకు హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది.ఆయుధాలు పట్టిన నక్సలైట్లే గన్ ద్వారా రాజ్యాధికారాన్ని సాధించలేకపోయారని, అలాంటిది వీళ్లు గొడ్డళ్లతో రాజకీయాలు చేస్తూ ఎలా నెగ్గుకురాగలరని సీఎం చంద్రబాబు నాయుడు ప్రశ్నించారు. ఎన్టీఆర్ భవన్ లో ఆయన మీడియాతో ఇష్టాగోష్టి నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ హత్య రాజకీయాలు చేసిన వాళ్లు రాష్ట్రాన్ని ఏలవచ్చు కానీ, బాధితులు మాత్రం జిల్లా రాజకీయాలు కూడా చేయకూడదనే విచిత్రమైన సిద్ధాంతాన్ని వైసీపీ వాళ్లు నమ్ముతున్నారని ఆయన విమర్శించారు. నేటి తరం యువతకు కూడా వీరి ఫ్యాక్షనిజం, కుట్రల గురించిన పూర్తి విషయాలు ఇప్పుడు స్పష్టంగా అర్థమవుతున్నాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.బాబాయ్ వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ఆయన కుమార్తె సునీత చేస్తున్న పోరాటంలో పూర్తి న్యాయం ఉందని చంద్రబాబు మద్దతుగా నిలిచారు. తన తండ్రిని ఎవరు చంపారో తెలుసుకునే హక్కు కూతురిగా ఆమెకు ఖచ్చితంగా ఉంటుందని, సునీత ఒంటరిగా చేసిన ఈ న్యాయపోరాటం వల్లే నేటికీ ఆ కేసు సజీవంగా ఉందన్నారు. బాధితులకు అండగా ఉంటూ, ఇలాంటి ఘోరాలకు పాల్పడిన వారిని ప్రజాక్షేత్రంలో ఎండగట్టడం అందరి బాధ్యతని చంద్రబాబు అభిప్రాయపడ్డారు.ఆంధ్రప్రదేశ్‌లో 'సైకో' అనే పదం కంటే 'గొడ్డలి పార్టీ' అనే అంశాన్నే ప్రజలు బలంగా గుర్తించారని, ఈ నిజాలు బయటపడే కొద్దీ అవతలి వైపు ఫ్రస్టేషన్ పెరిగిపోతోందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. వైఎస్ కుటుంబానికి సంబంధించిన కొన్ని అరాచకాలు ఇప్పుడు వెలుగులోకి వస్తుండటం చూసి తానే ఆశ్చర్యపోతున్నానని అన్నారు. మూడు దశాబ్దాల క్రితమే కడప జిల్లాలోని పాలెగాళ్ల రాజ్యంపై వచ్చిన పుస్తకాన్ని ఇప్పుడు సమాజం మొత్తం చదువుతోందని, ఇలాంటి హింసాత్మక ప్రవృత్తి గలవారు ప్రజాస్వామ్యానికి ఏమాత్రం పనికిరారని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు."డిజిటల్ అరెస్ట్ పేరుతో ఫోన్లు చేసి ప్రజలను భయపెడుతూ డబ్బులు దోచుకునే వారే అరెస్ట్ కావాలి. ఆ దిశగా కఠిన చర్యలు తీసుకోవాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు పోలీసు శాఖను ఆదేశించారు. ఏళ్ల తరబడి కష్టపడి దాచుకున్న సొమ్మును సైబర్ నేరగాళ్లు దోచుకుంటుంటే కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, ఈ పరిస్థితిని అరికట్టాలని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని సైబర్ నేర రహితంగా మార్చడమే లక్ష్యమని, ఏపీ ప్రజలను మోసం చేస్తే తప్పించుకోలేమనే భయం నేరగాళ్లకు కలగాలని ఆయన హెచ్చరించారు. సచివాలయంలో సైబర్ నేరాల కట్టడిపై జరిగిన ఉన్నతస్థాయి సమీక్షలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.రాష్ట్రంలో సైబర్ నేరాలను సమూలంగా నిర్మూలించేందుకు పోలీసు శాఖ 'ఏపీ సైబర్ గార్డ్' పేరుతో ఒక సమగ్ర వ్యవస్థను ఏర్పాటు చేస్తోంది. దీనికి సంబంధించిన కార్యాచరణను డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ముఖ్యమంత్రికి వివరించారు. ఆరు స్తంభాల (6 పిల్లర్స్) ఆధారంగా ఈ వ్యవస్థ పనిచేస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా సైబర్ వార్ రూం, 1930 కాల్ సెంటర్ డాష్‌బోర్డ్, టెక్నాలజీ-ఏఐ వినియోగం, పోలీసులకు శిక్షణ, 3-టైర్ ఆర్కిటెక్చర్, ప్రజా చైతన్యం వంటివి ఉంటాయని పేర్కొన్నారు.మంగళగిరిలోని 'ప్రభల టెక్ పార్క్'లో అత్యాధునిక సదుపాయాలతో రాష్ట్రస్థాయి సైబర్ వార్ రూం ఏర్పాటు చేస్తున్నామని, ఇది 30 రోజుల్లో అందుబాటులోకి వస్తుందని డీజీపీ తెలిపారు. సైబర్ మోసంపై ఫిర్యాదు అందిన వెంటనే 'జీరో ఎఫ్ఐఆర్' నమోదు చేసి, గోల్డెన్ అవర్ టైంలో స్పందించి బాధితుల డబ్బు బదిలీ కాకుండా చూడాలని సీఎం సూచించారు. ఇందుకు బ్యాంకులు పూర్తి సహకారం అందించాలని కోరారు.పోలీసు పెట్రోలింగ్ తరహాలోనే 'సైబర్ పెట్రోలింగ్' కూడా నిరంతరం జరగాలని చంద్రబాబు అన్నారు. నేరం జరగకముందే ప్రజలను అప్రమత్తం చేయడంపై దృష్టి పెట్టాలని, ముఖ్యంగా రిటైర్డ్ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న మోసాలపై వారికి అవగాహన కల్పించాలని చెప్పారు. ఆర్బీఐ, ప్రముఖ బ్యాంకులతో కలిసి వీబశ్రీవబత్వీఃూ× వంటి టెక్నాలజీలను వాడతామని, ఏడాదిలో 500 మంది పోలీసు అధికారులకు శిక్షణ ఇస్తామని డీజీపీ వివరించారు. 28 జిల్లాల్లో సైబర్ యూనిట్లు, 4 ప్రాంతీయ హబ్‌లు ఏర్పాటు చేసి నేరాలకు అడ్డుకట్ట వేస్తామని ధీమా వ్యక్తం చేశారు. సైబర్ నేరాల నియంత్రణలో ఏపీ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలని సీఎం ఆకాంక్షించారు. ఈ సమీక్షలో సీఎస్ సాయి ప్రసాద్, సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# జిందాల్ 'వేస్ట్ టు ఎనర్జీ' ప్లాంట్‌ను సందర్శించిన పవన్ కల్యాణ్

అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఇక్కడ ఉత్పత్తి అవుతున్న విద్యుత్ ఎంత? అలాగే యూనిట్ విక్రయ ఛార్జీల వివరాలు ఏంటి? అనే అంశాలను ప్లాంట్ ప్రతినిధులు ఉపముఖ్యమంత్రికి వివరంగా వివరించారు.ఈ పర్యటనలో కాకినాడలో నిర్మిస్తున్న జిందాల్ ప్లాంట్ ఆలస్యంపై పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. కాకినాడ జిందాల్ ప్లాంట్ ఇంకా ఎందుకు వినియోగంలోకి రాలేదని ఆయన ప్రశ్నించగా... రాబోయే నవంబరు లోపు ఆ ప్లాంట్‌ను కూడా పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొస్తామని జిందాల్ ప్రతినిధులు డిప్యూటీ సీఎంకు హామీ ఇచ్చారు.పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతలో భాగంగా.. ఇటువంటి విద్యుత్ ప్లాంట్ల వల్ల పరిసర ప్రాంతాల్లో కాలుష్యం ఏ మేరకు పెరుగుతోంది, దాన్ని అదుపు చేయడానికి తీసుకుంటున్న జాగ్రత్తలు ఏమిటనే దానిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని పవన్ కల్యాణ్ ఆదేశించారు. దీనిపై జిందాల్ ప్రతినిధులు స్పందిస్తూ.. కాలుష్య నియంత్రణ మండలి ఏడాదికి నాలుగుసార్లు ప్లాంట్‌ను పరిశీలించి నివేదిక ఇస్తోందని ఉపముఖ్యమంత్రికి వివరించారు.

పల్నాడు జిల్లా కొండవీడు పరిధిలోని జిందాల్ 'వేస్ట్ టూ ఎనర్జీ' ప్లాంట్‌ను ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్లాంట్‌లో చెత్తను సేకరించడం దగ్గర నుంచి బాయిలర్‌లో అది బూడిదగా మారే వరకూ.. ప్రక్రియను ఆసక్తిగా పరిశీలించారు. చెత్త నుంచి విద్యుత్ తయారీ విధానంపై ప్లాంట్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా అధికారులు, ప్లాంట్ నిర్వాహకులకు ఉప ముఖ్యమంత్రి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. జిందాల్ పరిశ్రమ తరహాలోనే గోదావరి నదీ కాలుష్యాన్ని అరికట్టేందుకు ఈ సాంకేతికతను ఎలా అనుసంధానం చేయవచ్చో పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. నదీ పరీవాహక ప్రాంతాల్లో చెత్తను వేరు చేసి, దాన్ని విద్యుత్ తయారీకి ఉపయోగించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.రాష్ట్రంలో రోజూ ఉత్పత్తి అవుతున్న వ్యర్థాలను సద్వినియోగం చేసుకునేలా మరిన్ని 'వేస్ట్ టూ ఎనర్జీ' ప్లాంట్ల ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించాలని సూచించారు. ఇందుకోసం దేశంలోనే అత్యంత స్వచ్ఛమైన నగరంగా పేరొందిన 'ఇండోర్ మోడల్' తరహాలో చెత్తను పద్ధతిగా, పారదర్శకంగా వేరు చేసేలా కొత్త మార్గదర్శకాలను రూపొందించాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మరోవైపు.. ప్లాంట్ అధికారులు ఉప ముఖ్యమంత్రికి అంతర్జాతీయ, జాతీయ స్థాయి గణాంకాలను వివరించారు. సింగపూర్‌లో మొత్తం విద్యుత్ ఉత్పత్తిలో 2.8 శాతం కేవలం ఇలాంటి చెత్త ప్లాంట్ల నుంచే లభిస్తోందని పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకొచ్చారు. దీంతో పాటు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ గ్రిడ్‌తో ఈ వ్యర్థ ఆధారిత విద్యుత్ ప్లాంట్ల అనుసంధానం చాలా అద్భుతంగా ఉందని అధికారులు ప్రశంసించారు. దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ సరఫరా వృథా శాతం అత్యంత తక్కువగా ఉండటం విశేషమని డిప్యూటీ సీఎంకు ఈ సందర్భంగా ప్లాంట్ అధికారులు తెలియజేశారు.జిందాల్ ప్లాంట్ ఏర్పాటు వ్యయం, నిర్వహణ తీరుపై ప్లాంట్ ప్రతినిధులను, అధికారులను రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆరా తీశారు. ఈ సందర్భంగా ప్లాంట్‌లో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం, యూనిట్ విక్రయ ఛార్జీల వివరాలను ఆయనకు ప్రతినిధులు వివరించారు. కాకినాడ జిందాల్ ప్లాంట్ ఇప్పటివరకు ఎందుకు వినియోగంలోకి రాలేదని పవన్ ప్రశ్నించారు. రాబోయే నవంబర్ నాటికి ఈ ప్లాంట్ అందుబాటులోకి వస్తుందని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.నదుల్లో కాలుష్యాన్ని తగ్గించడానికి తీసుకోవాల్సిన చర్యలపై స్పష్టమైన ప్రణాళికలతో రావాలని అధికారులను పవన్ కల్యాణ్ ఆదేశించారు. విద్యుత్ ప్లాంట్ల వల్ల ఏర్పడే కాలుష్యంపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆయన కోరారు. కాలుష్య నియంత్రణకు సంబంధించి పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ (PCB) ఏడాదికి నాలుగుసార్లు నివేదికలు ఇస్తోందని జిందాల్ ప్రతినిధులు వివరించారు. ఇదే విధానాన్ని ఆంధ్రా పేపర్ మిల్లులో ఎందుకు పాటించడం లేదని అధికారులను పవన్ నిలదీశారు.కాలుష్య నియంత్రణ నిబంధనల అమలులో పారదర్శకత ఉండాలని, పర్యావరణ పరిరక్షణకు అన్ని పరిశ్రమలు కట్టుబడి ఉండాలని ఈ సమీక్షలో పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ప్లాంట్ల నిర్వహణతో పాటు స్థానిక పర్యావరణానికి ఎలాంటి హాని కలగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని పవన్ కల్యాణ్ సూచించారు.మాకు ధిమాక్ లేదా' అని ఒకాయన మాట్లాడారు. మరి ఇవాళ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు దాటుతున్నా, ఇప్పటికే నాలుగుసార్లు రైతుబంధును ఎగ్గొట్టారు. మరి ఇప్పుడు నిన్ను దీవానాగాడు అంటే తప్పా? ధిమాక్ లేనోడు అంటే తప్పా?" అంటూ కేటీఆర్ ప్రశ్నించారు.

# 'కాంగ్రెస్‌తో చంద్రబాబు హాట్ రాజకీయాలు చేస్తున్నారు'

బహిరంగంగా బీజేపీతో ఉంటూ తెరచాటున కాంగ్రెస్‌తో ఉంటున్నారని అంబటి విమర్శించారు. కాంగ్రెస్‌తో చంద్రబాబు హాట్ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు అంబటి. తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం నుంచి మాట్లాడిన అంబటి.. బీజేపీని చంద్రబాబు తన రాజకీయ అవసరాల కోసం వాడుకుంటున్నారు. హైదరాబాద్‌లో ఎన్టీఆర్ విగ్రహాన్ని కాంగ్రెస్ సీఎం ఆవిష్కరించడం సిగ్గుచేటు. కాంగ్రెస్ సీఎంకి టీడీపీ కార్యకర్తలు స్వాగతం పలికారు. ఏపీలో చంద్రబాబుకు కాంగ్రెస్ పార్టీ బీ టీమ్. తెలంగాణలో కాంగ్రెస్‌కు టీడీపీ బీ టీమ్. ఇలాంటి అనైతిక రాజకీయాలు చేయడంలో చంద్రబాబు దిట్ట. చంద్రబాబు వైఖరిని బీజేపీ బాగా అబ్జర్వ్ చేస్తుంది. రాజ్యసభలో బీజేపీకి సీటు ఇవ్వనని చంద్రబాబు అనటం అందుకు సంకేతం. చీరలిచ్చి మహిళలను మహానాడుకు తీసుకెళ్లారు. డబ్బులిచ్చి జనాన్ని తీసుకెళ్లారంటే టీడీపీ పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. మహానాడులో చంద్రబాబును 25%, లోకేష్ ను 75% పొగిడారు. మెగా డీఎస్సీ పేరుతో పోస్టులు అమ్ముకున్న వ్యక్తి నారా లోకేష్. అసలు టీడీపీ పెట్టినప్పుడు చంద్రబాబు కాంగ్రెస్‌లో ఉన్నారు. కాంగ్రెస్‌ను వెన్నుపోటు పొడిచి టీడీపీలో చేరారు. తర్వాత ఎన్టీఆర్‌ని వెన్నుపోటు పొడిచి పార్టీని లాక్కున్నారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావు, పురందేశ్వరి, నారా రామ్మూర్తి నాయుడుని కూడా రాజకీయాల కోసం వాడుకున్న నీచ చరిత్ర చంద్రబాబుది. జూనియర్ ఎన్టీఆర్, బాలకృష్ణ, హరికృష్ణలను కూడా తొక్కేసిన దుర్మార్గుడు చంద్రబాబు. ఇంతకుమించిన వెన్నుపోటుదారుడు ఇంకెవరైనా ఉన్నారా?, అలాంటి వ్యక్తికి జగన్ మీద విమర్శలు చేసే అర్హత లేదు. అప్పట్లో మోదీని దూషించి ఇప్పుడు వంగి వంగి నమస్కారాలు పెడుతున్నారు. కేఎన్నార్ మీద ఎల్లోమీడియా నీచపు రాతలు రాస్తోంది. చంద్రబాబు ఆస్తి రెండు ఎకరాల నుండి లక్షల కోట్లు ఎలా సంపాదించారు?, సైకిల్ మీద తిరిగే ఆంధ్రజ్యోతి రాధాకృష్ణకు ఇప్పుడు వేల కోట్ల ఆస్తులు ఎక్కడవి?, పచ్చళ్లు అమ్ముకునే రామోజీ, కిరణ్ లకు ఇప్పుడు వేల కోట్ల ఆస్తి ఎలా వచ్చింది?, వైఎస్ఆర్ సీపీని తొక్కేయటం ఎవరితరం కాదు. మా ఇంటి మీద దాడి, విధ్వంసం చేసిన వారిని ఇప్పటికీ ఎందుకు అరెస్టు చేయలేదు?, త్వరలోనే మళ్ళీ నా పోరాటం ప్రారంభిస్తా. మా ఇంటి నుంచి డీజీపీ ఆఫీసు వరకు ర్యాలీగా వస్తా. 29 కిలోమీటర్లు 'వినతి పాదయాత్ర' చేస్తా' అని పేర్కొన్నారు. ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ ఈరోజు రాష్ట్ర సచివాలయంలో మొదటిసారిగా సమావేశమైంది. కేకే అధ్యక్షతన కమిటీ సభ్యులు మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్, ఎమ్మెల్సీ ఎం.కోదండరామ్, మాజీ ఎమ్మెల్సీ ఎస్.రాములు నాయక్, మోతె శోభన్ రెడ్డి, సంబంధిత ఉన్నతాధికారులతో జరిపిన ఈ సమావేశంలో విధి విధానాలు, ఉద్యమకారుల సమాచార సేకరణ తదితర అంశాలపై చర్చించారు.

# ఆర్టీసీని ప్రైవేటీకరించే ఆలోచన ప్రభుత్వానికి లేదు

ప్రైవేటీకరణ వార్తల నేపథ్యంలో ఆర్టీసీ కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎంప్లాయిస్ యూనియన్ నిరసనలు చేపట్టింది. ఈ నిరసనల్లో వైసీపీ కూడా పాల్గొంది. మరోవైపు, ఈ ప్రచారంపై రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి స్పష్టమైన క్లారిటీ ఇచ్చారు. ఆర్టీసీని ప్రైవేటీకరించే ఆలోచన ప్రభుత్వానికి ఎంతమాత్రం లేదని మంత్రి స్పష్టం చేశారు. ఏపీఎస్ఆర్టీసీ ఆర్థికంగా నిలకడగా ఉందని, సంస్థకు రూ. 30 వేల కోట్ల ఆస్తులు ఉన్నాయని తెలిపారు. అంతేకాకుండా, ఆర్టీసీ ప్రయాణ ఛార్జీలను పెంచే ఉద్దేశం కూడా లేదని ప్రయాణికులకు తీపి కబురు చెప్పారు.సంస్థను మరింత ఆధునికీకరించేందుకు త్వరలోనే కొత్తగా 2,500 ఎలక్ట్రిక్, 500 సీఎన్జీ బస్సులను ప్రవేశపెట్టబోతున్నట్లు మంత్రి ప్రకటించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతో పాటు, కార్మికుల సమస్యలన్నింటినీ రెండేళ్లుగా పరిష్కరిస్తూ వస్తున్నామని చెప్పారు. ఆర్టీసీలో ఖాళీగా ఉన్న అవసరమైన ఉద్యోగాలను కూడా త్వరలోనే భర్తీ చేస్తామని మంత్రి రాంప్రసాద్ రెడ్డి హామీ ఇచ్చారుఏపీఎస్ఆర్టీసీ ప్రైవేటీకరణకాబోతోందని కొద్దిరోజులుగా రాష్ట్రంలో ప్రచారం జరుగుతోంది. మరోవైపు ఆర్టీసీ కార్మికులు ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు. ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపట్టింది. వీరికి మద్దతుగా నిరసనల్లో వైసీపీ నేతలు సైతం పాల్గొన్నారు. ఆర్టీసీపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తప్పుబట్టడారు.ఈ నేపథ్యంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. గుంటూరులో ఆయన మాట్లాడతూ ఆర్టీసీని ప్రైవేటీకరించమని స్పష్టం చేశారు. త్వరలోనే 2500 ఈవీ, 500 సీఎన్జీ బస్సులు రాబోతున్నాయని చెప్పారు. ఆర్టీసీ ఛార్జీలను పెంచే ఆలోచనన లేదన్నారు. ఏపీఎస్ ఆర్టీసీ ఆర్థికంగా బాగుందని తెలిపారు. రూ. 30 వేల కోట్ల ఆస్తున్నాయని వ్యాఖ్యానించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఏపీఎస్ ఆర్టీసీలో చాలా సమస్యలు పరిష్కరించామని రాంప్రసాద్ రెడ్డి చెప్పారు. ప్రభుత్వంలో ఆర్టీసీని విలీనం చేయడం కూడా జరిగిందన్నారు. రెండేళ్లుగా ఆర్టీసీ కార్మికులకు కావాల్సిన అన్ని సమస్యలు పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. ఆర్టీసీలో అవసరమైన ఉద్యోగాలు భర్తీ చేస్తామని మంత్రి రాంప్రసాద్ రెడ్డి చెప్పారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో విద్యాశాఖ అధికారి పదవి విరమణ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ అదనపు కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, జడ్పీ సీఈఓలు, ఐఏఎస్ అధికారులకు డీఈఓ బాధ్యతలు అప్పగించడం వల్ల వారు విద్య పై పూర్తిస్థాయిలో దృష్టి సారించ లేకపోతున్నట్లు చెప్పారు. తక్షణమే రెగ్యులర్ డీఈఓలను నియమించాలని డిమాండ్ ఛేశారు.

# మే 31 నుంచి ధవళేశ్వరం కాలువలకు నీటి విడుదల

కాలువలకు నీటిని విడుదల చేయాలని నిర్ణయించినట్లు మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ప్రస్తుతం కాలువల మరమ్మతు పనులు కొనసాగుతున్నందున, పరిస్థితిని బట్టి దశలవారీగా వివిధ కాలువలకు నీటిని విడుదల చేస్తామని చెప్పారు. రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ధవళేశ్వరం బ్యారేజీ గేట్ల మరమ్మతుల కోసం రూ.148 కోట్లు విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి కృతజ్ఞతలు తెలుపుతూ సమావేశంలో తీర్మానం చేసినట్లు మంత్రి వెల్లడించారు. అలాగే గోదావరి నది కాలుష్య నివారణ కోసం రూ.100 కోట్లు మంజూరు చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కి ధన్యవాదాలు తెలుపుతూ మరో తీర్మానం ఆమోదించినట్లు చెప్పారు. రాబోయే ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులు ముందస్తుగా నాట్లు వేసుకునేందుకు సిద్ధం కావాలని మంత్రి కందుల దుర్గేష్ సూచించారు.ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే ఖరీఫ్ సీజన్‌కు సాగునీటి సరఫరాను క్రమబద్ధీకరించేందుకు నీటిపారుదల సలహా మండలి సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్ర సినిమాటోగ్రఫీ, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బలరామకృష్ణ, ఎమ్మెల్సీ సోము వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో ఖరీఫ్ సీజన్‌కు సాగునీరు అందించేందుకు కాలువలు తెరిచే తేదీలు, నీటి పంపిణీ ప్రణాళికపై విస్తృతంగా చర్చించారు. మే 31వ తేదీ నుంచి ధవళేశ్వరం బ్యారేజీ నుంచి కాలువలకు నీటిని విడుదల చేయాలని నిర్ణయించినట్లు కందుల దుర్గేష్ తెలిపారు. ప్రస్తుతం కాలువల మరమ్మతు పనులు కొనసాగుతున్నందున, పరిస్థితిని బట్టి దశలవారీగా వివిధ కాలువలకు నీటిని విడుదల చేస్తామని చెప్పారు. రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ధవళేశ్వరం బ్యారేజీ గేట్ల మరమ్మతుల కోసం రూ. 148 కోట్లు విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి కృతజ్ఞతలు తెలుపుతూ సమావేశంలో తీర్మానం చేసినట్లు మంత్రి వెల్లడించారు. అలాగే గోదావరి నది కాలుష్య నివారణ కోసం రూ.100 కోట్లు మంజూరు చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కి ధన్యవాదాలు తెలుపుతూ మరో తీర్మానం ఆమోదించినట్లు చెప్పారు. రాబోయే ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులు ముందస్తుగా నాట్లు వేసుకునేందుకు సిద్ధం కావాలని మంత్రి సూచించారు.ఎక్కువ ధాన్యాన్ని సేకరిస్తోందని స్పష్టం చేశారు. 52.24 లక్షల మెట్రిక్ టన్నుల ఒప్పందానికి గాను, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు 51 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సేకరించగలిగిందని గణాంకాలను వెల్లడించారు.ఇక్కడ పండే నాణ్యమైన సన్న బియ్యాన్ని ఎక్కువ ధరకు ఇతర రాష్ట్రాలకు అమ్ముకుంటూ, పేద ప్రజలకు మాత్రం ఇతర రాష్ట్రాల నుండి తెచ్చిన నాసిరకం బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కేవలం కమీషన్లు, భూ దందాలపైనే శ్రద్ధ పెడుతూ, రైతుల ఉసురు పోసుకుంటున్నాయని కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.ధాన్యం సేకరణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే అని కేంద్ర ప్రభుత్వం ఎప్పుడూ ధాన్యం తీసుకోదన్నారు. ఇవాళ హైదరాబాద్?లో మీడియాతో మాట్లాడిన ఆయన రాష్ట్ర ప్రభుత్వ తీరు వల్లే రైతులు ఇబ్బందులు పడుతున్నారని మీకు చేతగాక కేంద్రంపై విమర్శలా అని ప్రశ్నించారు.

## "ఐక్య ఉద్యమాలు ద్వారానే హక్కులు సాధించగలం"



పెంటపాడు మే 31 (అవినాష్ మారంపూడి నేటి శుభోదయ):::పెంటపాడు మండలం లో పని ప్రదేశంలో సిఐటియు ఆవిర్భావ దినోత్సవాలు ఘనంగా జరిగాయి. పెంటపాడు ప్రజా సంఘాల కార్యాలయం వద్ద సిఐటియు జెండాను సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిరపరపు రంగారావు, పత్తిపాడు గాంధీ రెడ్డి గారి ప్రైవేట్ గోడౌన్స్ వద్ద గోపి, సివిల్ సప్లై గోడౌన్స్ వద్ద యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆఫీస్ వద్ద దూలం ప్రసాద్, ముదునూరు గ్రామంలో బిల్డింగ్ వర్కర్స్ ఆధ్వర్యంలో బుల్లి రాజు తదితర చోట్ల సిఐటియు జెండా ఆవిష్కరణలు జరిగాయి. ఈ జెండా ఆవిష్కరణలు ఉద్దేశించి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిర్ల పుల్లారెడ్డి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిరపరపు రంగారావు మాట్లాడుతూ 1970 సంవత్సరంలో కలకత్తా నగరంలో 32 మంది నాయకులతో సిఐటియు ఏర్పడిందని 56 సంవత్సరాల్లో అనేక రంగాల్లో సిఐటియు విస్తరణ జరిగిందని రిక్షా తోలే కార్మికుల నుంచి విమానం నడిపే పైలెట్ వరకు అన్ని రంగాల్లో సిఐటియు విస్తరించిందని అలాగే ప్రజల సొమ్ముతో నిర్మించిన ప్రభుత్వ సంస్థలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ధాక్షణంగా కార్పొరేట్ సంస్థలకు కట్టపెట్టే సందర్భంలో సిఐటియు ఆ పోరాటంలో ముందు వరుసలో నిలబడి పనిచేసిందని, అలాగే కేంద్రంలో 1991లో పివి నరసింహారావు ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో నూతన ఆర్థిక పారిశ్రామిక విధానాలు తీసుకొచ్చి సందర్భంలో ఆ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా 11 జాతీయ కార్మిక సంఘాలను రాష్ట్ర ఫెడరేషన్లు ఉద్యోగ సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున 22 సమ్మెలు నిర్వహించిన ఘనత సిఐటియు దేఅని అలాగే కార్మిక హక్కుల కోసం, చట్టాల కోసం కాకుండా ఈ దేశంలో ఉన్న పేద ప్రజలు బడుగు బలహీన వర్గాల కోసం పనిచేస్తున్న సంఘం సిఐటియు అని వారు కొనియాడారు. ఈ దేశంలో బడా కార్పొరేట్ సంస్థలకు కేంద్ర ప్రభుత్వం 16 లక్షల కోట్ల రూపాయలు రాయితీలు కల్పించిందని కార్మికులకు కనీస వేతనాలు జీవో కూడా తీసుకురాని దౌర్భాగ్య పరిస్థితి ఈ కేంద్రం దగ్గర ఉన్నదని అటువంటి కేంద్ర ప్రభుత్వాన్ని మన రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం కేంద్రాన్ని బలపరచడం చాలా సిగ్గుచేటని కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను పార్లమెంట్లో రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువస్తే ఎనిమిది గంటలకు పని దినాన్ని 12 గంటలు మార్పు చేయటం చాలా విడ్డూరంగా ఉందని మహిళలను కూడా రాత్రిపూట డ్యూటీ పనిచే చేయించుకోవచ్చని చెప్పటం స్త్రీల హక్కులను కూడా హరించే విధంగా ఉందని వారు ఆవేదన తెలిపారు రాబోవు రోజుల్లో కార్మిక హక్కులను కాపాడుకోవడం కోసం ఉన్న హక్కులను నిలబెట్టుకోవడం కోసం ఉద్యమాలు పోరాటాలు నిరంతరము కొనసాగించాలని అదే మనకు సిఐటియు ఇచ్చే స్ఫూర్తిని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డాది సన్యాసిరావు, జక్కంపూడి బంగారయ్య, బర్ల బాలాజీ, పెనగంటి దుర్గ, కవల పెద్దిరాజు, వీరబత్తుల దానయ్య, తాడి సుబ్బయ్య పుల్లారావు, మాదా శీను తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో టిడ్కో ఇళ్ల నిర్మాణానికి రూ.273.79 కోట్లు విడుదల



అమరావతి, నేటి శుభోదయ ::: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టిడ్కో గృహాల నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేసేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా టిడ్కో హౌసింగ్ సముదాయాల్లో పెండింగ్‌లో ఉన్న ఇళ్ల నిర్మాణ పనులు పూర్తి చేయడంతో పాటు రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, తాగునీటి వంటి మౌలిక సదుపాయాల కల్పనకు రూ.273.79 కోట్ల విడుదలకు పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. టిడ్కో గృహాల నిర్మాణం పూర్తిమౌలిక వసతుల అభివృద్ధివేలాది లబ్ధిదారులకు ప్రయోజనంఇళ్ల పంపిణీ ప్రక్రియకు ఊతం ఇచ్చింది. సొంత ఇంటి కలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం మరో ముందడుగు వేసింది.

## కోకో సిటీపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలి

– ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాస్ డిమాండ్



ఏలూరు, నేటి శుభోదయ ::: ఏలూరు జిల్లా పరిధిలో కోకో సిటీ ఏర్పాటు చేస్తామని కోకో రైతులకు ఆశలు కల్పించి తూర్పుగోదావరి జిల్లాలో ఏర్పాటు చేస్తామని ఇటీవల ముఖ్యమంత్రి ప్రకటించడం వలన ఇక్కడ రైతుల ఆశలపై నీళ్లు చల్లిన పరిస్థితి ఏర్పడిందని ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం ఏలూరు అన్నే భవనంలో అయన కోకో రైతుల సమస్యలపై మాట్లాడారు. కోకోసిటీ ఏలూరు జిల్లాకు ఒక వరం అంటూ ప్రచారం చేసి ఇక్కడ ఏర్పాటు చేయకపోవడంపై ఇంతవరకు స్పష్టమైన ప్రకటన చేయక పోవడంలో ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు. రెండు చోట్ల భూమి పరిశీలిన పేరుతో ప్రజా ప్రతినిధులు, అధికారులు హడావుడి చేశారని గుర్తు చేశారు. ప్రస్తుత సీజన్లో తగిన ధర రాకపోవడం వలన కోకో రైతులు తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. కోకో సిటీ వస్తుంది. ధర పెరుగుతుంది అని ప్రచారం చేసి ఏలూరు జిల్లా పరిధిలో కోకోసిటీ ఏర్పాటు చేయక పోవడంపై స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు.

## "ఉచిత గుండె వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి సొసైటీ చైర్మన్ కానుమిల్లి"



గణపవరం మే 31 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ):: గణపవరం మండలం మొయ్యేరు సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. విజయవాడ టాప్ కార్డియాక్ ఇన్ ఇండియా హాస్పటల్ సౌజన్యంతో వైద్యులు డాక్టర్ వైవి రావు, డాక్టర్ కీర్తి రావు వైద్యులచే టుడిఈకో,ఈసీజీ మరియు సొసైటీ సీఈవో డాక్టర్ ఎండి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో షుగర్, బిపి టెస్టులు నిర్వహించారు. ఈ ఉచిత గుండె వైద్య శిబిరంలో సుమారుగా 100 మంది రోగులకు టెస్టులు నిర్వహించారు. ఈ ఉచిత గుండె వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా సొసైటీ త్రీ మెన్ కమిటీ చైర్మన్ కానుమిల్లి వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ ఇటువంటి ఉచిత గుండె వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని ఆయన కోరారు. ఈ ఉచిత గుండె వైద్య శిబిరానికి ఏర్పాటుకు సహకరించిన సొసైటీ సీఈవో ఎండి శ్రీనివాస్ రావు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ ఘంటా రామకృష్ణ, గ్రామ మాజీ సర్పంచ్ లు చంద్రమోహన్, దుళ్ళ కుటుంబరావు, గంటా పద్మాజీ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీపీ నేతల ఆరోపణలను తీవ్రంగా ఖండించిన తెలుగు యువత నాయకులు

**జగన్ పాలనలో 2.30 లక్షల ఉద్యోగాల పేరుతో నిరుద్యోగ యువతను పూర్తిగా మోసం చేశారు: తెలుగు యువత నాయకులు-ఎలాంటి అవినీతి, సిఫార్సులకు తావులేకుండా పారదర్శకంగా 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేశారు-మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, టీచర్లకు అంతర్జాతీయ స్థాయి శిక్షణ: తెలుగు యువత నాయకులు-రాష్ట్రానికి వస్తున్న కంపెనీలు, ఉద్యోగాలపై సంఖ్యలతో సహా బహిరంగ చర్చకు సిద్ధమంటూ వైఎస్సార్సీపీకి తెలుగు యువత సవాల్ -గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సొంత నిధులతో జాబ్ మేళాలు నిర్వహించి 7,600 మందికి ఉద్యోగాలు కల్పించారు-నియోజకవర్గానికి అశోక్ లేలాండ్ వంటి పరిశ్రమలను తిరిగి తీసుకువచ్చిన వ్యక్తి ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు-ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పనితీరు, ప్రజాదరణను చూసి ఓర్వలేకనే ప్రత్యర్థుల అబద్ధపు ప్రచారాలు**



విజయవాడ, మే 31( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మెగా డీఎస్సీ అభివృద్ధి పనులపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న ఆరోపణలను తెలుగు యువత నాయకులు తిప్పికొట్టారు. నిడమానూరు లోని టీడీపీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో తెలుగు యువత కృష్ణా జిల్లా అధ్యక్షులు దండమూడి చౌదరి మాట్లాడుతూ, 2019 నుంచి 2024 వరకు జగన్మోహన్ రెడ్డి పాలనలో నిరుద్యోగ యువతకు అన్యాయం జరిగిందని, 2.30 లక్షల ఉద్యోగాల పేరుతో మోసం చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం నారాచంద్రబాబు నాయుడు మెగా డీఎస్సీపై మొదటి సంతకం చేసి, 16,347 పోస్టులను అత్యంత పారదర్శకంగా భర్తీ చేశారని ఆయన గుర్తు చేశారు. నిరుద్యోగులకు మేలు జరుగుతుంటే ఓర్వలేక వైఎస్సార్సీపీ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని, గతంలో ఉద్యోగాల కోసం పోరాడిన యువతపై కేసులు పెట్టిన వారే నేడు నీతులు మాట్లాడటం హాస్యాస్పదమని ఆయన పేర్కొన్నారు. తెలుగు యువత నాయకులు పరుచూరి నరేష్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో విద్యావ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైందని, విద్యార్థులను అజ్ఞానంలో ఉంచడమే లక్ష్యంగా ఆ ప్రభుత్వం వ్యవహరించిందని ఆయన విమర్శించారు. గతం కంటే భిన్నంగా, ప్రస్తుతం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, టీచర్లకు అంతర్జాతీయ స్థాయిలో శిక్షణ ఇప్పించే దిశగా అడుగులు పడుతున్నాయని తెలిపారు.గతంలో మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగ కల్పన చేస్తామని ఇచ్చిన హామీ మేరకు, ఎటువంటి అవినీతికి, సిఫార్సులకు తావులేకుండా పారదర్శకంగా 16,347 పోస్టులను భర్తీ చేశామని నరేష్ స్పష్టం చేశారు. ఉద్యోగాలు పొందిన అభ్యర్థులు తమ కుటుంబాల్లో సంతోషం వ్యక్తపరుస్తున్నారని, నిరుద్యోగుల కలలను కూటమి ప్రభుత్వం నిజం చేసిందని పేర్కొన్నారు. అయితే, దీనిపై ప్రతిపక్ష వైసిపి అనవసరమైన దుష్ప్రచారం చేస్తోందని, విద్యార్థులను అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు.కూటమి ప్రభుత్వం తీసుకువస్తున్న పెట్టుబడులు, కల్పిస్తున్న ఉపాధి అవకాశాలను చూసి ఓర్వలేకనే ప్రతిపక్షం ఆరోపణలు చేస్తోందని నరేష్ మండిపడ్డారు. బహిరంగ చర్చకు తాము సిద్ధమని, రాష్ట్రానికి వస్తున్న కంపెనీలు, అందులో లభిస్తున్న ఉద్యోగ అవకాశాలపై సంఖ్యలతో సహా చర్చించేందుకు సిద్ధమని ఆయన సవాల్ విసిరారు. రాష్ట్రంలోని నియోజకవర్గాల్లో కూటమి ఎమ్మెల్యేల సహకారంతో యువతకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పిస్తున్నామని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ దార్శనికతతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని ఆయన పునరుద్ఘాటించారు. గన్నవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు సందీప్ చల్లగుళ్ల మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో ఒక్క ఉద్యోగం కూడా కల్పించలేని వారు, నేడు 16 వేల మందికి పైగా ఉద్యోగాలు ఇచ్చిన ప్రభుత్వంపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. ప్రజలు ఇప్పటికే వైఎస్సార్సీపీని తిరస్కరించి 11 సీట్లకే పరిమితం చేశారని, అయినప్పటికీ ఆ పార్టీ నాయకులు మారని తీరుతో అసత్యాలతో భయాందోళనలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.




గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు నియోజకవర్గంలో సొంత నిధులతో జాబ్ మేళాలు నిర్వహించి దాదాపు 7,600 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారని, అశోక్ లేలాండ్ వంటి పరిశ్రమలను తిరిగి తీసుకురావడంలో ఎమ్మెల్యే ఎంతో కృషి చేసారని చెప్పారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పనితీరును చూసి ఓర్వలేకనే ప్రత్యర్థులు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, ఇలాంటి అబద్ధపు ప్రచారాలను ఇకపై తెలుగుయు...

## నేషనల్ ప్రెస్టేజ్ అవార్డు రావటం బాధ్యతను పెంచింది

డాక్టర్ షేక్ మహబూబ్ వలి..

కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్..




హుబ్లీ.... నేటి శుభోదయ: నేషనల్ ప్రెస్టేజ్ అవార్డు రావడం సమాజంపై తనకు మరింత బాధ్యతను పెంచిందని ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి తెలిపారు..నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ వారు నిర్వహించిన ఈ అవార్డుల ప్రదానోత్సవం ఈ నెల 30వ తేదీ శనివారం న కర్ణాటక రాష్ట్రంలోని హుబ్లీ నగరంలోని హోటల్ డేనిసాన్ లో ఘనంగా జరిగింది..ప్రముఖ టీవీ యాంకర్ మరియు నటులు మోహిత్ పూని వాలా,కరణ్ మెహ్రా చేతుల మీదుగా డాక్టర్ షేక్ మహబూబ్ వలి కి ఈ అవార్డును ప్రదానం చేశారు.నేషనల్ ప్రెస్టేజ్ అవార్డు పొందిన టాప్ టెన్ ప్రముఖుల్లో డాక్టర్ మహబూబ్ వలి చోటు దక్కించుకోవడం ఈ ప్రాంతానికి గర్వకారణం. ఇప్పటివరకు 114 అవార్డులు అందుకున్న మహబూబ్ వలి ఈ అవార్డు రావడంతో 115వ అవార్డులు అందుకున్న ప్రముఖ వ్యక్తిగా నిలిచారు..ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ డాక్టర్ షేక్ మహబూబ్ వలి సామాజిక సేవారంగం,రాజకీయ రంగాలలో చురుకుగా పాల్గొంటూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు.భారత సైన్యంలో 20 సంవత్సరాలకు పైగా దేశం కోసం విశేష సేవలందించిన ఆయన,సైన్యం నుండి రిటైర్ అయిన తర్వాత కూడా ప్రజా సేవలోనే కొనసాగటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయడం గర్వకారణం అని తెలిపారు..పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం చేస్తూ సమాజంపై తనకున్న మక్కువను చూపుతున్నారని పేర్కొన్నారు..డాక్టర్ షేక్ మహబూబ్ వలి విశేష సేవలను గమనించిన ప్రపంచ మానవ హక్కుల పరిరక్షణ కమిషన్ ఆయనను భారతదేశ ఉపాధ్యక్షులుగా నియమించింది..అలాగే 5 వేరు వేరు సంస్థలకు సివిల్ పబ్లిక్ వెల్ఫేర్ సర్వీస్,కరప్షన్ ఫ్రీ ఇండియా,యోగ్దానం సహారాసమితి,స్వర్ణ భారత్ సమస్తల్యం ఫౌండేషన్, భారత



కిసాన్ యూనియన్ అమర్ టికేత్ కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా కొనసాగుతున్నారు..ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కి ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ చైర్పర్సన్ గా కూడా సేవలందిస్తున్నారు..ఈ సందర్భంగా డాక్టర్ షేక్ మహబూబ్ వలి మాట్లాడుతూ తనపై నమ్మకంతో తను చేస్తున్న సేవలను గుర్తించి ఈ అవార్డును అందించిన నిర్వాహకులకు కృతజ్ఞతలు అని తెలిపారు.ఈ అవార్డులు రావడం వల్ల సమాజంలో ఉన్న పేదలకు మరింత సేవ చేయుటకు ఉత్సాహాన్ని కలిగిస్తుందని తెలిపారు.నేషనల్ ప్రెస్టేజ్ అవార్డు అందుకున్న డాక్టర్ షేక్ మహబూబ్ వలిని పలువురు రాజకీయ,సామజిక రంగాల ప్రముఖులు,అభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు..

## ఆధ్యాత్మిక కేంద్రాల్లో సోలార్ ఏర్పాటు ఆదర్శం

ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



గుడివాడ మే 31( అజయ్ నారగాని - నేటి శుభోదయ) ఆధ్యాత్మిక కేంద్రాల్లో సోలార్ ఏర్పాటు ఆదర్శప్రాయమని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. పట్టణంలోని ప్రార్థనా మందిరాల్లో సోలార్ సిస్టం ఏర్పాటు చేసుకొని విద్యుత్ భారం తగ్గించుకోవాలని ఆయన సూచించారు.గుడివాడ బంటుమిల్లి రోడ్డులోని మియాఖాన్ పెద్ద మసీదు భవనంపై అంతస్తులో రూ.6 లక్షలతో ఏర్పాటు చేసిన 15 కె.వి సోలార్ యూనిట్‌ను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మైనార్టీ పెద్దలతో కలిసి ప్రారంభించారు. ముందుగా మైనార్టీ పెద్దలు, మత గురువులు ముస్లిం సంప్రదాయం ప్రకారం ఎమ్మెల్యే రామును సత్కరించారు. అనంతరం మసీదులో నిర్వహించే ప్రార్థనలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల వివరాలను కమిటీ పెద్దలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ గుడివాడలో ప్రప్రథమంగా ఆధ్యాత్మిక కేంద్రంలో సోలార్ ఏర్పాటు చేసిన మసీదు కమిటీని అభినందిస్తున్నానన్నారు.ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా సోలార్ ఎనర్జీని వినియోగించుకోవడం సంతోషకరమన్నారు. ప్రభుత్వాలు అందించే ప్రోత్సాహంతో కూడిన సోలార్ యూనిట్ల ఏర్పాటుతో గ్రిడ్ మీద ఒత్తిడి తగ్గించడమే కాక విద్యుత్ ఛార్జీల భారం కూడా తగ్గుతుందన్నారు.మరిన్ని ఆధ్యాత్మిక కేంద్రాలు, ప్రార్థన మందిరాల్లో సోలార్ ఏర్పాటు చేయాలనీ, సోలార్ ఎనర్జి వినియోగ ఆవశ్యకతను సమాజంలో ప్రతి ఒక్కరూ గుర్తించాలనీ ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. టీడీపీ ఆవిర్భవించిన నాటి నుంచి నాడు అన్న ఎన్టీఆర్, నేడు సీఎం చంద్రబాబు ముస్లిం మైనార్టీ సోదరుల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తున్నారనీ ఆయన పునరుద్ఘాటించారు. టీడీపీకి ముస్లిం సోదరులు అండగా ఉన్నారన్నారు. ఐక్యంగా ఉండి ముందుకు వస్తే గుడివాడలో మైనార్టీల అభ్యున్నతికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు. మైనార్టీ సోదరులందరూ సమిష్టిగా ఉంటూ ప్రగతి సాధించుకోవాలనీ, అందరూ కలిసిమెలిసి ఉంటూ సమన్వయంతో ముందుకు సాగితే ఎన్నో మంచి ఆలోచనలు వస్తాయని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు.సోలార్ ఎనర్జీ వల్ల కలిగే ప్రయోజనాలను ప్రభుత్వాలు చెబుతున్నాయని, వారి సూచనల మేరకే మసీదులో సోలార్ యూనిట్ ఏర్పాటు చేసినట్లు కమిటీ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మసీద్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ వలి, ఖాజా, జనసేన ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి నాయకులు లింగం ప్రసాద్, చేకూరు జగన్మోహన్రావు, మైనార్టీ నాయకులు షేక్ ఇబ్రహీం, సయ్యద్ జబీన్, జానీ షరీఫ్, షేక్ సర్కారు, మున్వర్, మౌలాలి ,కరిముల్లా, మహమ్మద్ రఫీ, మోబిన్, రషీద్,మైనార్టీ నాయకులు, మసీదు కమిటీ సభ్యులు, టీడీపీ శ్రేణులు, స్థానిక ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజల సౌకర్యార్థం "స్పెషల్ డయల్ యువర్ కమిషనర్"

గుడివాడ, మే 31 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) ప్రజల సౌకర్యార్థం స్పెషల్ డయల్ యువర్ కమీషనర్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించనున్నామని, పి . జి. ఆర్. ఎస్. కార్యక్రమం దృష్ట్యా, ప్రస్తుతం కొనసాగుతున్న తీవ్రమైన వడగాల్పులు మరియు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రజలు పురపాలక సంఘ కార్యాలయానికి రావలసిన అవసరం లేకుండా "స్పెషల్ డయల్ యువర్ కమిషనర్" కార్యక్రమం సోమవారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించనున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యంగా పారిశుధ్య సమస్యలు, త్రాగునీటి సమస్యలు మరియు వీధి దీపాలకు సంబంధించిన సమస్యలు ఉన్న ప్రజలు క్రింది ఫోన్ నెంబర్‌కు సంప్రదించి తమ ఫిర్యాదులను తెలియజేయవచ్చని ఫోన్ నెంబర్: 8712624774ప్రజలు తెలియజేసిన పారిశుధ్యం, త్రాగునీరు మరియు వీధి దీపాలకు సంబంధించిన సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు పురపాలక సంఘం కృషి చేయును. అలాగే యథావిధిగా పురపాలక సంఘ కార్యాలయంలో ఫిర్యాదుల స్వీకరణ కూడా కొనసాగుతుందని తెలిపారు.

## నేడు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక

– మీకోసం నిర్వహిస్తాం..-కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



మచిలీపట్నం: మే 31( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) జూన్ 1వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి మీకోసం --ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు కలెక్టర్ తెలిపారు.ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా మీకోసం – ప్రజా సమస్యల పరిష్కార వేదిక– కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో అందజేయవచ్చున్నారు. మీకోసం --ప్రజా సమస్యల పరిష్కార వేదిక కాల్ సెంటర్ నంబర్ 1100 కు ప్రజలు ఎవరైనా సరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవడంతోపాటు వారి అర్జీ స్థితిని తెలుసుకోవచ్చున్నారు. అలాగే అర్జీదారులు మీకోసం .ఏపీ .గవర్నమెంట్ .ఇన్ వెబ్ సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు.ఆర్టీవో కార్యాలయంలో రెవెన్యూ క్లినిక్ లు కూడా యధా విధంగా జరుగుతాయని ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా కలెక్టర్ కోరారు.

## అభిమాని కారు నెంబర్ ప్లేట్ ని స్వయంగా తీసేసిన ఎమ్మెల్యే రాము



గుడివాడ, మే 31 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) అధికారంలో ఉన్న తామే చట్ట విరుద్ధంగా ఉండకూడదని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆయన అభిమానులకు హితవు పలికారు. తన అభిమాని తన కారు కి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అని నెంబర్ ప్లేట్ మీద వేయించాడు. మనమే అధికారంలో ఉంపై చట్టానికి వ్యతిరేకంగా ఉండకూడదని తన అభిమాని కారు నెంబర్ ప్లేటుని స్వయంగా ఊడదీసి సమాజంలో అందరూ సమన్వయం పాటిస్తూ చట్టాన్ని గౌరవిస్తూ వాహనాలకు నెంబర్ ప్లేట్లు వినియోగించాలని ప్రజలకు సూచించారు. ప్రతి ఒక్కరు చట్టాన్ని గౌరవిస్తూ ఆర్టీయే నిబంధనలకు అనుగుణంగా వాహనాల నెంబర్ ప్లేట్లను వేయాలని కోరారు. అధికారంలో వున్నవాళ్ళమే చట్టానికి లోబడి వ్యవహారిస్తే అందరు అదే మార్గంలో నడుస్తారాని పేర్కొన్నారు.

## ఘనంగా ఇంద్రకీలాద్రి చుట్టూ గిరి ప్రదక్షిణ



విజయవాడ, మే 31 (నేటి శుభోదయ):- పౌర్ణమిని పురస్కరించుకుని ఆదివారం ఉదయం ఘాట్ రోడ్డు ఎంట్రెన్స్ వద్ద గల శ్రీ కామధేను అమ్మవారి సన్నిధి నుండి ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ వైభవముగా ప్రారంభం అయింది.ఆలయ ఈఓ వి. కె. శీనానాయక్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి గిరి ప్రదక్షిణ కార్యక్రమంను ప్రారంభించారు.దేవస్థానం స్థానాచార్య వి. శివ ప్రసాద్ శర్మ,ముఖ్య అర్చకులు ఆర్. శ్రీనివాసశాస్త్రి తదితరులు పూజా కార్యక్రమం నిర్వహించారు.ధర్మ ప్రచారం నిమిత్తం దేవస్థానం ఏర్పాటు చేసిన సంప్రదాయ తప్పెట్లు, కోలాట నృత్యప్రదర్శనలు, భజన సంకీర్తనా గానం వంటి కళా బృందాల కళా ప్రదర్శనలు, మంగళవాయిద్యముల, వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ గిరి ప్రదక్షిణ కార్యక్రమం వైభవంగా సాగింది.ఘాట్ రోడ్ శ్రీ అమ్మవారి గుడి,కుమ్మరిపాలెం సెంటర్, విద్యాధరపురం, పాలఫ్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేట, బ్రాహ్మణవీధి నుండి తిరిగి ఇంద్రకీలాద్రి వరకు గిరిప్రదక్షిణ కొనసాగింది.శ్రీ దుర్గా మల్లేశ్వరులు కొలువైన వాహనం ముందు రహదారులను వివిధ ప్రాంతాల్లోస్థానిక మహిళలు పసుపు నీళ్లతో శుద్ధి చేసి, హారతులు,కొబ్బరికాయలు సమర్పించి, జయ జయద్వానాలు చేశారు.గిరి ప్రదక్షిణ మార్గమంతా భక్తులకు శ్రీ అమ్మవారి కుంకుమ, ప్రసాదాలను భక్తులకు దేవస్థానం నుండి అందజేసారు.వేలాది మంది భక్తులు విశేషముగా ఈ కార్యక్రమంలో పాల్గొని, అమ్మవారిని స్వామివారిని దర్శించుకున్నారు.

## భక్తులతో కిటకిటలాడిన శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివారి దేవస్థానం



విజయవాడ, మే 31 (నేటి శుభోదయ):- వేసవి సెలవులతో పాటు ఆదివారం సెలవు దినం కావడంతో ఇంద్రకీలాద్రిపై ఉన్న శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివారి దేవాలయం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో కిటకిటలాడింది. ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు భక్తులు కొండకు పోటెత్తారు. క్యూలైన్లన్నీ కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీని క్రమబద్ధీకరించడానికి, సాధారణ భక్తులకు త్వరితగతిన దర్శనం కల్పించడానికి ఆలయ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు అంతరాలయ దర్శనాలను పూర్తిగా నిలిపివేశారు. కేవలం ముఖమండప దర్శనానికి మాత్రమే అనుమతించారు. మధ్యాహ్నం 2:00 గంటల తర్వాత అంతరాలయ దర్శనాలను తిరిగి పునరుద్ధరించారు. ఎండలను దృష్టిలో ఉంచుకుని క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు ఆలయ కమిటీ మజ్జిగ ప్యాకెట్లు, బిస్కెట్ ప్యాకెట్లు చల్లని తాగునీటిని, నిరంతరాయంగా పంపిణీ చేశారు. ఆలయ ఈఓ శీనా నాయక్ క్షేత్రస్థాయిలో పర్యటించారు. క్యూలైన్లు, ప్రసాదం కౌంటర్లు, ఘాట్ రోడ్డు మార్గాలను పరిశీలిస్తూ సిబ్బందికి తగిన సూచనలు చేశారు. దర్శన ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా చూశారు.ప్రత్యేక విధుల్లో సిబ్బంది రద్దీని నియంత్రించడానికి ఆలయ వైదిక సిబ్బంది, భద్రతా సిబ్బంది, ఇతర ఉద్యోగులందరూ ప్రత్యేక విధుల్లో పాల్గొన్నారు. అధికారుల సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దర్శనాలు సాఫీగా సాగాయి. భారీ రద్దీ ఉన్నప్పటికీ అమ్మవారి దర్శన కార్యక్రమం అంతా ప్రశాంతంగా ముగిసింది.

## శ్రీ కనక దుర్గమ్మ వారిని దర్శించుకున్న ఏపీ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్



విజయవాడ, మే 31 (నేటి శుభోదయ):- శ్రీ కనక దుర్గమ్మ వారిని ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన మంత్రికి దేవస్థానం అధికారులు ఘన స్వాగతం పలికారు.మంత్రి వాసంశెట్టి సుభాష్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈఓ వీకే శీనా నాయక్ దగ్గరుండి మంత్రికి అమ్మవారి దర్శన ఏర్పాట్లను పర్యవేక్షించారు. దర్శనానంతరం ఆలయ వేద పండితులతో మంత్రికి వేద ఆశీర్వచనం చేయించి, అమ్మవారి శేషవస్త్రం, అమ్మవారి చిత్రపటాన్ని, తీర్థప్రసాదాలను అందజేశారు.

## ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక




విజయవాడ, మే 31 (నేటి శుభోదయ):- ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించే దిశగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయంలో కూడా నిర్వహిస్తున్నట్లు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు.విజయవాడ నగరపాలక సంస్థ కు సంబంధించిన సమస్యలన్నీ ప్రజలు తమ దగ్గరలోని కార్యాలయంలో సంప్రదించవచ్చని ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఫిర్యాదులను స్వీకరిస్తారని అధికారులందరూ జోనల్ కార్యాలయలలో తో పాటు ప్రధాన కార్యాలయంలో కూడా అందుబాటులో ఉంటారని, కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## ఈనెల 1, 2 తేదీలలో విజయవాడలో అంతర్జాతీయ స్థాయి సుస్థిర నగరాల సదస్సు.

### దేశవ్యాప్తంగా మున్సిపల్ కమిషనర్లు, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు పాల్గొననున్న సదస్సు

విజయవాడ, మే 31 (నేటి శుభోదయ):- విజయవాడ నగరపాలక సంస్థ సహకారంతో ఐక్యరాజ్యసమితి పారిశ్రామిక అభివృద్ధి సంస్థ (ఖచీ×ఖఔ), గ్లోబల్ ఎన్విరాన్మెంట్ ఫెసిలిటీ (+ఎఖీ), కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (వీశీనఖఔ), నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ అఫైర్స్ (చీ×ఖఔ) సంయుక్త ఆధ్వర్యంలో "సస్టైనబుల్ సిటీస్ ఇంటిగ్రేటెడ్ అప్రోచ్ పైలట్ ఇన్ ఇండియా" ముగింపు సదస్సు ఈనెల 1, 2 తేదీలలో విజయవాడలోని లెమన్ ట్రీ ప్రీమియర్ హోటల్‌లో నిర్వహించనున్నారు."పట్టణ సుస్థిరత, వాతావరణ చర్యల పురోగతి" అనే అంశంపై నిర్వహించనున్న ఈ సదస్సులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు, దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల మున్సిపల్ కమిషనర్లు, అదనపు కమిషనర్లు, పట్టణాభివృద్ధి నిపుణులు, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు, స్వచ్ఛ భారత్ మిషన్, జీరో వేస్ట్ కార్యక్రమాల ప్రతినిధులు పాల్గొననున్నారు.సుమారు 100 మందికి పైగా ప్రతినిధులు పాల్గొనే ఈ సదస్సులో పట్టణ ప్రాంతాల్లో సుస్థిర అభివృద్ధి, వాతావరణ మార్పుల ప్రభావాలను ఎదుర్కొనే చర్యలు, ఘన వ్యర్థాల నిర్వహణ, స్వచ్ఛత, పునరుత్పాదక ఇంధన వినియోగం, కార్బన్ ఉద్గారాల తగ్గింపు, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై విస్తృతంగా చర్చించనున్నారు.ఈ సందర్భంగా యునిడో నిర్వహిస్తున్న +వవీ అవార్డు - 2026 ను గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్‌కు ప్రదానం చేయనున్నారు. ఈ అవార్డును గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, వారి బృందం అందుకోనున్నారు.ఈనెల 2న భాగస్వామ్య ప్రతినిధుల కోసం గుంటూరు జిల్లా జాగర్లమూడి వద్ద ఏర్పాటు చేసిన 500 కిలోవాట్ల తేలియాడే సౌర విద్యుత్ ప్లాంట్, అలాగే ఇంటింటి చెత్త సేకరణకు వినియోగిస్తున్న ఎలక్ట్రిక్ త్రిచక్ర వాహనాల ఛార్జింగ్ కేంద్రాలను సందర్శించే ప్రత్యేక ఫీల్డ్ విజిట్ కూడా నిర్వహించనున్నారు. ఈ సదస్సు ద్వారా పట్టణ స్థానిక సంస్థల్లో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన, వాతావరణ మార్పులకు అనుగుణమైన విధానాల అమలు, ఉత్తమ పద్ధతుల పరస్పర మార్పిడి, స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల బలోపేతానికి దోహదపడుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ముద్రిత, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా ప్రతినిధులను విజయవాడ నగరపాలక సంస్థ ఆహ్వానించింది.

## యాంటీ మలేరియా మాసాన్ని విజయవంతం చేయాలి

### వీఎంసి కమిషనర్ ధ్యానచంద్ర



విజయవాడ, మే 31 (నేటి శుభోదయ):- ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా ప్రతి సంవత్సరం జూన్ నెలను యాంటీ మలేరియా మాసంగా నిర్వహిస్తున్నట్లు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. ఈ సందర్భంగా నగరంలో మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔనిఔ) నిర్దేశించిన "ఏశీఖుతీంం జుఅంస మీఖ్రీఖుతీఱు: చీశీష ఔవ ఖుఅ, ఔవ వీబర్" అనే థీమ్‌కు అనుగుణంగా మలేరియా నిర్మూలన లక్ష్య సాధనలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాల్సిన అవసరం ఉందని ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.మలేరియా వ్యాధిని నివారించడంలో ప్రజల సహకారం అత్యంత కీలకమని కమిషనర్ పేర్కొన్నారు. దోమల ఉత్పత్తి కేంద్రాలను గుర్తించి నిర్మూలించడం, ఇళ్లలో, పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ కాకుండా జాగ్రత్తలు తీసుకోవడం, పరిశుభ్రమైన వాతావరణాన్ని కొనసాగించడం ద్వారా దోమల వ్యాప్తిని సమర్థవంతంగా అరికట్టవచ్చని తెలిపారు. జ్వరం, వణుకులు, తలనొప్పి వంటి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకోవడం ద్వారా మలేరియాను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స పొందవచ్చని సూచించారు. యాంటీ మలేరియా మాసం సందర్భంగా నగరవ్యాప్తంగా ఇంటింటి సర్వేలు నిర్వహించి జ్వర బాధితులను గుర్తించడం, దోమల లార్వా నివారణకు యాంటీ లార్వల్ ఆపరేషన్లు చేపట్టడం, అవసరమైన ప్రాంతాల్లో ఫాగింగ్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అలాగే నిల్వ నీటి తొలగింపు, ఖాళీ డబ్బాలు, టైర్లు, కూలర్లు, ఇతర దోమల ఉత్పత్తి కేంద్రాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. దోమల నియంత్రణలో భాగంగా గంబూసియా చేపలను విడుదల చేయడంతో పాటు ప్రతి శుక్రవారం "డ్రై డే" పాటిస్తూ నిల్వ నీటి నిర్మూలన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు పాఠశాలలు, కళాశాలలు, కాలనీలు, స్వచ్ఛంద సంస్థలు, వివిధ సంఘాల సహకారంతో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపడుతున్నామని కమిషనర్ వెల్లడించారు. పోస్టర్లు, బ్యానర్లు, కరపత్రాలు, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు దోమల నివారణ చర్యలపై విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రజలందరూ పూర్తి చేతుల దుస్తులు ధరించడం, దోమతెరలు, దోమల నివారణ పరికరాలను వినియోగించడం, తమ ఇళ్లలో, పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవడం వంటి జాగ్రత్తలు పాటించాలని కమిషనర్ కోరారు. మలేరియా నిర్మూలన కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి భాగస్వామ్యంతోనే ఈ లక్ష్యాన్ని సాధించగలమని పేర్కొన్నారు."మలేరియా నిర్మూలన వైపు -- ఇప్పుడు మనం చేయగలం, తప్పక చేయాలి"అనే నినాదంతో యాంటీ మలేరియా మాసాన్ని విజయవంతం చేసి ఆరోగ్యవంతమైన విజయవాడ నిర్మాణానికి అందరూ సహకరించాలని కమిషనర్ పిలుపునిచ్చారు.

## ఆటో కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపిన ఎమ్మెల్యే బొండా ఉమా



విజయవాడ, మే 31 (నేటి శుభోదయ):- అజిత్ సింగ్‌నగర్‌లోని సెంట్రల్ ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు ఇద్దరు నిరుపేద ఆటో కార్మికులకు కొత్త ఆటోలను అందజేసి వారి జీవితాల్లో కొత్త ఆశలు నింపారు. వారం రోజుల క్రితం జీవనోపాధి కోసం ఆటో కొనుగోలు చేయాలని ఆకాంక్షించిన ఆటో కార్మికులు ఖ. ఆదిబాబు, ఎ. చంద్రశేఖర్ వర్మలు ఎమ్మెల్యే బొండా ఉమాను కలిసి తమ కుటుంబ ఆర్థిక పరిస్థితిని వివరించారు. రోజువారీ కూలి పనులు చేస్తూ కుటుంబాలను పోషించడం కష్టంగా మారిందని, సొంతంగా ఆటో ఉంటే కుటుంబ జీవనం మెరుగుపడుతుందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.వారి సమస్యను విన్న ఉమా వెంటనే స్పందించి సంబంధిత ఫైనాన్స్ సంస్థల ప్రతినిధులు, బ్యాంకు అధికారులు, మేనేజర్లతో స్వయంగా మాట్లాడి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. సాధారణంగా ఆటో రుణాల కోసం వేలాది రూపాయలు ముందస్తుగా చెల్లించాల్సి ఉండగా, పేద కార్మికుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఎటువంటి ఆర్థిక భారం పడకుండా బ్యాంకు రుణాలు మంజూరు అయ్యేలా చర్యలు చేపట్టారు.ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో కేవలం వారం రోజుల వ్యవధిలోనే రుణాలు మంజూరై కొత్త ఆటోలు సిద్ధమయ్యాయి. ఈ నేపథ్యంలో ఆదివారం ఉమా చేతుల మీదుగా ఇద్దరు లబ్ధిదారులకు ఆటోలను అందజేయడం జరిగింది. ఆటో తాళాలు అందుకున్న లబ్ధిదారులు ఆనందంతో భావోద్వేగానికి గురై ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ, కార్మికులు, కూలీలు, పేద ప్రజల సంక్షేమమే తన రాజకీయ జీవిత లక్ష్యమని అన్నారు. కష్టాల్లో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా నిలవడం ప్రజాప్రతినిధిగా తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. ఉపాధి కోసం, జీవనోపాధి కోసం సహాయం కోరే ప్రతి అర్హుడికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ నియోజకవర్గ ఎచీఖజ అధ్యక్షులు గరిమెళ్ల చిన్న, ముని అప్పలస్వామి, చీ. అప్పలనాయుడు, +. రాజేష్, పెద్ది హరీష్, ఆటో కార్మికులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సూపర్ స్టార్ కృష్ణ 84వ జయంతి వేడుకలు పేదలకు చీరల పంపిణీ, అన్నసంతర్పణ కార్యక్రమం



విజయవాడ, మే 31 (నేటి శుభోదయ):- విజయవాడ సినీ సెంటర్‌లోని పద్మభూషణ్ సూపర్ స్టార్ కృష్ణ విగ్రహం వద్ద ఆల్ ఇండియా సూపర్ స్టార్ కృష్ణ అభిమానుల సంఘం ఆధ్వర్యంలో సూపర్ స్టార్ కృష్ణ 84వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు, ప్రజాప్రతినిధులు, కృష్ణ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు ఘన నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు హాజరై సూపర్ స్టార్ కృష్ణ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం పేద మహిళలకు చీరలు పంపిణీ చేసి, అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ తెలుగు సినీ పరిశ్రమకు సూపర్ స్టార్ కృష్ణ అందించిన సేవలు చిరస్మరణీయమని, సాంకేతికతను తెలుగు సినిమాకు పరిచయం చేసి అనేక కొత్త ప్రయోగాలకు నాంది పలికిన మహానటుడిగా ఆయన ఎప్పటికీ తెలుగు ప్రజల హృదయాలలో నిలిచిపోతారని పేర్కొన్నారు.

ఆయన జయంతి సందర్భంగా అభిమానులు చేపట్టిన సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని అభినందించారు.

ఈ కార్యక్రమంలో అభిమాన సంఘాల ప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, సూపర్ స్టార్ కృష్ణ అభిమానులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ప్రజలు టీడీపీ వైపు వస్తున్నారు

### ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేస్తాం: ఎమ్మెల్యే బొండా ఉమా



విజయవాడ, మే 31 (నేటి శుభోదయ):- అజిత్ సింగ్‌నగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో 60వ డివిజన్ వాంబే కాలనీకి చెందిన బేవర నారాయణ తన అనుచరులతో కలిసి ిూ= కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, అలాగే సెంట్రల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు చేపడుతున్న ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వారు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమా బేవర నారాయణ తో పాటు, అనుచరులకు పార్టీ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు, పార్టీ కుటుంబంలోకి వచ్చిన ప్రతి ఒక్కరికీ పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఉమా మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టితో అమలు చేస్తున్న కార్యక్రమాలు ప్రజలలో విశేష ఆదరణ పొందుతున్నాయని అన్నారు, ప్రజల సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాలు, మహిళా సాధికారత, మౌలిక వసతుల కల్పన, సామాజిక న్యాయం వంటి అంశాల్లో ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు.సెంట్రల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో నిరంతరం కృషి చేస్తున్నామని, అందుకే అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా తెలుగుదేశం పార్టీ వైపు ఆకర్షితులవుతున్నారని తెలిపారు. పార్టీలో కొత్తగా చేరిన నాయకులు, కార్యకర్తలు సీనియర్ నాయకులతో కలిసి సమన్వయంతో పనిచేస్తూ పార్టీ విజయానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.అనంతరం బేవర నారాయణ మాట్లాడుతూ ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి వెంటనే స్పందించే నాయకుడు బొండా ఉమా అని కొనియాడారు, కష్టాల్లో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చెప్పారు, సెంట్రల్ నియోజకవర్గ అభివృద్ధికి ఇప్పటికే వందల కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చి రోడ్లు, డ్రైనేజీలు, కమ్యూనిటీ హాల్స్, మౌలిక వసతుల అభివృద్ధికి విశేష కృషి చేశారని నారాయణ తెలిపారు.అలాగే బీసీ వర్గాలకు రాజకీయంగా, సామాజికంగా సముచిత గుర్తింపు కల్పించడంలో ఎమ్మెల్యే ఉమా ప్రత్యేక చొరవ చూపుతున్నారని అన్నారు. తమ సామాజిక వర్గం అయిన నాగవంశం నుండి ఎరుబోతు రమణ ను నాగవంశ కార్పొరేషన్ చైర్మన్‌గా, అలాగే ఎందరినో డైరెక్టర్లుగా ఉన్నత పదవులలో నియమించి తమ వర్గ అభ్యున్నతికి తోడ్పడినందుకు నారాయయణ కృతజ్ఞతలు తెలిపారు, బొండా ఉమా నాయకత్వాన్ని అభివృద్ధిని, బలపరిచేందుకు మరింత కృషి చేస్తామని తెలిపారు.పార్టీలో చేరిన వారిలో మద్దిల గురుమూర్తి, సుఖవాసి రమణ, సుఖవాసి పాపారావు, అనకాపల్లి శ్యామలరావు, బుగత సురేష్, సికటాపు రాంబాబు, జుజ్జువరపు నాగరాజు, బలగా శ్రీను తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బేవర సూర్య, ప్రధాన కార్యదర్శి కంచేటి నాగరాజు, డివిజన్ ఇంచార్జ్ ఎం. మల్లేశ్వరరావు, సీనియర్ నాయకులు బుగత శ్రీరాములు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలలో ముందుకు దూసుకుపోతున్న మానవత విజయవాడ శాఖ



విజయవాడ, మే 31 (నేటి శుభోదయ):- మానవత విజయవాడ శాఖ వారు విజయవాడ గవర్నర్ పేటలోని ఎన్టీఆర్ జిల్లా సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ ఆఫీస్ లో ఆదివారం ఉదయం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఈ సంవత్సరంలో జరిగిన సేవా కార్యక్రమాలను గురించి ప్రధాన కార్యదర్శి దావులూరి సాంబశివరావు నివేదిక ను సమర్పించారు. ఆత్మీయ సహకార కమిటీ చైర్మన్ వేమూరు బాబురావు నివేదికను చదివి వినిపించారు. అలాగేకొత్త సభ్యత్వాల నమోదు గురించి చర్చించారు. కొత్త కమిటీ నియామకం గురించి త్వరలో తెలియజేస్తామని వేమూరు బాబురావు తెలియజేశారు. అధ్యక్షులు పగిడిపల్లి రాము మాట్లాడుతూ మానవత విజయవాడ శాఖ ద్వారా ఈ సంవత్సరం వృద్ధాశ్రమాలకు మెడికల్ పరికరాలను, వికలాంగులకు, నిరు పేదలకు ఆర్థిక సహాయాన్ని, వైద్య ఖర్చులను అందజేస్తున్నామని, పేద విద్యార్థులకు ల్యాప్ టాప్ లను, ఫీజులను, బుక్స్ ను అందజేస్తున్నామని, అలాగే గవర్నమెంట్ స్కూల్స్ లోని 10వ తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణులైన వారికి ప్రతిభా పురస్కారాల పేరిట నగదుతో పాటు ఎశీఎవత్‌బఎ, సర్టిఫికేట్ లను అందజేస్తున్నామని, నిరు పేద కుటుంబాలకు చెందిన వారు ఎవరైనా చనిపోతే తమ సంస్థ ద్వారా ఉచితంగా మహాప్రస్థానం వాహనాన్ని పంపిస్తున్నామని, దానితో పాటు ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నామని, ఈ వేసవిలో వడదెబ్బ తగలకుండా ఉండేందుకు హోమియోపతి మందులను ఉచితంగా అందజేశామని, పలు చోట్ల ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని రాము తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవత శాఖ చైర్మన్ కొల్లిపర రామ్మోహన్ రావు, ఉపాధ్యక్షులు నందిగామ రఘురాం, కోశాధికారి రంగం వెంకట దుర్గాప్రసాద్, సుంకర సుభాస్ చంద్రబోస్, మొవ్వ శైలజ, నాదెళ్ళ సుమతి, కడియాల శాంతి, మానవత కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి పుష్కరాలను కలుషిత రహితంగా నిర్వహించేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక కార్యాచరణ

### - గోదావరి పరిరక్షణకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయడం అభినందనీయం : ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



ఏలూరు, పోలవరం, నేటి శుభోదయ ::: 2027 జూన్ నెలలో జరగనున్న గోదావరి పుష్కరాలను అత్యంత పవిత్రంగా, పర్యావరణ హితంగా నిర్వహిం చేందుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీసుకుంటున్న ప్రత్యేక చర్యలను పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఆదివారం బర్రింకలపాడు క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గోదావరి నది పరిరక్షణకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. ఇటీవల రాజమహేంద్రవరం పరివాహక ప్రాంతాల్లో రెండు రోజులపాటు పర్యటించిన పవన్ కళ్యాణ్, నల్లా ఛానల్, ఆంధ్ర పేపర్ మిల్స్ ప్రాంతాలను పరిశీలించి, పరిశ్రమల నుంచి విడుదలవుతున్న వ్యర్థ జలాలు గోదావరిలో కలవడం వల్ల ఏర్పడుతున్న కాలుష్య పరిస్థితులను ప్రత్యక్షంగా తెలుసుకున్నారని చెప్పారు. స్థానిక ప్రజలు కూడా గోదావరి పరిరక్షణకు ఎదురవుతున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని ప్రధాన నదుల కాలుష్య నివారణ కోసం ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేయడం ఎంతో ఆనందదాయకమని ఎమ్మెల్యే అన్నారు. ఈ టాస్క్ ఫోర్స్‌లో తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కాకినాడ, కోనసీమ, పోలవరం జిల్లాల కలెక్టర్లు సభ్యులుగా ఉంటూ సమన్వయంతో పనిచేస్తారని తెలిపారు.పరిశ్రమల వ్యర్థాలు, మురుగు నీరు లేదా ఇతర కాలుష్య కారకాలు గోదావరిలో కలవకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టేందుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తున్నారని చెప్పారు. వచ్చే ఏడాది జరిగే గోదావరి పుష్కరాల నాటికి భక్తులు స్వచ్ఛమైన, కలుషిత రహిత గోదావరిలో పుష్కర స్నానాలు ఆచరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని ఆరు జిల్లాల్లో మొత్తం 262 పుష్కర పంచాయతీలను అధికారులు గుర్తించారని తెలిపారు. ఈ పంచాయతీలను మురుగు రహిత ప్రాంతాలుగా తీర్చిదిద్దేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని చెప్పారు. మురుగునీరు నేరుగా గోదావరిలో కలవకుండా ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.అలాగే పట్టణాలు, మున్సిపాలిటీల అవసరాలకు అనుగుణంగా ఆధునిక మురుగు నీటి శుద్ధి కేంద్రాలు (ఎస్‌టీపీలు) ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ చర్యలను సమర్థవంతంగా అమలు చేసేందుకు 262 కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.గోదావరి పరివాహక ప్రాంత ప్రజలందరూ పుష్కరాల విజయవంతమైన నిర్వహణలో భాగస్వాములు కావాలని, మురుగు నీరు గోదావరిలో కలవకుండా ప్రతి గ్రామం, ప్రతి కుటుంబం బాధ్యతగా వ్యవహరించాలని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పిలుపునిచ్చారు. గోదావరి నదిని పరిశుభ్రంగా ఉంచడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించగలమని ఆయన పేర్కొన్నారు.

# ప్రతి ఒక్కరూదాతృత్వం అలవర్చుకోవాలి "బోళ్ళ "



తాడేపల్లిగూడెం మే 31 (అవినాష్ మారంపూడి నేటి శుభోదయ)::: చాలామంది సంపన్నులు ఉంటారు గాని... దాతృత్వం కొంతమందికే సాధ్యం" డబ్బున్న వారు అందరూ దాతలు కాలేరు... తనకున్న దానిలో కొంత పరులకు సహాయపడాలని వారు కొంతమంది మాత్రమే ఉంటారు. అటువంటి కోవకు చెందిన వ్యక్తి ప్రవాస ఆంధ్రుడు బోళ్ల శ్రీనివాస్. తాడేపల్లిగూడెం పట్టణానికి చెందిన శ్రీనివాస్ అమెరికాలో సాఫ్ట్ వేర్ సంస్థను స్థాపించి స్థిరపడ్డారు. అయినా భారత్ లోని అనేక ప్రాంతాల్లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ మంచి గుర్తింపును గౌరవాన్ని దక్కించుకుంటున్నారు. ఇదే కోణంలో తాడేపల్లిగూడెం ఎఫ్ సి ఐ కాలనీ రోడ్ నెంబర్ 3 లో గల చిరంజీవి పార్క్ అభివృద్ధికి తన వంతు సహకారాన్ని అందిస్తున్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ మాజీ మంత్రి స్వర్గీయ పైడికొండల మాణిక్యాలరావు, అప్పటి మున్సిపల్ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్ ఎంపీ నిధుల నుండి ఈ పార్కు అభివృద్ధి చేశారు. ఇది కాస్త శిథిలావస్థకు చేరుకోవడం, అసాంఘిక కార్యక్రమాలకి నెలవుగా మారింది. ఈ పార్కు ను అభివృద్ధి కార్యక్రమాలకు పలువురు శ్రీకారం చుట్టాలు. దివంగత ఎల్ ఐ సి అధికారి బోళ్ల రామకృష్ణ తనయులు పార్కు అభివృద్ధికి బాటలు వేస్తున్నారు. ప్రవాస ఆంధ్రులు బోళ్ల శ్రీనివాస్ సహకారంతో 1,50,000/-రూపాయలు వెచ్చించి పిల్లలకు ఉపయోగపడే జారుడుబల్లను ఏర్పాటు చేశారు. ఆదివారం బోళ్ళ రమేష్ దంపతులు జారుడు బల్లను ప్రారంభించారు. కమిటీ సభ్యులు పరమాత్మ, రంగారావు, నాగేశ్వరరావు, సత్యనారాయణ, వెంకటాచలం, సాంబశివరావు, పడాల శ్రీనివాసు, సుధారాణి, రమాదేవి ఉన్నారు. బాల ఫౌండేషన్ చేస్తున్న సేవలను పలువురు అభినందించారు.

# విశాఖలోని గాజువాకలో ఘరో రోడ్డు ప్రమాదం

### ఆగి వున్న లారీని ఢీకొన్న ఆర్టీసీ బస్సు ఇద్దరు మహిళలు, డ్రైవర్ మృతి

### మరో ఏడుగురికి గాయాలు



( నేటి శుభోదయ మే : 31 ) విశాఖ గాజువాక లోని శ్రీనగర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆదివారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. రాజమహేంద్రవరం నుంచి రామభద్రాపురం వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఆగి ఉన్న లారీని ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఇద్దరు మహిళలు, ఒక డ్రైవర్ మృతిచెందగా, ఏడుగురుకి గాయాలయ్యాయి. క్షతగాత్రులను విశాఖ కేజీహెచ్ కు తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టంకు తరలించి, వారి కుటుంబ సభ్యులకు బంధువులకు సమాచారమిచ్చారు. ఈ ప్రమాదంపై గాజువాక పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సంఘటన స్థలంలోచనిపోయినవారు వివరాలు..విజయనగరంకు చెందిన రాయపల్లి రాంబాబు (50), లంకా ఈశ్వరమ్మ (57), రాజమండ్రికి చెందిన రాధా మాధవి (35).ప్రమాద ఘటనలో కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న వారి వివరాలు:రాజమండ్రికి చెందిన ఆకుల శివసూర్య నాగేశ్వరరావు (42), పార్వతీపురంకు చెందిన కనకం లలిత (57), పార్వతీపురంకు చెందిన కనకం రాజు (65),విజయనగరంకు చెందిన నివ్య జీవిత (7), రాజమండ్రికి చెందిన ఆర్. తన్విహ(6),విజయనగరం జామికి చెందిన ఆర్.రామకృష్ణ (70), పార్వతీపురం, నర్సిపురంకు చెందిన సిల్ల జమ్మయ్య (50)మృతుల కుటుంబాలకురూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా: మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆర్టీసీ బస్సు ప్రమాద ఘటనపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో మృతి చెందిన ఇద్దరు మహిళలు, డ్రైవర్ కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



ప్రమాదంలో గాయపడిన బాధితులను రవాణా శాఖ మంత్రి 1 మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి 2 ఆదివారం ఆసుపత్రిలో పరామర్శించారు. క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, వారికి అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్గ్రేషియా అందజేయనున్నట్లు ప్రకటించారు. మంత్రి వెంట శాసనసభ్యులు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ అభిషిక్త్ తదితర అధికారులు పాల్గొన్నారు. బాధిత కుటుంబాలకు ఆర్టీసీ అండగా ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు. ప్రమాద కారణాలపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని తెలిపారు.

# ఎండాడ జంక్షన్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం..

### ఆటో డ్రైవర్ మృతి



( నేటి శుభోదయ మే : 31 ) విశాఖపట్నం నగరంలోని ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ దుర్మరణం పాలయ్యాడు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఆదివారం ఉదయం సుమారు 3:30 గంటల సమయంలో జూ పార్క్ వైపు నుంచి వస్తున్న ఒక ఆటో ఎండాడ జంక్షన్ వద్ద కుడివైపు మలుపు తిరుగుతుండగా వేగంగా వచ్చిన లారీ ఢీకొట్టింది. ఢీకొన్న తీవ్రతకు ఆటో పూర్తిగా ధ్వంసమైపోగా, డ్రైవర్ పెనగంటి నరసింహామూర్తి అక్కడికక్కడే మృతి చెందాడు.సమాచారం అందుకున్న ఆరిలోవ పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి గల కారణాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ ఘటనతో మృతుడి కుటుంబ సభ్యులు, స్థానికులు విషాదంలో మునిగిపోయారు. ఎండాడ జంక్షన్ వద్ద కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలగగా, పోలీసులు పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.



# విధి నిర్వహణలో ఉన్న హోంగార్డుపై దాడి దురదృష్టకరం..

### హోం మంత్రి అనిత



( నేటి శుభోదయ మే : 31) విశాఖపట్నం, విధి నిర్వహణలో ఉన్న హోంగార్డు వెంకటరమణపై కత్తితో దాడి జరగడం అత్యంత దురదృష్టకరమని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. లంకెలపాలెం వద్ద విధులు నిర్వర్తిస్తున్న సమయంలో దుండగుల దాడికి గురై గాయపడిన హోంగార్డు వెంకటరమణ ప్రస్తుతం షీలా నగర్ కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఆదివారం ఆసుపత్రికి వెళ్లిన హోం మంత్రి అనిత, వెంకటరమణను పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. చికిత్సకు సంబంధించిన వివరాలను తెలుసుకోవడంతో పాటు కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం తరఫున అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్న హోంగార్డు వెంకటరమణపై కత్తితో దాడి చేయడం తీవ్రంగా ఖండించదగిన చర్య అని అన్నారు. ఈ ఘటనలో ఆయనకు తీవ్ర గాయాలు అయినప్పటికీ, పోలీసులు వెంటనే స్పందించి ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారని తెలిపారు. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో వెంకటరమణ చికిత్స పొందుతున్నారని చెప్పారు. ఘటనకు పాల్పడిన నిందితులను ఇప్పటికే పోలీసులు అరెస్టు చేశారని, వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వెల్లడించారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసు శాఖ మరింత అప్రమత్తంగా వ్యవహరిస్తుందని, అవసరమైన పటిష్ట చర్యలు చేపడతామని పేర్కొన్నారు.పోలీసులు ప్రజల భద్రత కోసం అనునిత్యం కష్టపడి విధులు నిర్వహిస్తున్నారని, వారి విధుల నిర్వహణకు ప్రజలు కూడా సహకరించాలని హోం మంత్రి విజ్ఞప్తి చేశారు. చట్టాన్ని గౌరవించడం ప్రతి పౌరుడి బాధ్యత అని, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, విధి నిర్వహణలో ఉన్న సిబ్బందిపై దాడులకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదని స్పష్టం చేశారు.

# రోడ్ల అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది

### -పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్



పెనమలూరు, మే 31 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) నియోజకవర్గ అభివృద్ధికి రహదారులే కీలకమని భావిస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని పెనమలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బోడే ప్రసాద్ పేర్కొన్నారు.ఆదివారం కానూరు -- సనాతననగర్ -- ఆటోనగర్ ప్రాంతాలను అనుసంధానం చేసే పంటకాల రహదారి సి.ఆర్.డి.ఏ నిధులు 3 కోట్ల 20 లక్షలతో నిర్మించే అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ శంకుస్థాపన చేశారు. పంటకాలువ రహదారి అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మాట్లాడుతూ,ఈ రహదారి నిర్మాణానికి పునాది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలోనే పడిందని గుర్తు చేశారు. అనంతరం వచ్చిన ప్రభుత్వాల కాలంలో నిధుల కొరత కారణంగా పనులు నిలిచిపోయినప్పటికీ, తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతమయ్యాయని తెలిపారు.కానూరు నుంచి చైతన్య రోడ్డు,వంద అడుగుల రోడ్డు వరకు రహదారి అభివృద్ధికి నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించామని, సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో ఎదురైన సాంకేతిక సమస్యలను పరిష్కరించి కళాశాల యాజమాన్య సహకారంతో ఫ్లైఓవర్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని వివరించారు.2019లో ప్రభుత్వం మారిన తర్వాత దాదాపు 90 శాతం పూర్తైన ఫ్లైఓవర్ పనులు నిలిచిపోయాయని,అయితే 2024లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల ఫ్లైఓవర్‌తో పాటు యనమలకుదురు వంతెన పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు.నలందా రోడ్ జంక్షన్ వరకు రూ.6.25 కోట్లతో రోడ్డు,డ్రైనేజీ పనులు చేపట్టగా,ప్రస్తుతం మరో రూ.3.25 కోట్లతో సాయిబాబా గుడి వరకు రహదారి,డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్నామని చెప్పారు.అదేవిధంగా 100 ఫీట్ రోడ్ వరకు విస్తరణ కోసం అదనంగా రూ.7 కోట్ల నిధుల మంజూరుకు చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు.గతంలో కచ్చా రహదారులు, మురుగు కాలువలతో ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రాంతాలు నేడు ఆధునిక రహదారులతో అభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు.తారు సరఫరాలో కొంత ఆలస్యం ఉన్నప్పటికీ పనులు వేగంగా కొనసాగుతున్నాయని,త్వరలోనే పూర్తయిన పనులను ప్రజలకు అంకితం చేస్తామని తెలిపారు.నియోజకవర్గంలో గత రెండు సంవత్సరాల్లో జరిగిన అభివృద్ధి అనేక సంవత్సరాల అభివృద్ధిని మించిపోయిందని పేర్కొంటూ, శ్రీనివాసనగర్,కృష్ణాపురం,గద్దె రామ్మోహన్ ఆర్టీసీ కాలనీ,ఎస్సీ కాలనీ తదితర ప్రాంతాల్లో రహదారి నిర్మాణ పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. బాలాజీనగర్‌లో వర్షాకాలంలో నీటి నిల్వ సమస్య పరిష్కారానికి కూడా త్వరలో పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.అభివృద్ధి కోసం అవసరమైన చోట ఆక్రమణలు తొలగించాల్సి వచ్చినా ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి, ఎవరికి అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా గ్రామాలు, పట్టణాలు సమగ్రంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. విజయవాడ నగరానికి ప్రత్యామ్నాయ రహదారి అనుసంధానాలు కల్పించడం,మాస్టర్ ప్లాన్ రోడ్లను అభివృద్ధి చేయడం,బందర్ రోడ్డుపై ట్రాఫిక్ భారాన్ని తగ్గించడం తమ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా రహదారి విస్తరణ,అభివృద్ధి పనులకు సహకరిస్తున్న ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన ఆయన,ప్రజల సహకారంతో ప్రస్తుతం ప్రారంభించిన పనులను రాబోయే ఆరు నెలల్లో పూర్తి చేస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు.సాయిబాబా గుడి వరకు చేపడుతున్న పనులు పూర్తయ్యాక 100 ఫీట్ రోడ్ వరకు విస్తరణ పనులను కొనసాగిస్తామని వెల్లడించారు.ప్రజల ఆశీస్సులు,సహకారంతో పెనమలూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శవంతమైన అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సమాజానికి దిక్సూచి లాంటివాడు ఉపాధ్యాయుడు

### : తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



ఖమ్మం, నేటి శుభోదయ ::: సమాజానికి దిక్సూచి లాంటివాడు ఉపాధ్యాయులు అని తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఏన్కూరు మండల విద్యాశాఖ అధికారి, ఉపాధ్యాయ పత్రిక ప్రధాన సంపాదకులు పి నాగిరెడ్డి ఉద్యోగ విరమణ కార్యక్రమం అనుముల రామిరెడ్డి ఫంక్షన్ హాల్ నందు జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యాబోధన చేయడంతో పాటు అనేక సామాజిక అంశాలను కూడా బోధిస్తూ సమాజానికి దిక్సూచిగా పనిచేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఆదివారం ముత్తగూడెంలో అనుముల రామిరెడ్డి ఫంక్షన్ హాల్ లో జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగళరావు అధ్యక్షతన జరిగిన పాకనాటి నాగిరెడ్డి పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మంత్రివర్యులు పొంగులేటి మాట్లాడుతూ నాగిరెడ్డి ఉపాధ్యాయుడిగా తన విద్యుత్ధర్మాన్ని నెరవేర్చుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు పోరాడారు. నాగిరెడ్డికి ఉద్యోగ విరమణ మాత్రమే కానీ ఉద్యమ విరమణ ఉండదని, సమాజంలో సమస్యల పరిష్కారం కొరకు పనిచేయాలని కోరినారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో గత ప్రభుత్వం కన్నా ముందున్నట్లుగా చెప్పారు ఈ కార్యక్రమానికి హాజరైన ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి నాగిరెడ్డి కి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఉస్మానియా ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చింతకింద కాసీం మాట్లాడుతూ నేటి సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమైనదని సమసమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు నిజాయితీగా పనిచేయాలని ఉపాధ్యాయులు గ్రామీణ ప్రాంతంలోని పరిస్థితులకు తగ్గట్టుగా విద్యార్థుల మానసిక స్థాయిని అర్థం చేసుకొని గుణాత్మకమైన నాణ్యమైన విద్యను అందించాలని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర విద్య పరిరక్షణ కమిటీ బాధ్యులు ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా రంగము గత ఐదు సంవత్సరాల కాలం నుండి ప్రతి సంవత్సరము 6 నుండి 8 శాతం విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల నుండి దూరం అవుతా ఉన్నారని భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని ఇప్పటికైనా ప్రభుత్వాలు మేల్కొని విద్యారంగానికి 15 శాతం బడ్జెట్ ను కేటాయించాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నే బోయిన తిరుపతి మాట్లాడుతూ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న రాష్ట్ర ఉద్యోగ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులకు సరి అయిన నిబంధనలను విడుదల చేసి కార్పోరేట్ వైద్యాన్ని అందించడం మంచిదే కానీ దాని పట్ల ఒక స్పష్టమైనటువంటి నిబంధనలను విడుదల చేసి హెల్త్ కార్డులు అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పిఆర్ సి ప్రకటించి పెండింగ్ డిఏ లను విడుదల చేయాలని, కేజీబీవీ లలో గురుకులాల్లో గిరిజన ఆశ్రమ పాఠశాలలో కాంట్రాక్టు విధానాన్ని రద్దుచేసి మినిమం టైమ్స్ స్కేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి వి మనోహర్ రాజు మాట్లాడుతూ నాగిరెడ్డి పదవి విరమణ అనంతరం సామాజిక కార్యక్రమాలు తెలంగాణ ప్రోగ్రెస్ టీచర్స్ ఫెడరేషన్ సంఘ నిర్మాణంలో కీలకంగా పనిచేసి సంఘ పటిష్టతకు దోహద పడాలని నాగిరెడ్డి ని కోరారు.ఎస్ జిపిఎటి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి పరిశ పుల్లయ్య మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయ ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను అన్నింటిని ఒకేసారి విడుదల చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘం బాధ్యులు ఎస్ విజయ్, వై పద్మ, రావుల రమేష్, రాష్ట్ర కౌన్సిలర్స్ కె వెంకటేశ్వర్లు, వీరబాబు, ముత్తయ్య, జిల్లా కమిటీ బాధ్యులు సంధ్యారాణి, ఉమాదేవి, జి మల్లయ్య, ఆకుల నాగేశ్వరరావు, హనుమంతరావు, భావసన్, జి వెంకటేశ్వర్లు, యాకూబ్ పాషా, వివిధ మండలాల కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# పవన్ కళ్యాణ్ పై తప్పుడు ప్రచారాలు చేస్తే తరిమి తరిమి కొడతాం

### విశాఖ జిల్లా జనసేన నాయకుడు రాజు గౌడ్ యాత హెచ్చరిక

### కొద్దిరోజులుగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వారిపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు



( నేటి శుభోదయ : మే 31 ) విశాఖపట్నం జిల్లా ఆంధ్రప్రదేశ్‌లో కొందరు మరియు తెలంగాణ ప్రాంతంలో ఫేక్ జర్నలిస్టులు, ఫేక్ తెలంగాణ ఉద్యమకారులు... టీవీల్లో ప్రెస్ మీట్ లో హల్ చల్ చేస్తున్నారు.. వారికి సమైక్యాంధ్ర ఉద్యమకారులుగా ఆంధ్రా యూనివర్సిటీ నుంచి మరియు విశాఖ జిల్లా నుంచి.. హెచ్చరిక.. ఇకపై తప్పుడు ప్రచారాలు చేస్తే ప్రెస్మీట్లో కాదు ప్రజలు తరిమి తరిమి కొడతామని.. ఖబర్దార్.విశాఖపట్నం జగదాంబ జంక్షన్ లో గల కార్యాలయంలో జరిగిన సమావేశంలో రాజు గౌడ్ యాత మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ వారి వ్యక్తిత్వం శిఖరం వంటిదని.. నీతికి,నిజాయితీకి, ప్రజా సేవకి మారుపేరు పవన్ కళ్యాణ్ వారిని.. అటువంటి పవన్ కళ్యాణ్ వారిని రాజకీయంగా ఎదుర్కోలేక కొద్దిరోజులుగా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని.ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పవన్ కళ్యాణ్ అనేక సేవా కార్యక్రమాలు చేశారని గుర్తుపెట్టుకోవాలని.. తెలంగాణ నాయకులు ఇష్టం వచ్చినట్టు పవన్ కళ్యాణ్ పై తప్పుడు ప్రేలాపనలు పేరుతున్నారని.. వాటిని తీవ్రంగా ఖండిస్తున్నాం... ఇటువంటివారు ప్రజా ఉద్యమంలో కొట్టుకుపోతారని... పవన్ కళ్యాణ్ జోలికి వస్తే తెలుగు రాష్ట్రాల అగ్నిగుండం అవుతాయని హెచ్చరించారు.

# "దాతృతంలో మిన్న "గొర్రెల శ్రీధర్"



తాడేపల్లిగూడెం మే 31 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ)::: తాడేపల్లిగూడెం పాతూరు 12వ వార్డు కి చెందిన చవ్వాకుల దుర్గా వెంకట రమణ ఇటువలె స్వర్గస్తులైనారు. తెలుగుదేశం పార్టీ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ గొర్రెల శ్రీధర్ సోమవారం వెంకటరమణ గృహానికి వెళ్లి రమణ కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తనవంతు సాయంగా వారి కుటుంబానికి 25000/-రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు ఎరుబండి సతీష్, దాట్ల జగన్నాథరాజు, శ్రీరాముల నాగేశ్వరరావు, దూసనపూడి కృష్ణ ప్రసాద్, బలుసులమ్మ గుడి ఆలయ కమిటీ చైర్మన్ శ్రీరంగం అంజి బాబు, నీలం సురేష్, చింతన్న, ప్రసాద్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఆవిర్భావానికి సర్వం సిద్ధం..!

### జూన్ 1వ తేదీ నుంచి విశాఖపట్నం రైల్వే జోన్..



( నేటి శుభోదయ : మే 31 విశాఖపట్నం ) ఏపీ ప్రజల చిరకాల స్వప్నమైన 'దక్షిణ కోస్తా రైల్వే జోన్' విశాఖపట్నం కేంద్రంగా ప్రారంభం కానుంది. జూన్ 1 నుంచి అమల్లోకి రానున్న ఈ కొత్త జోన్ ఏర్పాటుకు రైల్వే బోర్డు సన్నాహాలు చేస్తోంది. అనుబంధ జోన్లు, డివిజన్ల పరిధిలో ఆదివారం సెలవును రద్దు చేసి, ఉద్యోగులను విధులకు హాజరుకావాలని ఆదేశాలు జారీ చేశారు. కొత్త జోన్ పరిధిలోకి వచ్చే గుంతకల్లు, గుంటూరు, విజయవాడ డివిజన్ల డీఆర్ఎంలు విశాఖకు వస్తున్నారు. పాలనాపరమైన కార్యకలాపాల కోసం బాలాజీ కిరణ్ను సీపీఆర్వోగా నియమించారు.

# నూతన వస్త్ర బహూకరణ వేడుక

కానుకలు పంపిన ఎంపీ



ఏలూరు, నేటి శుభోదయ ::: ఏలూరు జిల్లా పెదవేగి మండలం రాట్నాలకుంట వాస్తవ్యులు బలుసు సాయికృష్ణ, గౌతమి దంపతుల ప్రథమ కుమార్తె హన్విత నూతన వస్త్ర బహుకరణ వేడుక ఆదివారం రాట్నాలకుంట లోని అన్నపూర్ణ మినీ ఏసీ కళ్యాణ మండపం నందు వైభవంగా జరిగింది. ఈ వేడుకకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తరపున ఆయన కార్యాలయ ప్రతినిధులు హాజరై చిన్నారి అస్మితను ఆశీర్వదించి “మహేష్ అన్న కానుక” అందజేశారు.

## దాత శాయన గాంధీ ఆర్థిక సహకారంతో ఉచిత మంచినీరు పంపిణి



గుడివాడ, మే 31 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ) పాదచారుల దాహార్తిని తీర్చేందుకు ఉచిత మంచినీటి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని గుడివాడ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తెలిపారు. ఆదివారం స్థానిక ఏలూరు రోడ్ లోని డి.వి.ఎస్.కాంప్లెక్స్ దగ్గర ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ క్యాంప్ నిర్వహించిన అనంతరం మాట్లాడారు.సాయన విజయలక్ష్మి జ్ఞాపకార్థం శాయన గాంధీ ఆర్థిక సహాయంతో మంచినీటి పంపిణి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమమునకు మాజీ గవర్నర్ సానకా సుబ్బారావు, ఎలక్ట్ గవర్నర్ ఎం. సి. హెచ్. నారాయణ రెడ్డి, ఎం. వీరశేఖర్, సాయన గాంధీ, సి.హెచ్. మల్లిక్, పూర్వాధ్యక్షుడు డి. వి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వైద్యో నారాయణో హరి అన్న మాటకు నిలువుటద్దం డా కోటిరెడ్డి

అట్టహాసంగా చింతూరు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా కోటిరెడ్డి ఉద్యోగ విరమణ సన్మాన సభ. ఉద్యోగ జీవితం మొత్తం ప్రజా సేవకే అంకితం,ఆయన సేవలు చిరస్మరణీయం.
చేసిన సేవలు మొత్తం ఏజెన్సీ గిరిజన ప్రాంతంలోనే.
ప్రజలకు ఆరాధ్య దైవంగా డా కోటిరెడ్డి సేవలు ,నిత్యం ప్రజలకు అందుబాటులోనే ఆయన జీవితం.
సన్మాన సభలో ఆయన సేవలు కొనియాడిన వ్యక్తులు.
పదవీ విరమణ సన్మాన సభలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్,ఐటిడిఎ పీ ఓ శుభం నోక్వాల్, ఏ ఎస్పీ బొడ్డు హేమంత్.
ముఖ్య అతిథిగా పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డా తెల్లం వెంకట్రావు.



చింతూరు డివిజన్ నేటి శుభోదయ:పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కేంద్రం లో ఐటిడిఎ కార్యాలయంలో చింతూరు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ గా సేవలు అందించి ఆదివారం పదవీ విరమణ పొందిన డా కోటిరెడ్డి పదవి విరమణ సన్మాన సభ చాలా అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పోలవరం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్,చింతూరు ఐటిడిఎ పీఓ శుభం నోక్వాల్,చింతూరు ఏ ఎస్పీ బొడ్డు హేమంత్ అలాగే ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు తదితరులు ఈ కార్యక్రమానికి హాజరైననారు. పాల్గొన్న ముఖ్య అతిథులు అందరూ ఆయన ఉద్యోగ రీత్యా చేసిన సేవలను కొనియాడారు. ఆయన చేసిన ఉద్యోగ కాలం మొత్తం ఏజెన్సీ ప్రాంతంలో నే నిర్వర్తించారు. మానవసేవే మాధవసేవ గా ఆయన సేవలు ఉండేవి.ఏజెన్సీ ప్రాంతంలో కాకుండా పాత ఉమ్మడి ఖమ్మం జిల్లాలో డా కోటిరెడ్డి అంటే తెలియని వారు ఉండరు. రోగులను ఆయన చూసే ప్రేమ, ఆప్యాయత ఆయన ఇచ్చే బరోసా లోనే సగం రోగం నయం అవుతుంది అనడంలో అతిశయోక్తి లేదు. నిత్యం ప్రజలతోనే ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తి అని అటు ప్రజల్లో అధికారుల్లో ఉండే నమ్మకం. ఆయన చేసిన సేవలు మరువలేనివి. కేవలం ఒక్క నెలలోనే 500 డెలివరీ ఆపరేషన్లు చేసిన ఘనత ఆయనకే సొంతం అంటూ ఆయన చేసిన సేవలను సన్మాన సభలో పాల్గొన్న అతిథులు అందరూ ఆయన సేవల్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి సాంబశివరావు,అలాగే జిల్లా స్థాయిలో పనిచేసే వైద్య సిబ్బంది,డివిజన్ స్థాయి రాజకీయ నాయకులు,పత్రిక విలేకరులు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## శబరి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో డా కోటిరెడ్డి కి ఘన సన్మానం



చింతూరు డివిజన్ నేటి శుభోదయ:పోలవరం జిల్లా చింతూరు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ గా విధులు నిర్వహించి ఆదివారం పదవీ విరమణ పొందిన డా కోటిరెడ్డి సన్మాన కార్యక్రమం ఆదివారం చింతూరు ఐటిడిఎ కార్యాలయంలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక చింతూరు శబరి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో డా కోటిరెడ్డి దంపతులను ఘనంగా శాలువా కప్పి పుష్ప గుచ్ఛం ఇచ్చి సన్మానించారు. ఆయన చేసిన సేవలు కు గాను ఆయన్ని సన్మానించినట్లు ప్రెస్ క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు తెలిపారు. ఆయన ఏజెన్సీ ప్రాంతంలో చేసిన సేవలు మరువలేనివి అని నిత్యం ఆయన జీవితం ప్రజలకే అంకితం చేశారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎస్కె జానీ,కార్యదర్శి ప్రేమ్ నాథ్,ఉపాధ్యక్షుడు సత్య,సభ్యులు బెజవాడ నాగేంద్ర కుమార్,నక్క రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య విద్య కు ప్రాధాన్యత ఇవ్వాలి



వైస్ ఛాన్సలర్ రమేష్ రెడ్డి ఖమ్మం, నేటి శుభోదయ ::: వైద్య విద్య కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి అని కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కే రమేష్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మమత మెడికల్ కాలేజ్, డెంటల్ కాలేజ్, నర్సింగ్ కాలేజ్ గ్రాడ్యుయేషన్ డే మమత క్యాంపస్ నందు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాళోజి నారాయణ రావు హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కే.రమేష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మమత మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంస్థలు భవిష్యత్తులో మరింత పురోగతి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పువ్వాడ జయశ్రీ, పువ్వాడ నరేన్,ప్రిన్సిపాల్స్ అనురాధ,వెంకటేశ్వర్లు,వైష్ణవి తదితరులు పాల్గొన్నారు. అనంతరం అతిథిలను ఘనంగా సన్మానించారు.

# నేటి పరిస్థితుల్లో “శుద్ధమైన ఆహారం” అనేది ప్రశ్నార్థకంగా మారుతోంది.!!

## ఫుడ్ ఇన్స్పెక్టర్స్ ఎక్కడ



( నేటి శుభోదయ : మే 31 విశాఖపట్నం ) నగరం లో పారిశ్రామిక ప్రాంతంలో , గాజువాక ప్రాంతంలో ఫాస్ట్ ఫుడ్స్, హోటల్స్ నూడుల్స్,బిర్యానీ సెంటర్స్ స్వీట్ స్టాల్స్ ముఖ్యం.. ప్రజారోగ్యంతో పనిలేదు..!సిబ్బంది కొరత వల్ల ఆలస్యంగా స్పందిస్తున్న ఫుడ్ సేఫ్టీ యంత్రాంగం..!మనిషి ఆరోగ్యంగా జీవించాలంటే గాలి, నీరు ఎంత ముఖ్యమో... నాణ్యమైన ఆహారం కూడా అంతే అవసరం. కానీ నేటి పరిస్థితుల్లో “శు ద్ధమైన ఆహారం” అనేది ప్రశ్నార్థకంగా మారుతోంది. బియ్యం నుంచి నూనె వరకు... పాలు నుంచి నీళ్ల వరకు... కూరగాయల నుంచి పిల్లల పోషకాహార ఉత్పత్తుల వరకు కల్తీ, నాణ్యత లోపాలు, కాలం చెల్లిన ఉత్పత్తుల స్వీట్ స్టాల్స్ లో కల్తీ కెమికల్స్ స్వీట్స్ లో ఎక్కువ గా కలుపుతున్నారు,విక్రయాలు పెరుగుతున్నాయన్న ఆరోపణలు ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. అధిక లాభాల కోసం కొందరు వ్యాపారులు ప్రజల ప్రాణాలనే పణంగా పెడుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పట్టణాలు, నగరాల్లో సూపర్ మార్కెట్ సంస్కృతి వేగంగా విస్తరించింది. ప్రజలు నమ్మకంతో పెద్ద దుకాణాల్లో కొనుగోళ్లు చేస్తున్నారు. “బ్రాండెడ్ స్టోర్లో అమ్మేది నాణ్యమైన వస్తువులే” అనే భావనతో పిల్లల ఆహారం నుంచి ఆరోగ్య ఉత్పత్తుల వరకు కొనుగోలు చేస్తున్నారు. అయితే అదే నమ్మకాన్ని కొందరు వ్యాపారులు లాభాల కోసం దుర్వినియోగం చేస్తున్నారన్న ఆరోపణలు తాజాగా వెలుగులోకి వస్తున్న ఘటనలతో బలపడుతున్నాయి. ముఖ్యంగా కాలపరిమితి ముగిసిన ఆహార పదార్థాలు కూడా షెల్ఫ్ లపై కనిపించడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఇటీవల నగరంలోని సూపర్ మార్కెట్లో కాలం చెల్లిన “పీడియా ష్యూర్” పిల్లల పోషకాహార పౌడర్ విక్రయం వెలుగులోకి రావడం కలకలం రేపింది. ఒక వినియోగదారు ఈ విషయాన్ని గుర్తించి ఫిర్యాదు చేయడంతో ఘటన బయటపడింది. అయితే ఫిర్యాదు వచ్చిన వెంటనే స్పందించాల్సిన ఫుడ్ సేఫ్టీ అధికారులు దాదాపు ఐదు రోజుల తర్వాత తనిఖీలు నిర్వహించడం ఇప్పుడు మరిన్ని అనుమానాలకు తావిస్తోంది. అప్పటికే సంబంధిత స్టాక్ తొలగించబడిందా.. లేక దాచిపెట్టారా.. అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. తనిఖీల్లో ఎటువంటి కాలం చెల్లిన ఉత్పత్తులు బయటపడకపోవడంతో వినియోగదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. “ఫిర్యాదు వచ్చిన వెంటనే తనిఖీలు జరిగి ఉంటే అసలు నిజాలు బయటపడేవి” అని ప్రజలు అంటున్నారు. ఇదే విషయమై మీడియా ప్రశ్నించగా... ఫుడ్ సేఫ్టీ అధికారి “సిబ్బంది కొరత వల్ల వెంటనే తనిఖీలు నిర్వహించలేకపోయాం” అని సమాధానం ఇవ్వడం విమర్శలకు దారితీసింది. ప్రజల ప్రాణాలకు సంబంధించిన అంశాల్లో కూడా సిబ్బంది కొరత సాకుగా చెప్పడం ఎంతవరకు సమంజసమని వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా చిన్నారులకు సంబంధించిన పోషకాహార ఉత్పత్తుల విషయంలో నిర్లక్ష్యం మరింత ప్రమాదకరం, పిల్లల ఎదుగుదలకు ఉపయోగించే జేబీ ఫుడ్, పాలపొడులు, హెల్త్ డ్రింక్స్, సప్లిమెంట్లు కాలం కొనుగోలు చేస్తుంటారు. అలాంటి ఉత్పత్తులు చెల్లిన తర్వాత విక్రయిస్తే పిల్లల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. వాంతులు, విరేచనాలు, జీర్ణ సమస్యలు, అలర్జీలు, ఇన్ఫెక్షన్లు, పోషకాహార లోపాలు వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని చెబుతున్నారు. దీర్ఘకాలంగా ఇలాంటి పదార్థాలు వినియోగిస్తే శారీరక ఎదుగుదలపైనా ప్రభావం పడవచ్చని వైద్యులు హెచ్చరిస్తున్నారు.ఇప్పుడు ప్రధానంగా వినిపిస్తున్న ప్రశ్న ఒక్కటే... “కాలం చెల్లిన వస్తువులు షెల్లపైకి ఎలా వస్తున్నాయి పెద్ద సూపర్ మార్కెట్లలో స్టాక్ మేనేజ్మెంట్, ఎక్స్పైర్ చెకింగ్, రిటర్న్ సిస్టమ్ వంటి పద్ధతులు ఉండాలి. ఉద్యోగులు ప్రతిరోజూ వస్తువుల గడువు తేదీలు పరిశీలించి గడువు ముగిసిన వాటిని తొలగించాలి. అయినప్పటికీ కాలం చెల్లిన వస్తువులు విక్రయానికి ఉండటం చూస్తే ఇది కేవలం నిర్లక్ష్యమా..లేక ఉద్దేశపూర్వకంగా పాత స్టాకు విక్రయించే ప్రయత్నమా..? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇక ఫుడ్ సేఫ్టీ యంత్రాంగం పనితీరుపై కూడా తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రతి జిల్లాలో ఫుడ్ సేఫ్టీ శాఖ ప్రత్యేకంగా పనిచేస్తున్నప్పటికీ మార్కెట్లలో కాలం చెల్లిన ఉత్పత్తులు కనిపిస్తుండటం అధికారుల తనిఖీలు ఎంతవరకు సమర్థవంతంగా జరుగుతున్నాయన్న ప్రశ్నను లేవనెత్తుతోంది. నగరాల్లో వందలాది సూపర్ మార్కెట్లు, కిరాణా దుకాణాలు, మెడికల్ షాపులు పనిచేస్తున్నా... ప్రజల చేతికి కాలం చెల్లిన వస్తువులు చేరుతున్నాయంటే పర్యవేక్షణలో లోపాలున్నాయన్న అభిప్రాయంవంటి ఉత్పత్తులను వ్యక్తమవుతోంది. కొంతమంది వ్యాపారులు తనిఖీల సమాచారం ముందుగానే తల్లిదండ్రులు తెలుసుకుని... కాలం చెల్లిన స్టాక్ను తాత్కాలికంగా దాచిపెట్టి తర్వాత మళ్లీ విక్రయాలకు నమ్మకంతో ఉంచుతున్నారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి.





ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ చట్టం ప్రకారం కాలపరిమితి ముగిసిన ఆహార పదార్థాల విక్రయం తీవ్రమైన నేరం. ఇందుకు భారీ జరిమానాలు, లైసెన్స్ రద్దు, క్రిమినల్ కేసులు, జైలు శిక్షలు విధించే అవకాశం ఉంది. అయితే అమలు విషయంలో మాత్రం నిర్లక్ష్యం కనిపిస్తోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చిన్న వ్యాపారులపై చర్యలు తీసుకున్నట్లు చూపిస్తూ... పెద్ద సూపర్ మార్కెట్ల విషయంలో మాత్రం అధికారులు సాఫ్ట్ కార్నర్ చూపుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇలాంటి ఘటనలు వెలుగులోకి వచ్చిన తర్వాత కూడా కేవలం హెచ్చరికలతో సరిపెడితే.... మరింతమంది వ్యాపారులు ఇదే మార్గంలో నడిచే ప్రమాదం ఉందని వినియోగదారుల సంఘాలు హెచ్చరిస్తున్నాయి. అందుకే ప్రభుత్వం, ఫుడ్ సేఫ్టీ శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నగరంలోని అన్ని సూపర్ మార్కెట్లలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి... కాలం చెల్లిన స్టాక్ను స్వాధీనం చేసుకోవాలని కోరుతున్నారు. అలాగే బాధ్యులపై కేసులు నమోదు చేసి... భారీ జరిమానాలు విధించాలని, అవసరమైతే లైసెన్సు కూడా రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇక ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా పిల్లలకు సంబంధించిన ఆహార పదార్థాలు కొనుగోలు చేసే సమయంలో తయారీ తేదీ, కాలపరిమితి తేదీ, ప్యాకింగ్ స్థితి, కంపెనీ సీల్, నిల్వ విధానం వంటి అంశాలను తప్పనిసరిగా పరిశీలించాలని చెబుతున్నారు. కొనుగోలు చేసినప్పుడు బిల్ తీసుకోవడం కూడా చాలా ముఖ్యమని అధికారులు సూచిస్తున్నారు. భవిష్యత్తులో ఫిర్యాదు. చేయాలంటే బిల్ కీలక ఆధారంగా ఉపయోగపడుతుంది. ఒకవేళ కాలం చెల్లిన ఆహార పదార్థం పల్ల ఎవరికైనా ప్రాణాపాయం జరిగితే... దానికి బాధ్యత ఎవరిది..? షాప్ యజ మానిదా..? సప్లయర్దా..? డిస్ట్రిబ్యూటర్దా..? లేక తనిఖీలు చేయాల్సిన అధికారు లదా..? అనే ప్రశ్నలు ఇప్పుడు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి. ప్రాణ నష్టం జరిగిన తర్వాత ఎలాంటి పరిహారం ఇచ్చినా ఆ కుటుంబానికి జరిగిన నష్టం తిరిగి పూడ్చలేమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డబ్బే లక్ష్యంగా మారిపోయిన ఈ కాలంలో కనీస మానవత్వం కూడా కనిపించకపోవడం బాధాకరం. పెద్దల ఆరోగ్యంతో పాటు అమాయక చిన్నారుల ప్రాణాలతో వ్యాపారం చేయడం మరింత దారుణం. ప్రభుత్వం, ఫుడ్ సేఫ్టీ శాఖ, వినియోగదారుల సంఘాలు, ప్రజలు అందరూ కలిసి అప్రమత్తంగా ఉంటేనే ఇలాంటి ఘటనలకు అడ్డుకట్ట పడుతుంది. లేకపోతే లాభాల కోసం ప్రాణాలపై వ్యాపారం కొనసాగుతూనే ఉంటుంది. ఇప్పటికైనా అధికారులు మేల్కొని కఠిన చర్యలు తీసుకుంటారో.. లేక మరో ప్రమాదం జరిగే వరకు చూస్తూ ఉంటారో.. చూడాలి.

## ఏలూరు శ్రీనన్న కుటుంబాన్ని పరామర్శించిన ఏలూరి



ఖమ్మం, నేటి శుభోదయ :::తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల సంఘం రాష్ట్ర నేత ఏలూరి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను ఆదివారం ప్రకాశం జిల్లా పర్చూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు పరామర్శించారు. ఇటీవల త్రుటిలో తప్పించుకున్న ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. తొలుత శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇరువురు పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ బస్సు ప్రమాద బాధితులను పరామర్శించిన రవాణా మంత్రి మండిపల్లి



( నేటి శుభోదయ మే : 31) విశాఖపట్నం గాజువాకలో జరిగిన ఆర్టీసీ బస్సు ప్రమాదంలో గాయపడిన బాధితులను ఆదివారం ఉదయం రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆసుపత్రిలో పరామర్శించారు. క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, వారికి అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్గ్రేషియా అందజేయనున్నట్లు ప్రకటించారు.బాధిత కుటుంబాలకు ప్రభుత్వం, ఆర్టీసీ అండగా ఉంటాయని మంత్రి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా ప్రజా రవాణా అధికారి బి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు

## “మజ్జిగ చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయం ఎంపీటీసీ సభ్యుడు సూరిబాబు”.



పెంటపాడు మే 31 (అవినాష్ మారంపూడి నేటి-శు భోదయ)::: ఎండలు ఎక్కువగా ఉండటంవల్ల పాదచారులకు దాహార్తిని తీర్చడం అభినందనీయమని వైసీపీ నాయకులు, ఎంపిటిసి సభ్యులు రెడ్డి సూరిబాబు అన్నారు. సోమవారం కాలేజీ సెంటర్లో క్రీ పృథ్వి కుమార్ రెడ్డి సౌజన్యంతో ఈరోజు పాదచారులకు దాహార్తిని తీర్చేందుకు మజ్జిగను ఏర్పాటు చేసి ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా రెడ్డి సూరిబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సహాయం చేసే దానగుణం అలవాటు చేసుకుని ప్రజల దాహార్తిని తీర్చడం అభినందనీయమని పృథ్వి రెడ్డి ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆయన కోరారు .ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మరియు రెడ్డి యువజన సంఘం నాయకులు మాజీ ఉపసర్పంచ్ కొవ్వూరి ప్రసాద్ రెడ్డి, నల్లిమిల్లి విజయానంద రెడ్డి (అంజి), వెలగల శ్రీనివాసరెడ్డి, బర్ల జయ రాంబాబు, బందారు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# బడి ఈడు పిల్లలందరినీ బడిలో చేర్పించండి

పోలవరం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్.

కూనవరం మండలం లో తేకులొద్ది గిరిజన గ్రామంలో కలెక్టర్ విస్తృత పర్యటన.



పోలవరం జిల్లా ప్రతినిధి (నేటి శుభోదయ)బడి పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా బడి ఈడు పిల్లలు అందరిని తప్పకుండా దగ్గర్లో ఉన్న పాఠశాలలలో జాయిన్ చేయాలని పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం కూనవరం మండలం టేకు లొద్ది గ్రామం లో పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్, చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి శుభం నొక్వాల్ పర్యటించారు. బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో జాయిన్ చేసే విధంగా వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో పర్యటించారు. ఈ సందర్భంగా పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ మాట్లాడుతూ బడి పిలుస్తుంది అనే కార్యక్రమం ద్వారా బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో జాయిన్ చేసే విధంగా అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో జాయిన్ చేసే విధంగా ఎక్కడికక్కడ విద్యాశాఖ అధికారులను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో ఐదు సంవత్సరాలు దాటిన బాల బాలికలను ప్రభుత్వ పాఠశాలలలో జాయిన్ చేయాలని అదేవిధంగా బడి బయట ఉన్న పిల్లలను అదేవిధంగా పాఠశాలలో చదువుతూ మధ్యలో మానేసిన పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలలో జాయిన్ చేయాలని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థికి ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను బోధించుచున్నామని అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బట్టలు, బెల్టు, షూస్, పుస్తకాలు ఇవ్వడం జరుగుతుందని విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు.

### కలెక్టర్ కు పలు సమస్యలు విన్నవించినా గ్రామస్తులు:



పలు సమస్యలు పై తేకులొద్ది గ్రామస్థులు కలెక్టర్ దినేష్ కుమార్ కు విన్నవించుకున్నారు. అంగన్వాడీ కేంద్రానికి మరమ్మతులు చేయించాలని, మా గ్రామంలోని సూర్యగర్ ద్వారా సోలార్ ఏర్పాటు చేయాలని, మా గ్రామంలోని గిరిజనులకు సాగు చేసుకుంటున్న భూములకు ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు మంజూరు చేయాలని, పూర్తిస్థాయిలో త్రాగునీరు ఏర్పాటు చేయాలని, మా గ్రామంలోని గ్యాస్ కనెక్షన్లు ఏర్పాటు చేయాలని అదేవిధంగా మా గ్రామంలో ప్రజలకు చర్మవ్యాధులు వచ్చుచున్నాయని ప్రత్యేక మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు జిల్లా కలెక్టర్ వారి దృష్టికి తీసుకురాగా జిల్లా కలెక్టర్ వారు వెంటనే స్పందించి స్కిన్ డిసీజ్ నివారణకు ప్రత్యేక మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అదేవిధంగా గ్రామానికి సంబంధించిన సమస్యలు సంబంధిత అధికారులతో సంప్రదించి సమస్యలు పరిష్కారానికి తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. ముందుగా బడుపిలుస్తుందని కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని కొన్ని వీధులలో జిల్లా కలెక్టర్ వారు, ప్రాజెక్ట్ అధికారి వారు పర్యటించి ఆ గ్రామంలోని పిల్లల తల్లిదండ్రులకు, పిల్లలకు చదువుపై అవగాహన కల్పించడం జరిగింది. జిల్లా కలెక్టర్ వారి వెంట తాసిల్దార్ ధర్మేందర్, గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇ మురళి,ఎంపీడీవో జగన్నాథం, మండల విద్యాశాఖ అధికారి లక్ష్మీనారాయణ, సహాయక గిరిజన సంక్షేమ శాఖ అధికారి శంకర్ వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..



## మంత్రాలయం, గాజువాక ఘటనలపై వైఎస్ జగన్ దిగ్భ్రాంతి



తాడేపల్లి : మంత్రాలయం, గాజువాక ఘటనలపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ రెండు వేర్వేరు ఘటనలో పలువురు మృత్యువాత పడటంపై వైఎస్ జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రాలయం తుంగభద్ర నదిలో ఈతకు దిగిన ఘటనలో ఐదుగురు, గాజువాక రోడ్డు ప్రమాదంలో ముగ్గురు ప్రాణాలు కోల్పోవడంపై వైఎస్ జగన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 'తుంగభద్ర నదిలో మునిగి ఐదుగురు మృతిచెందడం విషాదకరం. ఈతకు వెళ్లి ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా' అని వైఎస్ జగన్ సంతాంప వ్యక్తం చేశారు. ఇక గాజువాక రోడ్డుప్రమాదంలో ముగ్గురు మృత్యువాత పడటంపై వైఎస్ జగన్ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు వైఎస్ జగన్. ఈ ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని, మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని వైఎస్ జగన్ కోరారు. కాగా, మంత్రాలయం వద్ద తుంగభద్ర నదిలో ఈతకు వెళ్లి ఐదుగురు గల్లంతైన సంగతి తెలిసింద. మంత్రాలయంలోని బంంధువుల ఇంట్లో జరిగే సత్యనారాయణ స్వామి పూజకు బంధువులు హాజరయ్యారు. పూజ అయిపోయిన తర్వాత సమీపంలో ఉన్న తుంగభద్ర నదికి వెళ్లారు వారు. వారిలో ఆరుగురు ఈత కొట్టడం కోసం దిగగా, వారిలో ఆదోనికి చెందిన అపర్ణ ముందుగానే సురక్షితంగా బయటకొచ్చేసింది. మిగతా ఐదుగురు నదిలో చిక్కుకుపోయి గల్లంతయ్యారు. అక్కడ నీటి లోతు ఎంత ఉందో అంచనా వేయలేక పోవడంతో ప్రమాదం చోటు చేసుకుని ఐదుగురు గల్లంతయ్యారు. వీరి కోసం తీవ్ర గాలింపు చర్యలు చేపట్టినా ఫలితం లేకుండా పోయింది. వారంతా విగత జీవులుగా మిగిలిపోయారు. ఈ విషాద ఘటనలో ఇద్దకు హైదరాబాద్‌కు చెందిన యువన్ చంద్ర, సతీష్‌లుగా గుర్తించగా మరో ఇద్దరిని మంత్రాలయంకు చెందిన రాఘవేంద్ర, ధనులుగా గుర్తించారు, ఉరవకొండకు చెందిన సంధ్య అనే యువతి కూడా ఉంది. మరొకవైపు ఈరోజు(ఆదివారం, మే 31) ఉదయం గాజువాకలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీని ఆర్టీసీ బస్సుఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు మహిళలు, ఒక పురుషుడు ఉన్నారు. పలువురికి గాయాలు కాగా, వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. రాజమండ్రి నుంచి పార్వతీపురం వెళ్తుండగా ఈ ఘటన జరిగింది.

## కేసులకు, బెదిరింపులకు భయపడం



తాడేపల్లి: కేసులకు, బెదిరింపులకు తాను బెదిరిపోనని మాజీ మంత్రి విడదల రజిని అన్నారు. ఆదివారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో 'చంద్రబాబు మోసానికి' రెండేళ్లు పేరిట పార్టీ సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో మహానాడు సాక్షిగా అబద్ధాలు,మహిళలకు చేసిన మోసంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా విడదల రజిని మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే వేధింపులు.. సూపర్ సిక్స్ హామీని గాలికొదిలేశారు. వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెచ్చిన మెడికల్ కాలేజీని అమ్మకానికి పెట్టారు. రాష్ట్రంలో ఆరోగ్యశ్రీని ఆటకెక్కించారు. చంద్రబాబు మోసాలు,అన్యాయాల్ని ప్రజల్లోకి తీసుకెళ్దాం. బాబును భూస్థాపితం చేయడం మహిళలకే సాధ్యం'అని అన్నారు

## 'బడేభాయ్ చెప్పినట్టు రేవంత్ నడుస్తున్నట్లు కనిపిస్తోంది'



సిద్ధిపేట: ఉచిత విద్యుత్ కరెంట్ విషయంలో బడేభాయ్ చెప్పినట్టు సీఎం రేవంత్ నడుస్తున్నట్లు కనిపిస్తోంది. డిస్కంల విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నది వేరు.. వాస్తవం వేరని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఆదివారం (మే29) సిద్ధిపేటలో ఆయన మీడియాతో మాట్లాడారు. 24గంటల విద్యుత్ ఇవ్వడం కోసమే రైతు డిస్కం ఏర్పాటు చేశామని సీఎం రేవంత్ అంటున్నారు. కానీ వాస్తవం ఏంటంటే? రైతు డిస్కంతో 24 గంటల ఉచిత విద్యుత్ రానే రాదు. రైతు డిస్కం రైతులకు ఉరి తాడుగా మారబోతుంది. లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల పాలిట రైతు డిస్కం శాపంగా మారుతుంది. మేం పద్దతిగా ఆధారాలతో మాట్లాడుతాం. రేవంత్ రెడ్డిలా బట్ట కాల్చి మీద వేయం. ఆర్పీడీసీఎల్ ఏర్పాటుతో కనీసం ఏడు గంటల కరెంట్ కూడా రాదు. 13గంటలకు మించి రైతులకు కరెంట్ రావడం లేదు. రైతులకు మూడు గంటలు కరెంట్ చాలు అని కోదండరెడ్డి మాట్లాడుతున్నారు. గుజరాత్‌లో రైతులకు ఏడుగంటలే కరెంట్ ఇస్తున్నారు. 24 గంటల ఉచిత విద్యుత్ ఇచ్చే ఓట్లు అడుగుతానని రేవంత్ చెప్పాలి. రేవంత్ ప్రభుత్వం 24 గంటల ఉచిత విద్యుత్‌కు మంగళం పాడింది. టీజీఆర్పీడీసీఎల్ థర్మల్ పవర్ ఇవ్వరట.. సోలార్ పవర్ మాత్రమే ఇస్తారట. బడేభాయ్ చెప్పినట్టు రేవంత్ నడుస్తున్నట్లు కనిపిస్తోంది. వరద వచ్చినప్పుడే ప్రాజెక్టులు నింపుకోవాలి' అని వ్యాఖ్యానించారు.

## ఆగని యుద్ధం.. ఆర్థిక మాంద్యంలోకి ప్రపంచం?!




వాషింగ్టన్ : పశ్చిమాసియాలో శాంతి ఒప్పందాల ప్రయత్నాలు విఫలమవడంతో అమెరికా-ఇరాన్ మధ్య యుద్ధ మేఘాలు మరింత కమ్ముకున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన కఠిన షరతుల నేపథ్యంలో ఈ సంక్షోభం మరింత సుదీర్ఘంగా సాగేలా కనిపిస్తోంది. కీలకమైన హర్మూజ్ జలసంధి మూసివేత భయాలు, ఇంధన ధరల పెరుగుదల వల్ల ప్రపంచ దేశాలు తీవ్ర ఆర్థిక మాంద్యం దిశగా అడుగులు వేస్తున్నాయని అంతర్జాతీయ నిపుణులు హెచ్చరిస్తున్నారు. పశ్చిమాసియాలో శాంతి ఒప్పందం దిశగా కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. తాము ఎలాంటి అణు ఆయుధాలను తయారు చేయబోమని ఇరాన్ అంగీకరించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. శనివారం రాత్రి తన కోడలు లారా ట్రంప్ నిర్వహించిన 'ఫాక్స్ న్యూస్' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. 'నాకు కావలసిన ఒకే ఒక్క గ్యారెంటీ, ఇరాన్ అణు ఆయుధాలను తయారు చేయకూడదు. అందుకు వారు అంగీకరించారు, ఇది చాలా ఆసక్తికరమైన విషయం' అని పేర్కొన్నారు. మరోవైపు, న్యూయార్క్ టైమ్స్, యాక్సియోస్ మీడియా సంస్థల కథనాల ప్రకారం.. శాంతి ఒప్పందం పేరిట ట్రంప్ ఇరాన్‌కు అత్యంత కఠినమైన నిబంధనలతో కూడిన కొత్త ప్రతిపాదనలను పంపారు. అయితే ఈ కొత్త షరతుల కారణంగా పశ్చిమాసియాలో అధికారికంగా యుద్ధం ముగింపు, హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవడానికి పట్టే మరింత సమయం పట్టే అవకాశం ఉందని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. పశ్చిమాసియాలో యుద్ధ ముగింపు ఒప్పందంలో భాగంగా 'లెబనాన్'ను కూడా చేర్చాలని ఇరాన్ పట్టుబడుతోంది. ఇజ్రాయెల్ దళాలు దక్షిణ లెబనాన్‌లోకి 30 కిలోమీటర్ల మేర చొచ్చుకెళ్లి దాడులను తీవ్రం చేసిన నేపథ్యంలో ఇరాన్ ఈ డిమాండ్ తెరపైకి తెచ్చింది. దీంతో పాటు వ్యాపార పరంగా అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధి గుండా వెళ్లే ఓడలపై ఇరాన్ ఎలాంటి పన్నులు వసూలు చేయకూడదని ట్రంప్ ప్రతిపాదించగా, అలాంటి నిబంధన ఏదీ ఒప్పందంలో లేదని ఇరాన్ మీడియా సంస్థ 'ఫార్స్' కొట్టిపారేసింది. అంతేకాకుండా, సదరు జలసంధిపై తమ పూర్తి సార్వభౌమాధికారాన్ని చాటే బిల్లును ఇరాన్ పార్లమెంట్ త్వరలోనే ఆమోదించబోతోందని స్పష్టం చేసింది. తమ అణు కార్యక్రమంపై అమెరికాతో కీలక చర్చలు ప్రారంభించడానికి ముందే, గతంలో అమెరికా స్తంభింపజేసిన తమ 12 బిలియన్ డాలర్ల ఆస్తులను తక్షణమే విడుదల చేయాలని ఇరాన్ డిమాండ్ చేసింది. అదే సమయంలో, ఇరాన్ దగ్గర ఉన్న శుద్ధి చేసిన యురేనియంను నాశనం చేస్తామంటూ ట్రంప్ మునుపు చేసిన వ్యాఖ్యలను ఇరాన్ అధికారిక వర్గాలు తోసిపుచ్చాయి. ట్రంప్ వాదనలపై టెహ్రాన్ (ఇరాన్) మొదటి నుంచి సందేహాలు వ్యక్తంచేస్తుండటంతో, కీలక ప్రాధాన్యతల విషయంలో ఇరు పక్షాల మధ్య ఇంకా చాలా వ్యత్యాసాలు కొనసాగుతున్నట్లు నిపుణులు భావిస్తున్నారు.

# ఈడి-మోడీ మిలాఖత్!



'రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవా' అన్నట్లు, బీజేపీ అనుకోవాలేగానీ ఏదైనా చేస్తుందన్నది పాతపడిన విద్యే. ఎన్ఐఏ, ఈడి, ఐటి, సిబిఐ వంటి సంస్థలను ఎగదోసి వ్యతిరేకించే ప్రతిపక్ష నేతల నివాసాలపై దాడులు చేయిస్తుంది. అరెస్టులు చేసి జైల్లో పెడుతుంది. మీడియా, సంస్థల్ని కూడా ఇదే తీరుగా బెదిరింపులకు గురిచేస్తుంది. కేరళం తాజా మాజీ ముఖ్యమంత్రి, సీపీఐ(ఎం) అగ్రనేత పినరయి విజయన్ ఇంటితోపాటు కుటుంబ సభ్యుల నివాసాలపై బుధ వారం నాడు పన్నెండు చోట్ల ఈడి సోదాలు చేసింది. అదేమి పట్టుకుందో, ఏం వెలికితీసిందో తెలియదు. కానీ, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకత్వంలోని యుడిఎఫ్ కూటమి విజయన్ ప్రభుత్వంపై చేయని ఆరోపణ లేదు. ఎంతగా దిగజారిందంటే 'ఆయన్ను ఎందుకు అరెస్టు చేయటం లేదు?' స్వయంగా రాహుల్గాంధీ ప్రశ్నించటాన్ని కేరళం పౌరులు చూశారు. బీజేపీతో సీపీఐ(ఎం) కుమ్మక్కు అయినందునే ఆ పని చేయలేదని దుష్ప్రచారం చేశారు. ఒక కల్లుగీత కార్మిక కుటుంబంలో పుట్టిన విజయన్ పోరాట వీరుడు, మచ్చలేని నేత. కన్నూరు జిల్లాలో శ్రామికుల తరఫున కమ్యూనిస్టులు నిర్వహించిన మహత్తర పాత్ర యావత్ ప్రపంచానికి తెలుసు. యువకుడిగా కష్టజీవుల కోసం నిలిచిన నాటి నుంచి విజయన్పై జరగని దాడి లేదు.అనేక సార్లు ప్రాణాలు తీసేం దుకు చూసిన శక్తులు ఇప్పుడు పరువు తీసేందుకు ఈ దాడి చేయించాయని వేరే చెప్పనవసరం లేదు. కన్నూరు ప్రాంతంలో ఒక వైపు కాంగ్రెస్, మరోవైపు ఆరెస్సెస్ మూకలు నిత్యం కమ్యూనిస్టులను అణచివేసేందుకు చేసిన యత్నాలను స్వయంగా ఎదుర్కొన్ననేత విజయన్, బీజేపీతో చేతులు కలుపుతారా? సూర్యుడి మీద ఉమ్మివేస్తే వేసినవారి మీదే పడుతుంది. గతంలో మంత్రిగా చేసినపుడు విజయన్ మీద కాంగ్రెస్ నేతలు చేసిన ఆరోపణలు ఒక్కటీ రుజువు కాలేదు. పోరుబాటలో మడమ తిప్పకుండా ముందుకు పోతున్న విజయన్కు కేసులు కొత్తకాదు, ఈ దాడులతో ఆయన ప్రతిష్ట మసకబారేదీ లేదు. జర్మన్ గోబెల్స్ మాదిరి కాంగ్రెస్ నేతల దిగజారుడు ప్రచారం, బీజేపీ ఆచరణ వెనుక పెద్ద కుట్రేదాగి ఉందని ఇప్పుడు ఈ సోదాలు తేటతెల్లం చేశాయి. నిజంగా బీజేపీతో చేతులు కలిపి ఉంటే ఈడి దాడులు జరిగేవా? బుర్రలో గుజ్జున్న ప్రతి ఒక్కరూ నేడు ఆలోచిస్తున్నారు. దేశంలో, వివిధ రాష్ట్రాల్లో కాంగ్రెస్ అవకాశవాద, దిగజారుడు రాజకీయాల గురించి చెప్పనవసరం లేద. మద్యం కుంభకోణం పేరుతో తప్పుడు కేసు పెట్టి ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రివాల్, మంత్రులను నెలల తరబడి జైల్లో పెట్టినపుడు బీజేపీ ఆరోపణలకు కాంగ్రెస్ వంతపాడింది. అలాంటి పార్టీ కేరళంలో తమకు రాజకీయ ప్రత్యర్థిగా ఉన్న సీపీఐ(ఎం) నేతలపై తప్పుడు ఆరోపణలు చేయటంలో ఆశ్చర్యం లేదు. ఇలాంటి పార్టీ ఇండియా కూటమిలో పెద్ద పక్షంగా ఉండి బీజేపీకి పరోక్షంగా సాయం చేయటం తప్ప ఆ కూటమిని ముందుకు తీసుకుపోతుందా! విజయన్పై దాడిని ఎంకె స్టాలిన్, కేజ్రివాల్, తేజస్వీ యాదవ్, డి.రాజా వంటి ఎందరో ఖండించారు. ఈడి మీద దాడికి పాల్పడ్డారనే పేరుతో మూడు వందల మంది సీపీఐ(ఎం) కార్యకర్తలు, అభిమానుల మీద కేరళం కాంగ్రెస్ ప్రభుత్వం కేసులు పెట్టి అనేక మందిని అరెస్టులు చేసింది. అయినప్పటికీ కార్యకర్తలు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు తెలిపారు. ఈడి దాడులతో కేరళం నివ్వెరపోయింది. అసలు ఆ సంస్థ ముందుగా తమకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని రాష్ట్ర డిజిపి చెప్పటం రాష్ట్ర ప్రభుత్వాన్ని కాపాడే నాటకం తప్ప మరొకటి కాదు. అదే గనుక నిజమైతే కాంగ్రెస్ నేతలు కేంద్ర సంస్థ చర్యను ఎందుకు తప్పుపట్టలేదు. ఇంతకూ విజయన్పై దాడి ఎందుకు చేసినట్లో తెలుసా! కేవలం కోటీ 72లక్షల రూపాయల మేరకు అవినీతి జరిగిందనే పేరుతో చేసిన దాడులు. విజయన్ కుమార్తె వీణ అనేకమంది మాదిరే బెంగళూరులో ఎక్సా లాజిక్ కన్సల్టెన్సీ అనే ఒక చిన్న కంపెనీ పెట్టుకున్నారు. 2017 నుంచి 2020 వరకు ఆ కంపెనీ ఒక ప్రభుత్వ సంస్థకు సాఫ్ట్వేర్ సేవలను అందించి నందుకు ఈ నగదు పొందిందన్నది ఆరోపణ. ఇప్పుడా కంపెనీ అసలు ఎలాంటి కార్య కలాపాలు నిర్వహించటం లేదు. అవినీతి డబ్బు చేతులు మారిందని గతంలో కాంగ్రెస్ ఆరోపించింది, ఇప్పుడు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఒకరు ఈడికి ఫిర్యాదు చేశారు. కంపెనీని మూసివేసిన ఆరేండ్ల తరువాత ఈడి దాడులు చేసింది. దీనర్థం ఇప్పుడు చేయవద్దని కాదు, జనం సొమ్ము ఎంతైనా సరే విచారణ జరపాల్సిందే. లావాదేవీలన్ని చట్టబద్దంగానే జరిగాయి గనుక వాటిని దాచేందుకేమీ ఉండదు. ఎందరో ఘరానా పెద్దలు, కార్పొరేట్ల అధిపతులు, వందలు, వేల కోట్ల రూపాయల కుంభ కోణాలకు పాల్పడి ఎలా తప్పించుకుంటున్నారో తెలిసిందే. అలాంటి వారు బీజేపీలో చేరినా, ఆ పార్టీకి ఎన్నికల బాండ్లో, మరోపేరుతోనో వందల కోట్లు నిధులు ఇచ్చినా 'వాషింగ్ పౌడర్ నిర్మా' తంతు తెలిసిందే. రెండోసారి అసోం సీఎం హిమంత బిశ్వశర్మ కాంగ్రెస్నేతగా ఉండగా బీజేపీ పెట్టిన చార్జిషీటు గురించి, ఇప్పుడు బెంగాల్ బీజేపీ సీఎంగా పీఠమెక్కిన సువేందు అధికారి గురించి స్వయంగా మోడీ చేసిన అవినీతి ఆరోపణల గురించి ఏ కేంద్ర దర్యాప్తు సంస్థా ఎలాంటి దాడులు చేయలేదు.అందుకే ఏనుగులు దూరే కంతలను వదలి దోమలు దూరేవాటి దగ్గర కూర్చున్నట్లుగా ఈడి తీరు ఉంది!

# ఎండ ప్రచండం



తెలంగాణ రాష్ట్రంలో ఈసారి మండుటెండలు మరణ మృదంగాన్నీ సృష్టిస్తు న్నాయి. అనేక జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 'సీవియర్ హీట్వేవ్' నమోదు చేస్తున్నాయి. చాలాచోట్ల ఎండ వేడి తట్టుకోలేక జనాలు పిట్టల్లా రాలుతున్నారు. ఒకరోజు యాభై ఒక మంది, మరుసటి రోజు ఇరవై రెండు మంది, ఇంకోరోజు ముప్పయి మంది, ఇలా ఈ మూడు రోజుల లెక్కల్ని వింటేనే గుండె తరుక్కుపోతోంది. మృతులు వందకు పైగా దాటడం తీవ్ర విషాదకరం. ఉదయం పనికెళ్లిన మనిషి సాయంత్రానికి శవంగా ఇంటికి రావడం, 'కొద్దిసేపట్లో వస్తా'నని బయలుదేరిన తండ్రి దారిలోనే కుప్పకూలడం విచారకరం. ఇలాంటి దారుణమైన పరిస్థితుల్లో పొద్దంతా చెమటోడిస్తేగానీ ముద్ద నోట్లోకి వెళ్లని శ్రమజీవుల సంగతేమిటి? ఈ వేసవిలో వారి బతుకు చిత్రం ఒక్కసారిగా ఆందోళనకరంగా మారింది. ఇంట్లో ఉంటే పూట గడవదు, బయటకు వెళ్తే మరణం తప్పదన్న దుస్థితి ఎదురైతే వారు ఎవరికి చెప్పుకోవాలి? వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్, నిజామాబాద్, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో నలభై ఆరు డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. పెద్దపల్లి జిల్లాలో నలభై ఏడు డిగ్రీలు అత్యధికం. భారత వాతావరణ శాఖ (ఐఎండి) ఖమ్మం, ములుగు, భూపాలపల్లి, భద్రాద్రి జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీచేసింది. ఉదయం తొమ్మిది గంటలకే జనం బయట అడుగుపెట్టడం లేదు. మధ్యాహ్నం అయితే గ్రామాలు ఖాళీ అవుతున్నాయి. పట్టణాల్లో రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. కానీ పొలాల్లో పనిచేస్తున్న రైతులు, భవన నిర్మాణ కార్మికులు, ఉపాధి కూలీలు ఈ ఎండల్లో కుప్పకూలుతున్న దయనీయ స్థితి నెలకొంది. ఎందుకంటే, పేదరికం వారిని ఇంట్లో ఉండనివ్వదు. ఆకలి వాళ్లను ఎండలోకి నెట్టేస్తోంది. చివరకు అదే ఎండ వారి ప్రాణాలను కూడా మింగేస్తోంది. ఈ విపత్కర పరిస్థితులకు కారణాలను విశ్లేషిస్తే ఒకటి ఎల్నినో ప్రభావం, రెండోది కార్పొరేట్ల ధనదాహం. పసిఫిక్ మహాసముద్రంలో ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల ప్రపంచ వ్యాప్తంగా వాతావరణ మార్పులు సంభవిస్తున్నాయి. భారత దేశంలో ముఖ్యంగా దక్షిణ రాష్ట్రాల్లో తీవ్రమైన వేడి తరంగాలు నమోదవు తున్నాయి. కానీ, ప్రకృతి ఒక్కటే కాదు. చెట్ల నరికివేత, చెరువుల మాయం, కాంక్రీట్ నగరాల పెరుగుదల, పచ్చదనం తగ్గిపోవడం కూడా ఈ వేడిని మరింత భయంకరంగా మార్చేస్తున్నాయి. అయితే, ఈ వినాశనంలో పాలకవర్గాల పాత్ర ప్రధానం. లాభాల కోసం ప్రకృతిని విచక్షణా రహితంగా దోచుకుంటున్న కార్పొరేట్ విధానా లు, వాటికి అనుగుణంగా రూపొందుతున్న ప్రభుత్వ నిర్ణయాలే పర్యావరణ సంక్షోభాన్ని అసలు కారణాలు. వేలాది ఎకరాల అడవిని ఆదానీ, అంబానీ లాంటి ప్రయివేటు కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తున్నారు. వారేమో ఖనిజ సంపదకోసం లక్ష?లాది చెట్లను నరికేస్తున్నారు. దీంతో అడవులు కనుమరుగవుతున్నాయి. ఇంకా, గనుల తవ్వకాలు, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, భారీ పరిశ్రమలు, పారిశ్రామిక కారిడార్లు, ప్రత్యేక ఆర్థిక మండలాల కోసం లక్షల ఎకరాల భూమి వినియోగిస్తున్నారు. ఇదే వాతావరణ సమతుల్యతను దెబ్బతీసి భూమి ఉష్ణోగ్రతలను పెంచుతోంది. ఏడాదికేడాది ఎండలు పెరుగుతున్నా, ప్రభుత్వాల సిద్ధత మాత్రం పాత స్థాయిలోనే ఉంది. అత్యంత బాధాకరమైన విషయం ఏమిటంటే? వడదెబ్బతో చనిపోతున్న వాళ్లలో ఎక్కువ మంది పేదలే. ఏసీ గదుల్లో ఉండేవాళ్లు కాదు. రోజు పనిచేసి కుటుంబాన్ని పోషించుకునే రైతులు, కూలీలు, ఆటోడ్రైవర్లు. ఇప్పుడు చనిపోయిన వారిలో కూడా వారే ఎక్కువ. అంటే ఈ మరణాలకు కారణం కేవలం సూర్యుడి వేడి కాదు, సామాజిక అసమానత కూడా అందులో దాగుంది. అయినా, పర్యావరణం గురించి ఎవరూ మాట్లాడటం లేదు. ఒకప్పుడు గ్రామాల్లో పెద్దపెద్ద చెట్లు ఉండేవి. ఇపుడు వాటి స్థానంలో సిమెంట్ గోడలు వచ్చాయి. పట్టణాల్లో బస్టాపులకు సరైన షెడ్లు కూడా లేవు. చలివేంద్రాలు కనిపించడం కూడా అరుదు. ఇప్పటికైనా ప్రభుత్వాలు మేల్కోవాలి. పట్టణాభివృద్ధి పేరుతో చెట్లను నరికి వేసి, తర్వాత 'హరితహారం' పేరుతో మొక్కలు నాటితే సరిపోదు. పర్యావరణాన్ని కాపాడకుండా ఈ వేడి సంక్షోభం తగ్గదు. చెరువులు,పార్కులు, పచ్చదనం పెరగాలి. అందుకు బృహత్తర కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో అమలు చేయాలి. ఎందుకంటే, దేశమే కాదు, మన రాష్ట్రమూ ప్రమాదకర అంచున నిలబడి ఉంది. ఎండలు ప్రతిసంవత్సరం వచ్చేవే. కానీ,గతేడాదితో పోలిస్తే ఈ సారి మరణాలు రెట్టింపు పెరిగాయి. ఈ ఒక్కో మరణం వెనుక కుటుంబ శోకం, దాని వెనుక పిల్లల ఆర్తనాదాలు ఉన్నాయి. ఇప్పటివరకు చనిపోయిన వారి కుటుంబాలను ప్రకృతి విపత్తుల కింద ప్రభుత్వాలు ఆదుకోవాలి. ఇది ప్రకృతి, పాలన కలిపి సృష్టించిన సంక్ష?ోభం. దీనికి అడ్డుకట్ట వేయకుంటే, రోజురోజుకూ వార్తల్లో మరణాల సంఖ్య మారుతుంది. కానీ, పేదల ఇళ్లలో వినిపించే ఏడుపు మాత్రం అలాగే ఉంటుంది. ఇది ఇలాగే కొనసాగితే భవిష్యత్తు తరాలు ప్రభుత్వాలను క్ష?మించవు.

# నీచత్వానికి నీరాజనమా!




ధర్మం, సనాతనం, హిందూ, సంస్కృతి అని నిత్యం గొంతు చించుకుని, కాషాయ జెండాలతో, కండువాలతో చెలరేగుతూ తిరుగుతున్న వాళ్ల గుంపు మనిషే కదా ఇతనూ! ఎందుకింత అరాచకం! హిందూరాష్ట్రం ఏర్పడాలని కోరుకుంటున్నది ఇందుకోసమేనా? ఎవరూ మాట్లాడరేమి? సంఘీయులుగానీ, బీజేపీ నాయకులుగానీ, ప్రభుత్వ పెద్దలు, యోగులు, పీఠాధిపతులు ఏమీ మాట్లాడరు. కనీసంగానైనా ఖండించరు. అదే ఇంకొక మతవ్యక్తి చేస్తే మాత్రం వీరంగం వేస్తారు. సిగ్గుండాలి. ఇలాంటి ఊరేగింపులు చేయటానికి, వాటిని చిత్రీకరించి సోషల్ మీడియాలో పెట్టడానికి! వాళ్లేమి చేస్తున్నారో అర్థమవుతోందా! దేశంలోని కోట్లాది మంది హిందువుల పేరు చెప్పుకుని, ఆ పేరు పెట్టుకుని మానవత్వానికే మచ్చ తెస్తున్న వీరి ఆగడాలను చూస్తూ ఊరుకుంటే, అవి కొనసాగుతూనే ఉంటాయి. అది ఉత్తరప్రదేశ్ లోని ఘజియాబాద్. అక్కడి జైలు వెలుపల పెద్దఎత్తున హిందూవాహిని సమూహం గుమిగూడి పెద్ద పెద్దగా అరుస్తూ నినాదాలిస్తున్నది. అందరూ కాషాయ కండువాలతో, జెండాలతో ఉన్నారు. జై కొడుతున్నారు. జైలు నుండి బయటకు వచ్చిన ఒక వ్యక్తిని వాళ్లు భుజాల మీదకు ఎత్తుకుని ఊరేగింపు తీస్తున్నారు. సంబరాలు చేసుకుంటున్నారు. అతను ఆనందోత్సాహాలలో ఊరేగుతున్నాడు. అతని పేరు సుశీల్ ప్రజాపతి. హిందూ యువ వాహిని మాజీ నేత. ఇతడేం స్వాతంత్ర్య సమరయోధుడు కాదు. లేదా ప్రజల సమస్యలపై పోరాడి జైలుకు వెళ్లలేదు. లేదా గొప్ప క్రికెట్లో వరల్డ్ కప్ మోసుకొచ్చినోడు కాదు. ఒక లైంగికదాడి నిందితుడు. బెయిల్పై విడుదలయిన సందర్భం అది. జైలు తలుపుల నుంచి బయటికి అడుగుపెట్టగానే పూలమాలలతో స్వాగతం పలికారు సహచరులు. హిందూవాహిని నేతలు. ఈ దృశ్యాలను వీడియో తీసి మరీ సోషల్ మీడియాలో పెట్టడంతో అది వైరల్ గా మారింది. ఒక హేయమైన నేరానికి పాల్పడిన వ్యక్తికి ఈ విధంగా హీరోలా స్వాగతం పలకడంపై అనేక మంది ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కానీ కాషాయాన్ని ధరించి అధికారం చేస్తున్న అక్కడి ముఖ్యమంత్రి యోగీ కానీ, మంత్రులు కానీ ఏమీ మాట్లాడటం లేదు. ఇంతకీ ఈ సుశీల్ ప్రజాపతి చేసిన ఘనకార్యమేమంటే, ఘజియాబాద్ కే చెందిన 'లా' చదువుతున్న విద్యార్థినికి, మాయమాటలు చెప్పి ఓ ఫ్లాటుకు తీసుకువెళ్లి, మత్తుమందు ఇచ్చి లైంగిక వేధింపులకు పాల్పడినట్లు, చంపుతానని బెదిరించినట్లు 2025 ఆగస్టులో కేసు నమోదయింది. ఆరోపణలు రుజువు కావడంతో పోలీసులు ఆయన్ను అరెస్టు చేసి జైలుకు పంపారు. తొమ్మిది నెలల తర్వాత మే నెల 17న ఆయనకు బెయిల్ మంజూరయింది. ఇలాంటి ఘటనలు హిందూవాహినికి కొత్తేమీ కాదు. 2017లో బరేలీలో కూడా లైంగికదాడి నేరంపై జైళ్లకు వెళ్లారు. జై హిందూ నినాదాలు చేసిన మన రాష్ట్రంలో బండి భగీరథ్ కూడా ఇదే ఆరోపణలతో జైల్లో ఉన్న విషయం మనకు తెలుసు. ఇలాంటి ఉత్సవ సన్నివేశాలు ఇంతకు ముందు కూడా జరిగాయి. బిల్కిస్ బానోపై లైంగికదాడి, కుటుంబ సభ్యుల హత్యకేసులో శిక్షపడిన నేరస్తులను విడుదల చేసినప్పుడు కూడా ఇదే హిందూ పేరు పెట్టుకున్న సంస్థలు వారిని పూలదండలతో సత్కరించిన దౌర్భాగ్య సంఘటనను చూశాం. అంతేకాదు మహిళలపై, మైనరు బాలికలపై లైంగికదాడి, జర్నలిస్టు హత్య కేసులో జైల్లో ఉన్న డేరా బాబాకు పెరోల్ ఇవ్వడం, బయట అతనికి నీరాజనాలు పలకడం చూస్తూనే ఉన్నాం కదా! అలాగే ఆశారాం బాబా జైల్లోనే ఉన్నాడు. వీళ్లంతా నీతి, ధర్మం అంటూ ప్రవచనాలు పలికేవాళ్లే. వీళ్లలాంటి వాళ్లు ఇంకో మతంలో ఉంటే 'లవ్ జిహాద్' అని మొత్తం మతాన్ని ద్వేషించే ప్రచారం చేస్తారు. కానీ హిందూవాహిని పేరుతో చలామణి అవుతున్న వీళ్లు చేస్తున్న ఈ నీచ పనులకు సంబంధించి విషయాలపై ఒక్క ఖండన కూడా చేయరు. అంటే సమర్థిస్తున్నట్లే కదా! అన్యాయం అని తెలిసినా ఎవరూ ఎందుకు మాట్లాడటం లేదు. మహిళలకు, అమ్మాయిలకు ఇవ్వాల్సిన గౌరవం, వ్యక్తుల ఆరాధనలో కొట్టుకుపోతోందా! ఆడవాళ్లు ఆదిపరాశక్తులని, దేవతలని, మా సంస్కృతిలో వారిని పూజిస్తామని చెప్పే మాటలన్నీ అబద్ధాలుగా నిలుస్తున్నాయి. వేల ఏండ్ల సంస్కృతి, నాగరి కతలుగా చెప్పే వీరి విలువల ప్రయాణం చాలా దారుణంగా కనపడుతోంది. గతంలో కంటే ఇదంతా ఈ పదేండ్లలో మహిళలపై దాడులు, లైంగికదాడులు, హత్యలు విపరీతంగా పెరిగాయని నేర గణాంకాలు వివరిస్తున్నాయి. దేశ పాలకులు ఒట్టి నినాదాలివ్వడం కాదు, మహిళల భద్రతకు కావలసిన చర్యలు తీసుకోవడం చాలా ముఖ్యం.

# గ్యాడ్జెట్స్?:

## ఫుట్ మసాజర్.. దీంతో కండరాలు.. మెడ నొప్పులు ఇట్టే తగ్గుతాయి..




రెగ్యులర్?గా వాకింగ్? చేసేవాళ్లకు అప్పుడప్పుడు పాదాల్లో నొప్పి వస్తుంటుంది. అలాంటప్పుడు దీనిపై కాసేపు నిలబడితే చాలు.. నిమిషాల్లో ఉపశమనం కలుగుతుంది. మిక్సెన్? అనే కంపెనీ ఈ ఆటోమెటిక్? ఎలక్ట్రిక్ ఫుట్ మసాజర్?ని మార్కెట్?లోకి తీసుకొచ్చింది. ఇది వైబ్రేట్అవుతూ పాదాలకు వేడిని ఇస్తుంది. దానివల్ల నొప్పి తగ్గడంతోపాటు రక్త ప్రసరణ కూడా పెరుగుతుంది. వైబ్రేషన్? లెవల్?ని అడ్జస్ట్ చేసుకోవచ్చు. పాదాలు చిన్నగా ఉన్నా, పెద్దగా ఉన్నా సౌకర్యవంతంగానే ఉంటుంది. ఈ మసాజర్?లో ఈఎంఎస్? టెక్నాలజీ వాడారు. అది కండరాల నొప్పి తగ్గించడంలో సాయపడుతుంది. ఇది పోర్టబుల్? సైజులో ఉండడమే కాకుండా ఫోల్డబుల్? డిజైన్?తో వస్తుంది. మడతపెట్టుకుని ఎక్కడికైనా తీసుకెళ్లొచ్చు. ధర : రూ. 1,999

### మెడ నొప్పికి..

ఈ మధ్య కాలంలో డెస్క్ జాబ్? చేసే చాలామంది నడుము, వెన్ను నొప్పితో బాధపడుతున్నారు. గంటల తరబడి ఆఫీసుల్లో కూర్చోవడం వల్ల మెడ నొప్పి కూడా కామన్? అయిపోయింది. అలాంటి వాళ్లు ఈ మసాజర్?ని వాడితే నొప్పి నుంచి కాస్త ఉపశమనం పొందొచ్చు. ఫ్లిక్సీపై అనే కంపెనీ ఈ మసాజర్?ని తీసుకొచ్చింది. దీంతో నడుము, భుజాలు, మెడ భాగంలో మసాజ్? చేసుకోవచ్చు. దీనికి ఆరు మసాజ్ హెడ్స్? ఉంటాయి.

మసాజ్? చేసుకునే పార్ట్?ని బట్టి మోడ్స్? మార్చుకోవాలి. మెడ నొప్పిని తగ్గించేందుకు ప్రత్యేకంగా రూపొందించిన ప్రొఫెషనల్ మసాజర్ ఇది. ఇందులో హీట్ ఫంక్షన్ కూడా ఉంది. రెండు హీట్ కంప్రెస్ సెట్టింగ్స్? ఉన్నాయి. దీన్ని ఆన్? చేసిన 10 నిమిషాల్లో మసాజ్? పూర్తి చేసి ఆటోమెటిక్?గా ఆఫ్? అవుతుంది. ఇది రీచార్జబుల్ లిథియం-అయాన్ బ్యాటరీతో పనిచేస్తుంది. కాబట్టి ఉపయోగించిన ప్రతిసారి కరెంట్?కి ప్లగ్ చేయాల్సిన అవసరం లేదు. ఒకే చార్జ్?పై 70-80 నిమిషాల వరకు మసాజ్ చేస్తుంది. ధర : రూ. 1,499



## చిట్టి పొట్టి స్వీట్స్.. పిల్లలైనా.. పెద్దలైనా సరదాగా హ్యాపీగా తినేవి ఇవే..

సమ్మర్? హాలిడేస్? కొనసాగు తున్నాయి. అమ్మా.. ఏదన్నా తింటానికి పెట్టు.. అంటూ పిల్లలు మారాం చేస్తుంటారు. కొందరైతే బయట పదార్థాలు తీసుకొచ్చి పెడతారు. అవి ఆరోగ్యానికి అంత మంచిది కాదని తెలిసినా .. పిల్లల గోల భరించలేక బయట దొరికే చిరుతిండ్లు తప్పడం లేదు. అలా కాకుండా ఇంట్లోనే వెరైటీగా చాక్లెట్లు, లాలీపాప్, క్యాండీలను తయారు చేసుకోవచ్చు. ఇప్పుడు ఎలా తయారు చేయాలో తెలుసుకుందాం .. . ఎంత వద్దన్నా... చాక్లెట్లు, లాలీపాప్, క్యాండీలను పిల్లలు తినకమానరు. మరి అలాంటప్పుడు, బయట మార్కెట్లో దొరికే వాటికన్నా, ఇంట్లో తయారు చేసినవి మేలు కదా. అలా ఇంట్లోనే తయారు చేస్తే పిల్లలకే కాదు... తల్లులకు కూడా థ్రిల్? గా ఉంటుంది. చేయాలని ఉన్నా... ఎలా చేయాలో తెలియకే చాలామంది ఆగిపోతారు. అలాంటివాళ్ల కోసమే ఈ రెసిపీలు. మరింకెందుకు ఆలస్యం... వెంటనే ట్రై చేయండి.



### చాకొలెట్? తయారీకి కావాల్సినవి

కొకొవా పొడి : రెండు కప్పులు
మైదా పిండి : పావుటీ స్పూన్
బట్టర్ (వెన్న) : ముప్పావు కప్పు
నీళ్లు : ఒక కప్పు
పాలు : ముప్పావు కప్పు
చక్కెర పొడి: పావు కప్పు

తయారీ విధానం: కొకొవా పొడిని బట్టర్ తో కలిపి మిక్సీలో గ్రైండ్ చేయాలి స్టవ్ వెలిగించి పెద్ద గిన్నెలో నీళ్లు వేడి చేయాలి. అందులో మరో చిన్నగిన్నె పెట్టి కొకోవా మిశ్రమాన్ని వేయాలి. రెండు, మూడు నిమిషాల వరకు కలుపుతూనే ఉండాలి. అందులో గోరువెచ్చని పాలు, చక్కెర పొడి, పిండి వేసి ఉండలు లేకుండా కలపాలి. మిశ్రమం మృదువుగా అయ్యాక చాకొలెట్ మౌల్డ్స్? లేదా ఫ్రిజ్ ఐస్? ట్రేలో వేయాలి. రెండు గంటల తర్వాత చాకొలెట్లను బయటికి తీసి, పిల్లలకు ఇవ్వండి సంతోషంగా తింటారు.



### గమ్మీ క్యాండీ తయారీకి కావాల్సినవి

జిలటిన్? షీట్స్? (మార్కెట్లో దొరుకుతాయి): ఆరు
నీళ్లు : అర కప్పు
చక్కెర : అర కప్పు
తా జా నిమ్మరసం : ఒక టేబుల్ స్పూన్
పండ్ల రసం (ఇష్టాన్ని బట్టి పండును ఎంచుకోవచ్చు): అరకప్పు

తయారీ విధానం: జెలటిన్ షీట్లను ఐదు నిమిషాల పాటు చల్లటి నీళ్లలో నానబెట్టాలి మరోవైపు స్టవ్ వెలిగించి పాన్ పెట్టాలి. అందులో మీకు నచ్చిన పండ్ల రసం... నీళ్లు, నిమ్మరసం వేసి కలపాలి. చక్కెర కూడా వేసి మరిగించాలి. మంటను తగ్గించి, చల్లటి నీళ్లల్లోంచి.. జిలటిన్ షీట్లను తీసి అందులో వేయాలి. రెండు నిమిషాల తర్వాత స్టవ్ మీద నుంచి దింపేయాలి. మిశ్రమాన్ని ఏదైనా గిన్నెలోకి తీసుకుని ఐదారు గంటల పాటు ఫ్రిజ్ లో పెట్టాలి. ఆ పెద్దసైజు క్యాండీని నచ్చిన ఆకారం, సైజులో కట్? చేసుకోవాలి. కావాలనుకుంటే వాటిపై పల్చగా నూనె రాసి చక్కెర పొడి దొర్లించవచ్చు.

### టూటీ ఫ్రూటీ తయారీకి కావాల్సినవి

పచ్చి బొప్పాయి: అర కిలో
నీళ్లు :ఏడు కప్పులు
చక్కెర: రెండు కప్పులు
వెనిల్లా ఎసెన్స్ : ఒక టీ స్పూన్
ఫుడ్ కలర్ (ఎరుపు, ఆరు పచ్చ, పసుపు రంగు): ఒక్కోటి నాలుగు చుక్కలు

తయారీ తయారీ విధానం: పచ్చి బొప్పాయి తొక్క తీసి ముక్కలుగా తరుగాలి. తరిగిన ముక్కల్ని నాలుగు కప్పుల నీళ్లలో అయిదు నిమిషాల పాటు ఉడికించాలి. బొప్పాయి ముక్కలు మెత్తగా కాకుండా కొద్దిగా ఉడికితే చాలు ... స్టవ్ వెలిగించి పాన్? పెట్టి మిగిలిన మూడు కప్పుల నీళ్లు పోయాలి. అందులో చక్కెర వేసి కలపాలి. లేత పాకం అయ్యేవరకు... అంటే దాదాపు పదిహేను నిమిషాల వరకు కలుపుతూనే ఉండాలి. తర్వాత దాంట్లో వెనిల్లా ఎసెన్స్, సగం ఉడికిన బొప్పాయి ముక్కలు వేయాలి. కొద్ది సేప య్యాక ముక్కలను మూడు విడివిడి గిన్నెలో తీసుకొని, ఒక్కోదాంట్లో ఒక్కో ఫుడ్ కలర్ వేయాలి. వాటిని పన్నెండు గంటలు అరబెట్టాలి. పిల్లలు, పెద్దలు.. ఎంతగానో ఇష్టపడే టూటీ ఫ్రేట్? రెడీ...

### లాలీపాప్? తయారీకి కావాల్సినవి

చక్కెర :ఒక కప్పు
కార్న్ సిరప్? (మార్కెట్లో దొరుకుతుంది) -:అర కప్పు,
నీళ్లు :పావు కప్పు
వెనిల్లా వెసిన్స్ : ఒకటీ స్పూన్
ఫుడ్ కలర్ (నచ్చినది) : తగినంత
పుల్లలు: సరిపడ

తయారీ విధానం: ఒక గిన్నెలో చక్కెర, కార్న్ సిరప్? నీళ్లు పోసి కలపాలి. స్టవ్ వెలిగించి ఆ గిన్నెను సన్నని మంటపై పెట్టాలి. మిశ్రమం చిక్కగయ్యే వరకు కలుపుతూనే ఉండాలి. అది మరుగుతున్నప్పుడు వెనిల్లా ఎసెన్స్, ఫుడ్ కలర్ వేసి బాగా కలిపి దింపేయాలి. ఆ మిశ్రమాన్ని లాలీపాప్ మౌల్డ్స్?, లేదా కాటన్ క్లాత్ మీద వేసి, పుల్లను మధ్యలో పెట్టి కొద్దిసేపు ఫ్రిజ్? లో పెట్టాలి. నోరూరించే రంగురంగుల లాలీపాప్ ను ఎవరైనా ఇష్టపడతారు.

## గెలాక్సీ ఎస్-25 ఎడ్జ్ ప్రీ-ఆర్డర్‌లను ప్రారంభించిన సామ్‌సంగ్




భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్‌సంగ్, ఈరోజు తమ విభాగాన్ని -నిర్వచించే గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్, సన్నని గెలాక్సీ ఎస్ సిరీస్ స్మార్ట్‌ఫోన్ కోసం ప్రీ-ఆర్డర్‌లను ప్రారంభించింది. శైలి మరియు బలాన్ని దృష్టిలో ఉంచుకుని రూపొందించబడిన గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్, స్థిరమైన టైటానియం బాడీలో ప్రీమియం, ప్రో-లెవల్ పనితీరు యొక్క కొత్త సమతుల్యతను తాకుతుంది. గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ ఎస్ సిరీస్ వారసత్వాన్ని అందిస్తుంది, ఐకానిక్ గెలాక్సీ ఏఐ -ఆధారిత కెమెరాను ఏకీకృతం చేస్తుంది, సౌకర్యవంతంగా పోర్టబుల్ పరికరంలో సృజనాత్మకత యొక్క కొత్త రంగాన్ని ఆవిష్కరిస్తుంది.

అసాధారణమైన రీతిలో సొగసైన మరియు బలమైన డిజైన్

సన్నని 5.8ఎంఎం చాసిస్‌తో, స్మార్ట్‌ఫోన్ డిజైన్‌లోని దాదాపు ప్రతి అంశాన్ని పునరావిష్కరించే ఇంజనీరింగ్ యొక్క అద్భుతమైన ప్రదర్శన , గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ . దీని మెరుగైన ఫ్రేమ్ బ్రిడ్జెస్ కేవలం 163 గ్రాముల వద్ద రూపుదిద్దుకోవటంతో పాటుగా పనిచేస్తాయి, గెలాక్సీ ఎస్ సిరీస్ యొక్క ఏకీకృత డిజైన్‌కు అనుగుణంగా ఉంటూనే సన్నటి స్మార్ట్‌ఫోన్‌లను తదుపరి స్థాయికి తీసుకువెళతాయి. దాని స్ట్రీమ్‌లైన్డ్ సిల్హౌట్, అసాధారణమైన స్థిరత్వం వస్తుంది. మెరుగ్గా వంగిన అంచులు మరియు దృఢమైన టైటానియం ఫ్రేమ్ రోజువారీ ఉపయోగం కోసం శాశ్వత రక్షణను అందిస్తాయి. ఇంజనీరింగ్ స్థిరత్వంను అందించే కొత్త గ్లాస్ సిరామిక్ ఆఫరింగ్ అయిన తాజా కార్నింగ్ గొరిల్లా గ్లాస్ సిరామిక్ 2, గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ లో ముందు డిస్‌ప్లే కోసం ఉపయోగించబడుతుంది.

### పాకెట్ చేయగల 200ఎంపి కెమెరాతో శక్తివంతమైన సృజనాత్మకత

గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ యొక్క సన్నటి మరియు తేలికపాటి డిజైన్ వినియోగదారులు ఎప్పుడైనా, ఎక్కడైనా చిరస్మరణీయ క్షణాలను ఒడిసిపట్టటానికి మరియు తమ సృజనాత్మకతను వ్యక్తీకరించడానికి సహాయపడుతుంది. 200ఎంపి వైడ్ లెన్స్ గెలాక్సీ ఎస్ సిరీస్ యొక్క ఐకానిక్ కెమెరా అనుభవాన్ని మెరుగు పరుస్తుంది, నైటోగ్రఫీని కొత్త స్థాయికి తీసుకువెళుతుంది. దాని అల్ట్రా-హై రిజల్యూషన్ దీనికి తోడ్పడుతుంది, వినియోగదారులు పెద్ద పిక్సెల్ పరిమాణంతో స్పష్టమైన షాట్‌లను తీయగలుగుతూనే చక్కటి ఫోటోలను పొందుతారు. తక్కువ-కాంతి వాతావరణంలో 40% కంటే ఎక్కువ మెరుగైన ప్రకాశంతో చిత్రాలను ఇది సంగ్రహిస్తుంది. 12ఎంపి అల్ట్రా-వైడ్ సెన్సార్ ఆటోఫోకస్‌ను కలిగి ఉంది, ఇది మరింత సృజనాత్మక సౌలభ్యం కోసం స్ఫుటమైన, వివరణాత్మక మాక్రో ఫోటోగ్రఫీకి శక్తినిస్తుంది. దుస్తులు లేదా మొక్కల కోసం పదునైన



వివరాలను నిర్ధారించడం మరియు పోర్ట్రెయిట్‌లలో సహజమైన, నిజమైన స్కిన్ టోన్ వంటి ప్రో-గ్రేడ్ మెరుగుదలలతో గెలాక్సీ ఎస్ 25 కోసం మెరుగుపరచబడిన అదే ప్రోవిజువల్ ఇంజిన్ నుండి గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ ప్రయోజనం పొందుతుంది. ఆడియో ఎరేజర్ మరియు డ్రాయింగ్ అసిస్ట్ వంటి అభిమానుల-ఇష్టమైన వాటితో సహా గెలాక్సీ ఏఐ -ఆధారిత ఎడిటింగ్ ఫీచర్‌లు అన్నీ గెలాక్సీ ఎస్ 25 సిరీస్ నుండి తీసుకురాబడ్డాయి.

### అల్ట్రా-స్లిమ్ స్మార్ట్ ఫోన్ లో గరిష్ట పనితీరు నైపుణ్యంగా అందుబాటులోకి తీసుకురావటం జరిగింది

గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ అనేది గెలాక్సీ కోసం స్నాప్ డ్రాగన్ 8 ఎలైట్ మొబైల్ ప్లాట్‌ఫామ్‌తో ప్రారంభించి ప్రీమియం పనితీరును అందించడానికి నిర్మించబడింది. క్వాల్ కామ్ టెక్నాలజీస్ , ఇంక్. ద్వారా అనుకూలీ కరించబడిన, చిప్‌సెట్ గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ యొక్క ఆన్-డివైస్ ఏఐ ప్రాసెసింగ్ సామర్థ్యాలకు శక్తినిస్తుంది మరియు రోజంతా విశ్వసనీయంగా వేగవంతమైన పనితీరును అందిస్తుంది. గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ నిరంతర ఉపయోగంలో కూడా చల్లగా ఉంటుంది, ఎందుకంటే ఇది ఇప్పుడు రి కాన్ఫిగర్ చేయబడిన వాపర్ ఛాంబర్ కలిగి ఉంటుంది, అయితే స్థిరమైన రీతిలో వేడి వెదజల్లడానికి వెడల్పుగా ఉంటుంది. గెలాక్సీ ఎస్ సిరీస్ యొక్క పనితీరు ప్రమాణాలకు అనుగుణంగా, గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ ప్రోస్కేలర్‌తో అధునాతనమైన మరియు సమర్థవంతమైన ఏఐ ఇమేజ్ ప్రాసెసింగ్‌ను కలిగి ఉంది, ఇది డిస్ప్లే ఇమేజ్ స్కేలింగ్ నాణ్యతలో 40% మెరుగుదలను అందిస్తుంది, అదే సమయంలో సామ్‌సంగ్ యొక్క అనుకూలీకరించిన మొబైల్ డిజిటల్ నేచురల్ ఇమేజ్ ఇంజిన్ ను కలుపుతుంది.

### గెలాక్సీ ఏఐతో విశ్వసనీయ సహచరుడు

దాదాపు ప్రతి టచ్‌పాయింట్‌లో గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ మా అత్యంత సహజమైన మరియు సందర్భోచిత మొబైల్ ఏఐ అనుభవాలను అందిస్తుంది. వినియోగదారులు తమ వ్యక్తిగత డేటా ఎల్లప్పుడూ సురక్షితంగా ఉంటుందని మనశ్శాంతితో వ్యక్తిగతీకరించిన, మల్టీమోడల్ ఏఐ సామర్థ్యాలను పొందుతారు.

విస్తృత గెలాక్సీ ఎస్25 సిరీస్‌ను ప్రతిబింబిస్తూ, గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ బహుళ యాప్‌లలో సజావుగా పనిచేసే ఏఐ ఏజెంట్‌లను ఏకీకృతం చేస్తుంది, పనులను మరింత సులభంగా పూర్తి చేయడానికి నిజమైన ఏఐ సహచరుడిగా సహాయపడుతుంది. గెలాక్సీ ఏఐ రోజువారీ దినచర్యలతో అను సంధానించడంలో కూడా మెరుగ్గా ఉంటుంది.

నౌ బ్రీఫ్ మరియు నౌ బార్ లో ఎక్కువ సౌలభ్యం కోసం , రోజువారీ ప్రయాణం, భోజనం మరియు మరిన్నింటి సమయంలో సహాయకరమైన రిమైండర్‌ల కోసం మూడవ పక్ష యాప్ ఇంటిగ్రేషన్‌లు ఉన్నాయి. గూగుల్‌తో గెలాక్సీ యొక్క లోతైన అనుసంధానం కారణంగా, గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ జెమిని యొక్క తాజా పురోగతులను మరింత మంది వినియోగదారులకు తీసుకువస్తుంది. ఉదాహరణకు, జెమిని లైవ్ యొక్క కొత్త కెమెరా , స్క్రీన్ షేరింగ్ సామర్థ్యాలతో, వినియోగదారులు తమ స్క్రీన్‌పై లేదా తమ చుట్టూ ఉన్న ప్రపంచంలో చూసే వాటిని జెమిని లైవ్‌కు చూపించవచ్చు, అదే సమయంలో లైవ్ సంభాషణలో దానితో సంభాషించవచ్చు.

గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ లో గెలాక్సీ ఏఐ ద్వారా అందించబడే అనుభవాలు కేవలం అనుకూలమైనవి మాత్రమే కాదు, అవి గోప్యతతో రూపొందించబడ్డాయి.

పరికరంలోని ఏఐ ప్రాసెసింగ్ సామ్‌సంగ్ నాక్స్ ద్వారా డేటాను సురక్షితంగా ఉంచుతుందని నిర్ధారిస్తుంది, హైపర్-వ్యక్తిగతీకరించిన మొబైల్ అనుభవాలు గోప్యతను ఎప్పుడూ త్యాగం చేయవని నిర్ధారించుకోవడానికి సామ్‌సంగ్ యొక్క అచంచలమైన నిబద్ధతను కొనసాగిస్తుంది.

### ధర, లభ్యత మరియు ప్రీ-ఆర్డర్ ఆఫర్లు

అన్ని ప్రముఖ ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ రిటైల్ స్టోర్‌లలో నేటి నుండి గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ ప్రీ-ఆర్డర్‌ల కోసం సిద్ధంగా ఉంది. గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ ను ప్రీ-ఆర్డర్ చేసే కస్టమర్‌లు రూ. 12,000 విలువైన ఉచిత స్టోరేజ్ అప్‌గ్రేడ్‌ను అందుకుంటారు. కస్టమర్‌లు పరికరంపై 9 నెలల వరకు నో-కాస్ట్ ఈఎంఐ ని కూడా పొందవచ్చు. గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ రెండు ఆకర్షణీయమైన రంగులలో అందుబాటులో ఉంటుంది - టైటానియం సిల్వర్ మరియు టైటానియం జెట్‌బ్లాక్. గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ మరియు గెలాక్సీ ఎస్25 సిరీస్ గురించి మరింత సమాచారం కోసం ,దయచేసి Sam sung.comని సంద ర్శించండి.

## ఈ పండు మార్కెట్లో కనిపిస్తే వెంటనే కొనుగోలు చేయండి.. ఎందుకంటే?



: శరీరానికి అదనపు శక్తి ఇచ్చేందుకు రోజు తినే ఆహారం కాకుండా ఇతర ఆహార పదార్థాలు కూడా తీసుకోవాల్సి ఉంటుంది. వీటిలో పండ్లు అయితే శరీరానికి ఆరోగ్యాన్ని కలిగిస్తాయి. సాధారణంగా పండ్లు తినడానికి చాలామంది ఇష్టపడరు. కానీ పండ్లలో కార్బోహైడ్రేట్లూ.. విటమిన్లు.. ఖనిజాలు అధికంగా ఉంటాయి. ఇవి తినడం వల్ల తక్షణమే శక్తి వస్తుంది. అయితే అన్ని రకాల పనులలో కాకుండా కొన్ని రకాల్లో అధికమైన పోషకాలు ఉంటాయి. వాటిలో డ్రాగన్ ఫ్రూట్ ఒకటి. డ్రాగన్ ఫ్రూట్ చూడడానికి బాగో లేకపోయినా.. ఇందులో పోషకాలు మెండు అని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఇంతకీ డ్రాగన్ ఫ్రూట్లో ఎలాంటి పోషకాలు ఉన్నాయో చూద్దాం.. ఇటీవల మార్కెట్లో





డ్రాగన్ ఫ్రూట్స్ ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఏదైనా అనారోగ్యానికి గురైతే డ్రాగన్ ఫ్రూట్ తినాలని వైద్యుల సైతం సూచిస్తున్నారు. డ్రాగన్ ఫ్రూట్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. అందువల్ల అనారోగ్యానికి గురైనప్పుడు డ్రాగన్ ఫ్రూట్ తినడం వల్ల తక్షణ ఎనర్జీ వస్తుంది. అంతేకాకుండా ఇందులో కెరోటిన్ అనే పదార్థం ఉంటుంది. ఇది డెంగ్యూ, వైరల్ ఫీవర్ వంటి వ్యాధుల నుంచి శుభవార్తలు ఉపశమనం చేసేలా సహాయపడుతుంది. డ్రాగన్ ఫ్రూట్స్ తినడం వల్ల షుగర్ లెవెల్స్ ను కంట్రోల్ లో వస్తాయి. దీనిని రెగ్యులర్గా తీసుకోవడం వ్ల గుండె కూడా మెరుగ్గా పనిచేస్తుంది. ఏదైనా అనారోగ్యానికి గురైనప్పుడు మాత్రమే కాకుండా సాధారణ సమయంలో డ్రాగన్ ఫ్రూట్ తినడం వల్ల నిత్యం ఆరోగ్యంగా ఉండగలుగుతారు. ఇందులో ప్రోబయోటిక్స్ ఉండడం వల్ల జీర్ణ క్రియను పెంపొందిస్తుంది. అలాగే మలబద్ధకం సమస్య ఉన్నవారు డ్రాగన్ ఫ్రూట్ తినడం వల్ల ఉపశమనం పొందవచ్చు. అంతేకాకుండా ఫ్రీ రాడికల్స్ ను పెరగనియ్యకుండా చేసి క్యాన్సర్ రాకుండా కాపాడుతుంది. ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది. దీంతో శరీరానికి ఎలాంటి అదనపు కొవ్వు చేరకుండా ఆరోగ్యంగా ఉండగలు గుతారు. డ్రాగన్ ఫ్రూట్స్ లో మెగ్నీషియం, ఐరన్ వంటి ఖనిజాలు ఉంటాయి. ఇవి పిల్లలతో పాటు మహిళలు ఎక్కువగా తీసుకోవడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. రక్తహీనతతో బాధపడేవారు డ్రాగన్ ఫ్రూట్ ను రెగ్యులర్ గా తీసుకోవాలి. ఎముకలు బలంగా ఉండాలంటే డ్రాగన్ ఫ్రూట్ ను క్రమం తప్పకుండా తీసుకోవాలి. ప్రస్తుత కాలంలో కాలంతో సమయం లేకుండా అన్ని సమయాల్లో డ్రాగన్ ఫ్రూట్ అందుబాటులో ఉంటుంది. అయితే వీటిని కొనుగోలు చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి. నాణ్యమైన డ్రాగన్ ఫ్రూట్ మాత్రమే తీసుకోవాలి. కల్తీగా మారిన డ్రాగన్ ఫ్రూట్ తీసుకోవడం వల్ల అనేక సమస్యలు వస్తాయి. అంతేకాకుండా వీటిని కొనుగోలు చేసే సమయంలో పాడైపోయినవి ఉన్నాయా లేవా అనేది చూడాలి. కడుపు సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్న డ్రాగన్ ఫ్రూట్ తో పరిష్కారం చేసుకోవచ్చు. అందువల్ల ఇది మార్కెట్లో కనిపిస్తే వెంటనే కొనుగోలు చేయండి.



## రెండు పెగ్గులూ మంచిది కాదు.. క్యాన్సర్ వచ్చే అవకాశం..



: మద్యపానం హానికరం అని ఎన్నో రకాలుగా బోర్డులు కనిపించిన చాలామంది మద్యం తాగడం మారడం లేదు. ఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకు.. రిలాక్స్ కావడానికి మద్యం తాగుతున్నామని చాలామంది చెబుతున్నప్పటికీ ఇది తాత్కాలికంగానే ఉపశమనం ఇస్తుందని.. దీర్ఘకాలికంగా అనేక వ్యాధులకు దారితీస్తుందని ఇప్పటికే ఎంతోమంది వైద్యులు హెచ్చరిస్తున్నారు. అయితే కొంతమంది గుండె సమస్యలు లేకుండా ఉండడానికి రోజుకు రెండు పెగ్గులు వేయడం నష్టం కాదని చెప్పినా.. మరి కొందరు మాత్రం రెండు పెగ్గులు కూడా ఇబ్బందికరమే అని.. మద్యం మొత్తం మానివేయడమే చాలా బెటర్ అని చెబుతున్నారు. అయితే తాజాగా నిర్వహించిన ఓ సర్వే ప్రకారం మద్యం తాగడం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఆ వివరాలు లోకి వెళ్తే.. 2025 జనవరి లో అమెరికన్ సర్జన్ జనరల్ ప్రకారం.. లక్ష వరకు గుర్తించిన క్యాన్సర్ కేసుల్లో 20000 కేసులు మద్యం ద్వారా వచ్చిన వే అని గుర్తించారు. అలాగే అంతకుముందు 2023 సంవత్సరంలో ప్రచురించిన కొన్ని అధ్యయనాల ప్రకారం 70 శాతం మంది ఆల్కహాల్ బారినపడి ఆ తరువాత క్యాన్సర్ ముప్పునకు గురైనట్లు తేలింది. తాజాగా నిర్వహించిన ఓ సర్వేలో ప్రతి ఏడాది 7.5 లక్షల మంది మద్యం తాగిన వారు క్యాన్సర్కు గురైనట్లు తేలింది. ఇందులో భారత్లో 62,000, చైనాలో 2.8 లక్షల మంది క్యాన్సర్ బారిన పడుతున్నట్లు తేలింది. మద్యం తాగడం వల్ల ఎక్కువగా రొమ్ము క్యాన్సర్, పేగు క్యాన్సర్, అన్నవాహిక సమస్యలు, కాలేయ సమస్యలు, నోటి క్యాన్సర్ వంటివి గుర్తించినట్లు కొందరు పరిశోధకులు తేల్చారు. అందువల్ల మద్యలో ఎంతో కొంత అని అనకుండా మొత్తంగా మానివేయడమే మంచిది అని వైద్యులు చెబుతున్నారు. ప్రస్తుత కాలంలో మద్యలో అనేక రకాల పదార్థాలు కలుస్తున్నాయని.. ఇవి ఒక్కోసారి విషయంగా మారే ప్రమాదం ఉందని చెబుతున్నారు. అంతేకాకుండా కల్తీ మద్యం సేవించడం వల్ల ప్రాణాలకే ప్రమాదం ఉందని తెలుపుతున్నారు. మొన్నటి వరకు బ్రాండెడ్ మద్యం మంచిదనే భావన ఉండేది. కానీ ఇప్పుడు మద్యం ఏదైనా శరీరానికి హానికారమే అని తెలుపుతున్నారు. చాలామంది మానసికంగా ప్రశాంతతకు అలాగే ఒత్తిడి నుంచి దూరం కావడానికి మద్యం సేవిస్తూ ఉంటారు. అయితే మద్యానికి బదులు ప్రత్యామ్నాయంగా ఇతర అలవాట్లు చేసుకోవాలని.. అవి ఆరోగ్యకరమైనవి ఉండాలని చెబుతున్నారు. మద్యం వల్ల ఎలాంటి ఉపయోగం లేదని అందువల్ల దీనికి దూరంగా ఉండటమే మంచిది అని చెబుతున్నారు. అయితే కొన్ని దేశాల్లో మహిళలు కూడా ఎక్కువగా మద్యం సేవిస్తున్నట్లు గుర్తించారు. ఇలా ఎక్కువగా మహిళలు మద్యం తాగిన వారిలో అధికంగా క్యాన్సర్ బారిన పడిన విషయాలు బయటకు వస్తున్నాయి. అంతేకాకుండా కొందరు సరదాగా వీకెండ్ లో తీసుకోవాలని అనుకున్న అది ముప్పుగానే పరిగణించాలని చెబుతున్నారు. అయితే ఇప్పటికే మద్యం అలవాటు ఉన్నవారు మానుకోవాలంటే మెల్లిగా దూరం కావాలని.. ఒకేసారి మద్యం మానివేయడం కూడా మంచిది కాదని ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు.


NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .